నగరనిజం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు విలేకరులు కావలెను ఆసక్తి ఉన్నవారు ఈ క్రింది నెంబర్ ఫోన్‌కి చేయగలరు : ☎8247467562
Email Id : nagaranijam@gmail.com
Website : www.nagaranijam.com

# నగరనిజం

www.nagaranijam.com అక్షరనిజం నగరనిజం తెలుగు దిన పత్రిక

NN NEWS నగరనిజం

| సంపుటి : 12 | సంచిక : 252 | రంగారెడ్డి | ఎడిటర్ : ఏలె. పురుషోత్తం | 1 ఆదివారం,డిసెంబర్,2024 | పేజీలు : 4+ | ₹3 |
|---|---|---|---|---|---|---|

Published From Rangareddy,Circulated by Hyderabad, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad

# పాలమూరుకు లక్షకోట్లిస్తా.. రాత మారుస్తా

- గడీల పాలనను కుప్పకూల్చిన ప్రజలు
- ప్రజాపాలనకు పట్టంకట్టిన రోజు ఇది..
- 3 లక్షల 13 వేల కుటుంబాలకు రూ.2,747 కోట్లు..
- నాలుగో విడుత రుణమాఫీ
- ప్రతిపక్షాల కుతంత్రాలు సాగనివ్వ..
- మాయగాళ్ల మాటలు విని పరిశ్రమలను అడ్డుకోవద్దు
- పరిశ్రమలు పెట్టాలంటే భూసేకరణ జరగాలా.. వద్దా?

29 రాష్ట్రాల ముఖ్యమంత్రులకు, ప్రధాని మోదీకి సవాల్ విసురుతున్నా. ఇప్పటివరకు ఇంత మొత్తంలో, తక్కువ సమయంలో రుణమాఫీ ఎవరైనా చేశారా? సవాల్ విసురుతున్నా.. మోదీ, కేసీఆర్ ఎవరు వచ్చినా, ఇద్దరూ కలిసి వచ్చినా చర్చకు సిద్ధం.





సీఎం రేవంత్‌రెడ్డి
సీమాంధ్ర సీఎంలు అన్యాయం చేసిండ్రన్న..
పాలమూరుకు నువ్వెట్ల అన్యాయం చేశావ్ కేసీఆర్!

## పాలమూరు కరువు పారద్రోలేలా అభివృద్ధి చేస్తా

భూసేకరణలో ఎకరాకు రూ.10 లక్షలు కాదు.. రూ.20 లక్షలు ఇస్తా
రైతు పండుగ ముగింపు వేడుకల్లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

మహబూబ్‌నగర్, నవంబర్ 30 (విజయక్రాంతి): పాలమూరు జిల్లాకు సంవత్సరానికి రూ.20వేల కోట్లు ఇచ్చేందుకు మంత్రిమండలిని అడుగుతున్నానని.. ఇలా ఐదేండ్లలో లక్ష కోట్లు ఖర్చు చేస్తే జిల్లా అంతా పంటలు పండుతాయని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెప్పారు. పాలమూరు తలరాత మారుస్తానని తెలిపారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో కృష్ణా నది పారుతున్నా ప్రజల కష్టాలు తీరలేదని.. 70 యేండ్లు కన్నీళ్ళతో బతికామని అన్నారు. కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టుకు రూ.1 లక్ష 2 వేల కోట్లు తీసుకుపోయినా, కట్టింది కుప్పకూలిందని చెప్పారు. నెహ్రూ కట్టిన నాగార్జున సాగర్, శ్రీశైలం, జూరాల, శ్రీరాంసాగర్, శ్రీపాద ఎల్లం సాగర్ ప్రాజెక్టులు ఎన్ని వరదలు వచ్చినా వ్యవసాయానికి, తాగునీరుకు చెక్కుచెదరకుండా నీరు అందిస్తున్నాయని తెలిపారు.

2

# అంతర్రాష్ట్ర దొంగల ముఠా అరెస్ట్

- వివాహాలు, శుభకార్యాలే వారి టార్గెట్
- పక్కా ప్లాన్ తో రెక్కీ నిర్వహించి దొంగతనాలు
- మధ్యప్రదేశ్ లో తలదాచుకున్న దుండగులు
- 38 తులాల బంగారు ఆభరణాలు, ఒక కారు స్వాధీనం
- వివరాలు వెల్లడించిన మహేశ్వరం జోన్ డీసీపీ సునీతా రెడ్డి



ఇబ్రహీంపట్నం, నవంబర్ 30 (నగరనిజం) : వివాహ,శుభకార్యాలు టార్గెట్ చేసుకుని దొంగతనాలకు పాల్పడుతున్న అంతరాష్ట్ర దొంగల ముఠాను పోలీసులు అరెస్ట్ చేసి, రిమాండ్ కు తరలించినట్లు మహేశ్వరం డీసీపీ సునితా రెడ్డి శనివారం మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించారు. ఆదిబట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ నెల 14వ తేదీన బ్రాహ్మణపల్లిలోని ట్రాంక్విల్ రిసార్ట్ లో ఓ వివాహం జరుగుతుంగా అంతర్ రాష్ట్ర ముఠా మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని రాజ్ ఘడ్ జిల్లా గుల్కేడ్ గ్రామానికి చెందిన నలుగురు వ్యక్తులు వచ్చి పెళ్లిలో సందడి చేస్తూ ఎవరికి అనుమానం రాకుండా అన్ని పనులు చేస్తూ పెళ్లి జరిగే వారి కుటుంబీకులకు సొంత బంధువులుగా వ్యవహరిస్తూ పెళ్లి జరిగే సమయానికి బంగారు నగలతో ఉన్న బ్యాగ్ ని టార్గెట్ చేసి తీసుకొని వెళ్ళిపోయారు. బ్యాగ్ లోని బంగారు నగలు, రూ.40 వేల నగదు ఎత్తుకెళ్లారు. అనంతరం కర్ణాటకలోని ఓ వివాహ వేడుకల్లో ఇదే మాదిరిగా వ్యవహరిస్తూ బంగారు నగలతో ఉన్న మరో బ్యాగును కొట్టేసి వెళ్లిపోయారు. పారేపల్లి నరసింహ ఇచ్చిన ఫిర్యాదు మేరకు బంగారు ఆభరణాలను రికవరీ చేసి నలుగురిలో ఇద్దరిని అదుపులోకి తీసుకోగా, మరో ఇద్దరు పరారీలో ఉన్నట్లు మహేశ్వరం డీసీపీ తెలిపారు. మధ్యప్రదేశ్ లోని రాజ్ ఘడ్ జిల్లా గెలెడి, హల్కేడి, కడియా గ్రామాలలో దొంగతనాలను వృత్తిగా ఎంచుకొని, ట్రైనింగ్ సెంటర్లను ఏర్పాటు చేస్తూ, మైనర్లకు సైతం దొంగతనాలు చేసేందుకు శిక్షణ ఇచ్చి, వారి సొంత గ్రామాలకు పోలీసులను కూడా రానీయకుండా జాగ్రత్తలు తీసుకుంటారని తెలిపారు. ఆదిభట్ల పోలీసులు మధ్యప్రదేశ్ కు మూడు బృందాలుగా వెళ్లి నిందితులను పట్టుకున్నారు. నిందితుల నుంచి 38 తులాల బంగారు ఆభరణాలు, ఒక కారు రూ. 40 వేల నగదును స్వాధీనం చేసుకుని నిందితులను రిమాండ్ కు తరలించినట్లు డీసీపీ తెలిపారు. మధ్యప్రదేశ్ రాష్ట్రానికి వెళ్లి కేసును ఛేదించిన ఆదిభట్ల పోలీసులు సీఐ రాఘవేందర్ రెడ్డి, ఎస్ఐలు వెంకటేష్, రాజు, హెడ్ కానిస్టేబుల్ గిరి, ఉపేందర్ రెడ్డి, సిబ్బందిని డీసీపీ సునీత రెడ్డి అభినందించారు.

# బండతిమ్మాపూర్ లో నూతనంగా నిర్మించిన హిందూస్తాన్ లీవర్ కోకాకోలా బేవరిజెస్ ఫాక్టరిని ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి ప్రారంభించే అవకాశం: జిల్లా కలెక్టర్ ఎం.మనుచౌదరి



మెదక్ బ్యూరో/నగర నిజం:సిద్దిపేట 30 నవంబర్ 2024.డిసెంబర్ 2 వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి సిద్దిపేట జిల్లా ములుగు మండలం బండతిమ్మాపూర్ లో నూతనంగా నిర్మించిన హిందూస్తాన్ లీవర్ కోకాకోలా బేవరిజెస్ ఫాక్టరిని ప్రారంభించే అవకాశం ఉన్నందున జిల్లా కలెక్టర్ ఎం.మనుచౌదరి శనివారం ములుగు మండలం బండతిమ్మాపూర్ గ్రామంలో గల కోకాకోలా ఫ్యాక్టరీని సందర్శించి రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనకు సంభందించిన ఏర్పాట్ల గురించి ఫ్యాక్టరీ అధికారులతో చర్చించారు. అలాగే ప్రభుత్వం తరపున చేయాల్సిన ఏర్పాట్లను చేయాల్సిందిగా సంభంధిత అధికారులను ఆదేశించారు. హెలిప్యాడ్ నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంట గజ్వేల్ ఆర్డీఓ చంద్రకళ, డిఆర్డిఓ జయదేవ్ ఆర్యా, డీపీఓ దేవకీదేవి, జిల్లా ఉద్యానవన అధికారి సువర్ణ, డీపీఆర్ఓ రవికుమార్, టిజిఐఐసి జోనల్ అధికారి అనురాధ, డిప్యూటీ జోనల్ అధికారి జ్యోతి, ములుగు తహసీల్దార్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.






మెయిన్ పేజీ తరువాయి

శనివారం



మహబూబ్‌నగర్ జిల్లా అమిస్తాపూర్‌లో మూడు రోజులుగా నిర్వహించిన రైతు పండుగ ముగింపు వేడుకలకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హాజరయ్యారు.రైతు పండుగ వేడుకల్లో ఏర్పాటు చేసిన 155 ప్రత్యేక స్టాల్స్‌ను పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన రైతు పండుగ విజయోత్సవ వేడుకల్లో రేవంత్‌రెడ్డి ప్రసంగించారు. పాలమూరును ఎవరో వచ్చి దత్తత తీసుకోవడ మేంటని, మనం గతిలేని వాళ్ళం కాదని, చేతకాని వారిమి అసలు కాదన్నారు. రాళ్ళపాడు నుంచి గద్వాల, ఆలంపూర్ వరకు ప్రాజెక్టును పూర్తిచేయాలని అనుకుంటే, నిధులు ఇవ్వాలని అడుగుతుంటే.. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, ఆయన అల్లుడు హరీశ్‌రావు ఎందుకు కడుతారని ప్రశ్నిస్తున్నారని ధ్వజమెత్తారు. తెలంగాణ తెచ్చిన అంటూ గొప్పలు చెప్పుకున్న కేసీఆర్ పాలమూరు ప్రాజెక్టులను ఎందుకు పూర్తిచేయలేకపోయారని ప్రశ్నించారు. ప్రతిపక్షాలు ఎన్ని కుట్రలు, కుతంత్రాలు చేసినా వాటి సాగనివ్వనని స్పష్టం చేశారు. నవంబర్ 30వ తేదీకి ఓ ప్రత్యేక ఉందని, 2023 సంవత్సరంలో ఇదే రోజున గడీల పాలనను కుప్పకూల్చి ప్రజలు ప్రజాపాలనకు పట్టంకట్టిన రోజన్నారు. సభలో సీఎం రేవంత్‌రెడ్డి ప్రసంగం ఆయన మాటల్లోనే..పాలమూరు జిల్లాలో కరువును పారద్రోల్చేందుకు పక్కా ప్రణాళికలతో ముందుకు సాగుతున్నాం. ఈ జిల్లా నుంచే పారుతున్న కృష్ణమ్మ గల గలలను చూశాను. కన్నబిడ్డలను గుడిసెల దగ్గర విడిచిపెట్టి వలస వెళ్లుతున్న పాలమూరు బిడ్డలను గుంపుమేస్త్రీలు తీసుకుపోతుంటే చూశాను.తట్ట, పార పని కోసం ఆనాడు ప్రత్యేకంగా వందలాది రైతాంగాన్ని తీసుకుపోయారు. ఆ నాడు అనుకున్నా.. ఎప్పుడైనా ఏదైనా అవకాశం వస్తుంది అని.. ఇప్పుడు అవకాశం వచ్చింది. సరిగ్గా 70 సంవత్సరాల తరువాత ఉమ్మడి హైదరాబాద్ రాష్ట్రంలో బూర్గుల రామకృష్ణారావు ముఖ్యమంత్రి అయ్యారు.. మీ బిడ్డకు గిప్పుడు అవకాశం వచ్చింది. జవాబుదారీతనంతో పనిచేయాల్సిన బాధ్యత నాపై ఉంది.

పదేండ్లలో రెండుమార్లు సీఎం అయినా ఏం లాభం?

గత పదేండ్ల కాలంలో రెండుమార్లు ముఖ్యమంత్రిగా పనిచేసిన కేసీఆర్ ఏమి చేశారో నాకంటే మీకే బాగా తెలుసు. ఆనాడు కేసీఆర్ వరివేస్తే ఉరివేసుకున్నట్లే అని చెప్పారు. ఈ ప్రజా ప్రభుత్వంలో వరివేస్తే మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి రూ.500 బోనస్ ఇస్తానని ప్రకటించారు. రికార్డు స్థాయిలో పంట పండించిన రైతుల ఖాతాల్లో.. మూడు రోజుల్లోనే కనకవర్షం కురిపిస్తుంటే, బీఆర్ఎస్ గుండెల్లో పిడుగులు పడుతున్నట్లు ఉంది.

ఆనాడు కేసీఆర్ సాగునీటి ప్రాజెక్టుల కోసం రూ. లక్ష 83 వేల కోట్లు ఖర్చు చేశారు. ఇందులో రూ. లక్ష 2 వేల కోట్లు కాళేశ్వరం కట్టేందుకు వినియోగించారు. ఆనాడు పండిన పంటలు కాళేశ్వరంతోనే సాధ్యం అయ్యాయని చెప్పారు. నాడు మేం ఏమి అనలేదు. వారు కట్టిన ప్రాజెక్టులో సుందిళ్ల, మేడిగడ్డ, నాలుగు విడతలు అన్నాడు.. మిత్తి నేను కడుతా అన్నాడు. 2013 నుంచి 2023 వరకు లక్ష రుణమాఫీ చేస్తానన్నారు.

అఖరి సంవత్సరం అవుటర్ రింగ్‌రోడ్డును అమ్మి రూ.11వేల కోట్ల రైతుల ఖాతాల్లో వేయడం జరిగింది. రూ.8,596 కోట్లు మిత్తికే పోయాయి. అసలు చెల్లించిది కేవలం రూ.2500 మాత్రమే. ఆనాడు అవుట్ రింగ్‌రోడ్డును రూ.7,500 కోట్లకు విక్రయించారు. హరీశ్‌రావు.. నువ్వు తెలుసుకోవాల్సిన అవసరం ఉంది. మీరు మొదటి సంవత్సరంలో మాఫీ చేసి ఉంటే రూ.8,500 కోట్లతోనే రుణమాఫీ పూర్తయ్యేది.

ఈ విషయాలు అన్ని పరిగణలోకి తీసుకుని, మా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సలహా తీసుకున్నా. బరాజ్‌లు కుప్పకూలి చుక్క నీరు పారకపోయినా 1 కోటి 53 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం పండింది. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి చరిత్రలో 75 సంవత్సరాల్లో ఏ రాష్ట్రం ఉత్పత్తి చేయనంతగా, ఉమ్మడి రాష్ట్రం అనగా తెలంగాణలో 10, ఆంధ్రప్రదేశ్‌లోని 13 జిల్లాలు కలిపి మొత్తం 23 జిల్లాలు కలిపి ఒక్క పంటకు ఇంత మొత్తంలో ధాన్యం ఎప్పుడూ పండలేదు.

25 రోజుల్లో 22లక్షల 22వేల 62 మంది రైతు కుటుంబాలకు రూ.17,869 కోట్ల రుణమాఫీ చేశాం. 29 రాష్ట్రాల ముఖ్యమంత్రులకు, ప్రధాన మంత్రి నరేంద్రమోదీకి సవాల్ విసురుతున్నా. ఇప్పటివరకు ఇంత మొత్తంలో తక్కువ సమయంలో రుణమాఫీ ఎవరైనా చేయడం జరిగిందా?. నరేంద్రమోదీ, కేసీఆర్ ఎవరు వచ్చినా, ఇద్దరూ కలసి వచ్చినా చర్చకు సిద్ధం. 3లక్షల 13వేల కుటుంబాలకు రూ.2747 కోట్ల నాల్గవ విడత రుణమాఫీ చేశాం.

మొత్తంగా 25లక్షల రైతు కుటుంబాలకు 21వేల కోట్ల రూపాయాలను రుణమాఫీ చేసిన ప్రభుత్వం కేవలం తెలంగాణ ప్రభుత్వమే. గ్యారంటీల గురించి మాట్లాడాల్సి వస్తే అది కేవలం కాంగ్రెస్ పార్టీకి మాత్రమే సొంతం. దళితులకు, గిరిజనులకు, ఆదీవాసీలకు, బలహీనవర్గాలకు భూ పంపకాలు చేసి ఆసైన్డ్‌పట్టాలను ఇవ్వడం జరిగింది. రైతులకు అన్ని విధాలుగా సహకారం అందించిన చరిత్ర తమది.

ఆనాడు వైఎస్ రాజశేఖర్‌రెడ్డి రైతులకు ఉచితంగా విద్యుత్‌ను ఇచ్చారు. రైతుబీమా అమలు చేసింది తామే అని, సోనియా గాంధీ, రాహుల్‌గాంధీ సహకారంతో రుణమాఫీ చేశాం. రైతులను అన్ని రకాలుగా ఆదుకున్న చరిత్ర కాంగ్రెస్ ప్రభుత్వానికి మాత్రమే దక్కుతుంది. దీని మీద చర్చించేందుకు సిద్ధంగా ఉన్నాం. ఎవరు వస్తారో రావాలి.

నువ్వెట్ల అన్యాయం చేశావ్ కేసీఆర్

ఆనాడు సీమాంధ్ర ముఖ్యమంత్రులు అన్యాయం చేశారని కేసీఆర్ అన్నారు. మరి కేసీఆర్ ఎందుకు అన్యాయం చేశారు. 2009లో మీరు అక్కడ ఓడిపోతరని, పాలమూరు వస్తే గుండెల్లో పెట్టుకుని గెలిపించి ఢిల్లీకి పంపింది పాలమూరు ప్రజలు కాదా. తెలంగాణ తెచ్చినా అంటూ గొప్పలు చెప్పుకొన్న నువ్వు పాలమూరు ప్రాజెక్టులను ఎందుకు పూర్తి చేయలేకపోయావ్.

మా గుండెల మీద తన్ని మమల్ని మోసం చేసి, వలసలు శాశ్వతంగా ఉండేలా చేసి దుబాయి, పూణెలు పోయి పనులు చేసేలా చేసింది నువ్వుకాదా?. నారాయణపేట ప్రాజెక్టు పనులు చేయాలనుకుంటే దానిని ఎందుకు అడ్డుకున్నావు. మా జిల్లాకు 70 సంవత్సరాల తరువాత అవకాశం వచ్చింది. మమల్ని వాడు, వీడు వచ్చి పాలమూరు దత్తత తీసుకుంటున్నామని చెప్పారు.

ఎవరూ పాలమూరును అభివృద్ధిని చేయలే. ఆనాడు చంద్రబాబునాయుడు, రోశయ్య, కిరణ్‌కుమార్‌రెడ్డి, కేసీఆర్‌లు పాలమూరును దత్తత తీసుకుంటామని చెప్పారు. ఈనాడు మా బిడ్డ ముఖ్యమంత్రి అయ్యాడు. ఎవరో వచ్చి మమ్మల్ని దత్తత తీసుకోవడమేంటి, మనం గతిలేని వాళ్ళం కాదు. చేతకాని వాళ్లం అసలే కాదు. రూ.20లక్షల కోట్లు మీ చేతుల్లో ఉన్నాయి కాదా ? 20వేల కోట్లు ఎందుకు మాకు ఖర్చు చేయడం లేదన్నారు.

రాళ్ళపాడు నుంచి గద్వాల, అలంపూర్ వరకు ప్రాజెక్టును పూర్తి చేయాలని అనుకుంటే నిధులు ఇవ్వాలని, అడుగుతుంటే చంద్రశేఖర్‌రావు, అతని అల్లుడు ఎందుకు కడుతారని ప్రశ్నిస్తున్నారు. ఎవరు ఏమనుకున్నా మక్తల్, నారాయణపేట, కొడంగల్ ఎత్తిపోతల ప్రాజెక్టును నిర్మించుకుందాం. పాలమూరుకు ఇంజినీరింగ్ కళాశాలను, కొడంగల్‌కు మెడికల్ కళాశాలను తీసుకొచ్చాం. అన్ని స్కూల్స్, విద్యాసంస్థలను తెచ్చాం.

జిల్లాకు ఈ పనులు చేయాలన్నా అని అనిరుధ్‌రెడ్డి, యెన్నం శ్రీనివాస్‌రెడ్డిలు చిట్టీలు ఇచ్చారు. ఒక్కొక్కటి కాదు అన్ని చేసుకుందాం. అవసరమైతే మా జిల్లాకు సంవత్సరానికి రూ. 20వేల కోట్లు ఇచ్చేందుకు మంత్రిమండలిని అడుగుతున్నా. 70 యేండ్లు కన్నీళ్ళతో బతికాం. తాగడానికి నీరులేదు. చనిపోయినప్పుడు నెత్తిమీద నీరు పోసుకునేందుకు కూడా మాకు నీరులేదు.

పాలమూరు జిల్లా నుంచి తెలంగాణకు నాయకత్వం వహించే అవకాశం వచ్చింది. వదులుకుందామా?. ఈ జిల్లాకు ఐదేండ్లలో లక్ష కోట్లను తీసుకువస్తే జిల్లా అంతట పంటలు పండుతాయి. కేసీఆర్ కాళేశ్వర ప్రాజెక్టుకు రూ.1 లక్ష 2 వేల కోట్లు తీసుకుపోయాడు. కట్టింది కుప్పకూలింది. నెహ్రూ కట్టిన నాగార్జునసాగర్, శ్రీశైలం, జూరాల, శ్రీరాంసాగర్, శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టులు ఎన్ని వరదలు వచ్చినా వ్యంసాయానికి, తాగునీరుకు చెక్కుచెదరకుండా నీరు అందిస్తున్నాం.

పాలమూరు గడ్డ కోసమే ఈ కుర్చీలో కూర్చున్నా..

మాయగాళ్ల మాటలు విని పరిశ్రమల ఏర్పాటును అడ్డుకోవద్దు. కొడంగల్ ప్రాంతంలో 3లక్షల ఎకరాలు ఉంటే 1,300 ఎకరాల భూ సేకరణ చేసేందుకు చర్యలు తీసుకుని ఇండస్ట్రియల్ పార్కును ఏర్పాటు చేసి 20, 30వేల మందికి ఉద్యోగాలు కల్పించేందుకు చర్యలు తీసుకున్నాం. పెద్ద కంపెనీలు తీసుకువస్తే నా ప్రాంతం అభివృద్ధి జరుగుతుంది. ఈ తెలంగాణ రాష్ట్రంలో 2 కోట్ల ఎకరాల భూమి ఉంది.

కొడంగల్‌ను అభివృద్ధి చేయాలనుకుంటే లగచర్ల మంటలు పెట్టి అధికారులను కొట్టించి లంబాడి సోదరులను జైలుకు పంపించారు. ఆనాడు అగ్గిపెట్టె రావు రూ.100 పెట్టి పెట్రోల్ తెచ్చుకున్నాడు. రూపాయి పెట్టి అగ్గిపెట్టె తెచ్చుకోలేదు. మా పిల్లలపై కేసులు పెట్టడం జరిగింది. ఆ కేసులను ఎత్తివేయాలని నన్ను కోరినా అది మన చేతుల్లో ఉండదన్నాను. ముఖ్యమంత్రిగా ఉన్న నాపైనే 102 కేసులు ఉన్నాయి.

ముఖ్యమంత్రి పదవి ఉంటే కేసులు కొట్టివేయలేమని తెలిపారు. ఆ కేసులు ఎప్పుడు పోతాయో తెలువదని, కుటుంబసభ్యులను ఎప్పుడు కలుసుకుంటామో తెలియని పరిస్థితులు ఎదురవుతాయన్నారు. మీ భూములు గుంజుకుని నేను పట్నం, కొండారెడ్డిపల్లికి చాపల చుట్టి తీసుకుపోనని, అందరికి ఉపాధి అందించడం కోసం చర్యలు తీసుకోవడం జరుగుతుంది. అమాయకులను కేసుల్లో ఇరికించారు.

కేసీఆర్‌కు 1000 ఎకరాల్లో ఫాంహౌస్ ఉంది. పాలమూరు ఎత్తిపోతల, నాగార్జున్‌సాగర్, ఇలా ప్రతి ప్రాజెక్టులు నిర్మిస్తే భూములు పోలేదా?. భూములు ఇవ్వమని అడ్డుకుంటే నడిగడ్డతోపాటు ఇతర ప్రాంతాల్లో భూసేకరణ జరిగేది కాదన్నారు. భూ సేకరణ జరిగితేనే అభివృద్ధి సాధ్యం అవుతుంది. అయితే కొంత మంది రైతులు నష్టపోవాల్సి వస్తుంది.

ఎకరాకు రూ.10లక్షలు కాదు రూ.20 లక్షలు ఇస్తా. ఇంట్లో ఒక్కరికి ఉద్యోగం వస్తే ఆ కుటుంబం బాగుపడుతుంది. ఈ జిల్లాల్లో అభివృద్ధిని అడ్డుపడుతున్నారు. ఈ జిల్లాలో సాగునీటి ప్రాజెక్టులు చేపడితే కాళ్లల్లో కట్టె పెడుతున్నరు. పరిశ్రమలు ఏర్పాటు చేయాల్సి ఉన్న అడ్డుపడుతున్నారు. ఇప్పటికీ 50వేల ఉద్యోగాలు ఇచ్చాం. కోటి 15లక్షల మంది ఆడబిడ్డలు రాకపోకలకు సంబంధించి ఆర్టీసీకి 3700 కోట్ల ఉచిత ప్రయాణాలు ఇచ్చాం.

రూ.500లకే సిలిండర్, పాఠశాలలో మెస్ చార్జీలు 40శాతం పెంచాం. కోకాపేట భూములు అమ్మకుండా, అప్పులు చేయకుండా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నాం. సంవత్సరం మొత్తం 72లక్షల రైతు కుటుంబాలకు 54 వేల కోట్లు ఖర్చు పెట్టాం. కేసీఆర్ కుటుంబం 7లక్షల కోట్ల అప్పులు చేశారు. ఇప్పటి వరకు ఆ అప్పులకు 60వేల కోట్ల మిత్తి కట్టాం.

మల్లన్నసాగర్ మల్లారెడ్డి చితిపేర్చుకొని మరణిస్తే ఏం చేసింద్రు..

మల్లన్నసాగర్‌లో మల్లారెడ్డి అనే రైతు చితి పేర్చుకొని, కాల్చుకొని మరణిస్తే ఆ కుటుంబాన్ని ఎంత ఆదుకున్నావో.. ఆ మల్లారెడ్డి ఇంటికి పోదామా హరీశ్‌రావు?. నేను ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు నేను ఏమి చేసుకోలేకపోతే నన్ను చరిత్ర క్షమిస్తుందా?. ఎవరు అడ్డువచ్చినా పాలమూరు ను అభివృద్ధి చేస్తా. ఎవరికీ భయపడేది లేదు. పులులు, సింహాలను నల్లమలలో చూశా.

బీఆర్ఎస్ నేతలు ఎంత? చేసింది చెప్పుకోవడంలో కొంత వెనకబడిపోయామని మా భట్టి విక్రమార్క చెప్పారు. పాల మూరు వారికి కష్టం చేయడం తప్ప మరేమీ తెలువదు. ప్రజలే నాకు బ్రాండ్ అంబాసిడర్లు. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మన ఊరు అల్లు డు. మన పాలమూరు బిడ్డను ఆయనకు ఇచ్చి పెళ్లి చేయడం జరిగింది. ఆయన రు ణం తీసుకోవాల్సిన అవసరం ఉంది. మల్లు భట్టి విక్రమార్క సంతకం పెట్టేటప్పుడు.. తెల్లకాగితం పెట్టినా అవసరం ఉన్నంతవరకు మాత్రమే పాలమూరు ప్రజలు రాసుకుంటారు.

దామోదర రాజనరసింహను నేను అడిగి మన జిల్లాకు ఇన్‌చార్జి మంత్రిగా తీసుకువచ్చా. నేను అడిగితే చూడకుండా సంతకం పెడుతాడని తీసుకువచ్చిన. మంత్రి మండలి సభ్యులు అందరూ మన జిల్లాకు మంచి జరిగేందుకు.. సంతకాలు పెట్టేందుకు ఇబ్బంది లేకుండా, సంతోషంగా పెట్టేలా మీరంతా చప్పట్లు కొట్టాలి.

సంబురాన్ని తెచ్చింది: డిప్యూటీ సీఎం భట్టి

రైతు పండుగ రాష్ట్ర వ్యాప్తంగా సంబురాన్ని తీసుకొచ్చిందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. ఏడాది పాలన కూడా పూర్తి కాని ప్రభుత్వంపై బీఆర్ఎస్ నేతలు ఇష్టానుసారంగా మా ట్లాడటం చూస్తుంటే నవ్వొస్తుందన్నారు. పదేళ్లలో నిరుద్యోగు లు, రైతుల సంక్షేమం, ప్రజలకు బీఆర్ఎస్ చేసిందేమీ లేదన్నా రు. పాలమూరు జిల్లా మీదుగా కృష్ణానది పారుతున్నా గత ప్ర భుత్వం పట్టించుకోలేదన్నారు.

పాలమూరు, నల్లగొండ, రంగారెడ్డి జిల్లాలకు నీరు అందించేందుకు ప్రతి నెలా రివ్యూలు ఏర్పా టు చేసి పనులు వేగంగా జరిగేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. కోయిల్‌సాగర్, కల్వకుర్తి ఎత్తిపోత్తల పథకం, జూరాల నిర్మాణంతోపాటు పాలమూరు పథకానికి ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వమే జీవో జారీ చేసిందన్నారు.

గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్మించిన ప్రాజెక్టుల ద్వారా 66,77 లక్షల ఎకరాలు సాగు చేస్తే లక్షా53వేల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వచ్చిందని.. రూ.లక్షా2వేల కోట్లు ఖర్చు చేసి కాళేశ్వరం ప్రాజెక్ట్ కట్టినా ఉపయోగం లేకపోయిందన్నారు. రాష్ట్రంలో అన్ని చోట్ల ధాన్యం కొనుగోళ్లు జరుగుతున్నాయని.. కొనడం లేదనడం సరికాదన్నారు.

గత సర్కారు చేసిన రుణమాఫీ కేవలం వడ్డీలకే సరిపోయిందన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం ఆగస్టు 15లోగా రూ.2లక్షల లోపు రుణమాఫీ చేశామని చెప్పారు. 17 రోజుల్లో రూ.18వేల కోట్లతో రుణమాఫీ చేశామని, దేశ చరిత్రలో తక్కువ రోజుల్లో ఇంత మొత్తం రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు.

రైతులు పండుగ చేసుకుంటుంటే బీఆర్ఎస్ నేతలు ఎడుస్తున్నారని తెలిపారు. వ్యవసాయనికి ఏడాదిలో రూ.73 వేలకోట్లు కేటాయించామన్నారు. సంపదను సృష్టించి ప్రజలకు ఇస్తున్నామని.. ప్రజా సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని స్పష్టం చేశారు.

రాష్ట్రాన్ని సరిచేస్తున్నాం: మంత్రి తుమ్మల

అప్పుల పాలైన రాష్ట్రాన్ని సరిచేసుకుంటూ రైతులకు మంచి చేస్తున్నామని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. పెండింగ్‌లో ఉన్న ప్రతి సమస్యనూ తమ ప్రభుత్వం పరిష్కరిస్తూ ముందుకు సాగుతుందన్నారు. వర్షం కురిసినా.. ఎలాంటి ఇబ్బందులు తలెత్తినా రైతుల నుంచి తాము ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నామని చెప్పారు.

రైతులను ఇబ్బందులకు గురి చేయొద్దని అధికారులకు సైతం సూచించినట్టు తెలిపారు. రూ.2 లక్షల రుణమాఫీని 3లక్షల మందికి అందించేందుకు మహబూబ్‌నగర్ వేదిక కావడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఆయిల్ పామ్ పంట సాగు చేయాలని రైతులను పదేపదే కోరుతున్నామన్నారు. అన్ని జిల్లాల్లో కంపెనీలను ఏర్పాటు చేసి కొనుగోళ్లు చేస్తున్నామని వివరించారు.

ప్రభుత్వానికి అండగా ఉండాలి: మంత్రి సీతక్క



పాలమూరు మట్టి బిడ్డ రాష్ట్రాన్ని ఏలుతున్నాడని శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అన్నారు. బీఆర్ఎస్ నాయకులు ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారని, గడిచిన పదేళ్లలో ఎందుకు రుణమాఫీ చేయలేదని ప్రశ్నించారు. తమ ప్రభుత్వం ఏర్పడి ఏడాది గడవక ముందే రూ.18 వేలకోట్లు రుణమాఫీ చేశామన్నారు.

గత ప్రభుత్వం ఐదేళ్లలో రూ.11 వేలకోట్లు మాఫీ చేసిందన్నారు. కౌలు రైతుల ఖాతాల్లో కూడా నేరుగా డబ్బులు పడుతున్నాయని తెలిపారు. బీఆర్ఎస్ హయాంలో ప్రతి శాఖలో అప్పులు ఉన్నాయని.. రూ.60 వేలకోట్లు ఉచిత విద్యుత్‌కు చెల్లించకుండా మోసం చేశారని విమర్శించారు. రైతులు అన్ని విషయాలను గమనించి ప్రజా ప్రభుత్వానికి అండగా నిలబడాలన్నారు.

8 లక్షల ఎకరాలకు సాగునీరు: మంత్రి జూపల్లి

కల్వకుర్తి, నెట్టెంపాడు, కోయిల్‌సాగర్‌తోపాటు అనేక ప్రాజెక్టులను పూర్తి చేసి 8లక్షల ఎకరాలకు సాగునీరు అందించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందని ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. పాలమూరును పచ్చగా చేసే బాధ్యతను సీఎం రేవంత్‌రెడ్డి తీసుకుంటున్నారని తెలిపారు. గత ప్రభుత్వం కేవలం మాటలు చెప్పి కాలం గడిపిందని విమర్శించారు.

ఎన్ని అర్థిక ఇబ్బందులు ఉన్నా సన్న రకం ధాన్యానికి బోనస్ ఇస్తున్నామని చెప్పారు. సక్రమంగా పాలించనందుకే ఉమ్మడి జిల్లా ప్రజలు బీఆర్ఎస్‌ను బొందపెట్టారని తెలిపారు. బీఆర్ఎస్ హయాంలో రింగ్‌రోడ్డును అమ్మి రైతుభరోసా ఇచ్చారని.. ఇది తప్పు అని నిరూపిస్తే తాను రాజీనామా చేసేందుకు సిద్ధమని మంత్రి సవాల్ విసిరారు.

రైతు సంక్షేమమే మా బాధ్యత: మంత్రి దామోదర

విజయోత్సవాల్లో రైతులు ఉత్సాహం చూస్తుంటే ప్రజాపాలనలో జరుగుతున్న మంచి తమకు తెలుస్తున్నదని వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనరసింహ అన్నారు. రైతుల సంక్షేమ బాధ్యతను కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటుందన్నారు. నాడు వైఎస్ రాజశేఖరెడ్డి రుణమాఫీ చేశారని.. ఇప్పుడు తాము రుణమాఫీ చేస్తున్నట్టు మంత్రి తెలిపారు. అందరికీ సమానత్వం తీసుకొచ్చేందుకే కులగణన చేసినట్టు మంత్రి వివరించారు.

ఇది రైతు ప్రభుత్వం: అధ్యక్షుడు

రైతుల సంక్షేమానికి కాంగ్రెస్ నిరంతరం శ్రమిస్తుందని పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. మే 4న రాహుల్‌గాంధీ ఇచ్చిన మాట ప్రకారం.. రైతులకు రుణమాఫీతోపాటు అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని చెప్పారు. మీ అందరి ఆశీర్వాదంతోనే కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైందని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ మయాంలో పదేళ్లలో 50వేల ఉద్యోగాలు ఇస్తే.. తాము అధికారంలోకి వచ్చి ఏడాది గడువకముందే 54వేల ఉద్యోగాలు భర్తీ చేశామన్నారు. ప్రజల కోసం పనిచేసే ప్రభుత్వాన్ని అందరూ కలిసి గెలిపించుకున్నారని ఆయన స్పష్టం చేశారు..

కాంగ్రెస్‌కు మద్దతివ్వాలి: రాజేశ్‌రెడ్డి, నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే

ప్రతి ఒక్కరికీ మంచి చేయాలనే సంకల్పంతో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతున్నదని నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే రాజేశ్‌రెడ్డి అన్నారు. ప్రజలు ఎల్లప్పుడు కాంగ్రెస్‌కు మద్దతుగా ఉండాలని కోరారు..

రాబందుల పాలన ముగిసింది: మధుసూదన్‌రెడ్డి, దేవరకద్ర ఎమ్మెల్యే

రాబందుల పాలనకు కాలం చెల్లిందని దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి అన్నారు. వేలాది రైతులు రైతు పండుగను దీవించేందుకు రావడం చాలా సంతోషంగా ఉన్నదన్నారు.

రైతు పక్షాన నిలిచింది కాంగ్రెస్సే: అనిరుధ్‌రెడ్డి, జడ్చర్ల ఎమ్మెల్యే

గత పదేళ్లలో కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో బీఆర్ఎస్ మోసం చేస్తూ వచ్చాయని.. రైతుల పక్షాన కాంగ్రెస్ ప్రభుత్వమే నిలిచిందని జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి అన్నారు.

22లక్షల మందికి రుణ విముక్తి: యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

రాష్ట్రంలో సాగుకు, రైతులకు పండుగొచ్చిందని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. 22లక్షల మంది రైతులకు రుణ విముక్తి కల్పించామన్నారు. ఇది ట్రైలర్ మాత్రమే అని.. వ్యవసాయాన్ని పండుగలా కాదు.. మహా ఉత్సవంలా నిర్వహించేందుకు ప్రభుత్వం ముందుకు సాగుతున్నదన్నారు.

నిరంతం రైతు పక్షమే: శ్రీహరి, మక్తల్ ఎమ్మెల్యే

నాడు ఒక్క సంతకంతో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి రూ.లక్ష రుణమాఫీ చేస్తే.. నేడు ఒక్క సంతకంతో సీఎం రేవంత్‌రెడ్డి రూ.2లక్షల వరకు రైతులకు రుణమాఫీ చేశాడని గుర్తు చేశారు. తమ ప్రభుత్వం నిరంతరం రైతుల పక్షాన ఉంటుందని స్పష్టం చేశారు. .

శివమూగిన పాలమూరు

రైతు విజయోత్సవ సభ సక్సెస్

రేవంత్ స్పీచ్‌తో రైతన్నల్లో జోష్

మహబూబ్‌నగర్, నవంబర్ 30 (విజయక్రాంతి): పాలమూరు శివమూగింది. సీఎం రేవంత్‌రెడ్డి హాజరైన రైతు విజయోత్సవ సభ సక్సెస్ అయ్యింది. మహబూబ్‌నగర్ జిల్లాకేంద్రం సమీపంలోని అమిస్తాపూర్‌లో మూడు రోజులుగా జరిగిన రైతు పండుగ శనివారం ముగిసింది. ముగింపు వేడుకలకు హాజరైన ముఖ్యమంత్రి తన ప్రసంగంతో రైతుల్లో జోష్ నింపారు.

వేదికపై సీఎం గత బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని, మాజీ సీఎం కేసీఆర్‌పై విమర్శల వాన కురిపిస్తుంటే.. వేదిక దిగువన ఉన్న రైతులు చప్పట్లతో మద్దతు తెలిపారు. గత ప్రభుత్వ వైఫల్యాలు, కాళేశ్వరం ప్రాజెక్టు లోపాలు, అవినీతిపై సీఎం రేవంత్‌రెడ్డి తనదైన శైలిలో విమర్శలు, ఆరోపణలు చేస్తుండగా.. ప్రజలు కరతాళ ధ్వనులతో స్పందన తెలిపారు.

పరిశ్రమలు వస్తేనే పాలమూరు గోస తీరుతుందని, ఈ ప్రాంతానికి సాగునీరు అందించే బాధ్యత తాను తీసుకుంటాని చెప్పడంతో సభాప్రాంగణం చప్పట్లతో మారుమోగింది. మీ బిడ్డ సంతకం పెడితే మన పాలమూరు భవిష్యత్తు బాగుండే స్థాయికి చేరుకుంటుందని చెప్పిన సమయంలో భావోద్వేగానికి లోనయ్యారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# తూప్రాన్ గీతా స్కూల్ లో ఆకట్టుకున్న వైజ్ఞానిక ప్రదర్శన




మెదక్ బ్యూరో/ నగర నిజం: తూప్రాన్: గీతా హైస్కూలులో విద్యార్థుల వైజ్ఞానిక ప్రదర్శన ఆకట్టుకుంది. విభిన్న ప్రక్రియల్లో చిన్నారులు తయారు చేసిన ప్రాజెక్టులు ఆలోచింపజేశాయి.తెలుగు,హిందీ, ఆంగ్లం మరియు గణితం, సైన్స్, కంప్యూటర్ విషయాలకు సంబంధించి ప్రాజెక్టులను తయారు చేసి ప్రదర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ పి.రామాంజనేయులు మాట్లాడుతూ.. విద్యార్థుల్లో విషయ పరిజ్ఞానంతో పాటు, నూతన ఆవిష్కరణలను ప్రోత్సహించడం సమస్యకు పరిష్కారాన్ని కనుగొనడం ఈ ప్రదర్శన యొక్క ముఖ్యోద్దేశమని అన్నారు.ప్రతి ఏడు నిర్వహించడం వల్ల విద్యార్థులు తమ ప్రతిభతో రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించగలుగుతున్నారని అన్నారు.ఇందుకు సహకరిస్తున్న తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా పాఠశాల చైర్ పర్సన్ పి.ఉష,డైరెక్టర్లు బి.రాఘవేందర్ గౌడ్,కె.నారాయణ గుప్త, ప్రిన్సిపాల్ సి.హెచ్.వెంకటకృష్ణారావు, ఇంచార్జ్ ప్రిన్సిపాల్ ప్రేంరాజ్ మరియు ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు.

# ప్రజలకిచ్చిన హామీలు ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నాం

**రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు**



మహేశ్వరం నవంబర్ 30 (నగరనిజం)ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరస్తున్నామని రాష్ట్ర ఐటీ శాఖ పరిశ్రమల శాఖ మరియు జిల్లా ఇన్చార్జి మంత్రి దుద్దీళ్ళ శ్రీధర్ బాబు తెలిపారు,శనివారం రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం జల్ పల్లి, తుక్కు గూడ మున్సిపాలిటీలతోపాటు కందుకూరు మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఆయన శంకుస్థాపనలు చేశారు. జల్ పల్లి మున్సిపల్ పరిధిలో ఆర్. సి. ఐ. రోడ్డు ప్రక్కన 15వ ఫైనాన్స్ కమిషన్ నిధులతో 1. 43 లక్షల వ్యయంతో పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి, బడంగ్ పేట్ లో పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి, తుక్కు గూడలో 1.43 లక్షల వ్యయంతో పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవన నిర్మాణానికి ఒక కోటి 50 లక్షల వ్యయంతో సిసి రోడ్డు పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. అనంతరం కందుకూరు మండలంలోని నేదునూర్ జెడ్పీ రోడ్ నుండి మద్దెలకుంట తండా వరకు 8 కోట్లు వ్యయంతో నిర్మించనున్న బీటి రోడ్డు పనులకు మంత్రి శంకుస్థాపనలు చేసారు . ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ రైతులకు 18 వేల కోట్ల రుణమాఫీ చేయడం జరిగిందన్నారు సన్నబియానికి ప్రోత్సహకంగా 500 రూపాయలు అదనంగా చెల్లించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం ప్రతినెల 5000 ఉద్యోగాలు నిరుద్యోగులకు కల్పిస్తున్నామన్నారు, ఈ సంవత్సర కాలంలో 50వేల ఉద్యోగాలు టీజీపీఎస్సీ ద్వారా నియామకాలు చేపట్టడం జరిగిందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వేను విజయవంతంగా పూర్తి చేయటం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక శాసన సభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి, టి యు ఎఫ్ ఐ డి సి చైర్మన్ చల్లా నరసింహారెడ్డి, మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మాజీ శాసనసభ్యులు కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి, బడంగ్పేట్ మున్సిపల్ మేయర్ పారిజాత నర్సింహ్మారెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వేంకటేశ్వర రావు, నాయకులు పాల్గొన్నారు.

# పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, కొత్త రోడ్లకు శంకుస్థాపన

**రాష్ట్ర ఐటీ శాఖ పరిశ్రమల శాఖ మరియు జిల్లా ఇన్చార్జి మంత్రి దుద్దీళ్ళ శ్రీధర్ బాబు**



రంగారెడ్డి జిల్లా నవంబర్ 30 (నగరనిజం): ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరస్తూ వస్తున్నామని పట్టణ ప్రాంతాలలో సదుపాయాలు కల్పనలో భాగంగా పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, కొత్త రోడ్లకు శంకుస్థాపన చేయడం జరుగుతుందని రాష్ట్ర ఐటీ శాఖ పరిశ్రమల శాఖ మరియు జిల్లా ఇన్చార్జి మంత్రి దుద్దీళ్ళ శ్రీధర్ బాబు తెలిపారుశనివారం మహేశ్వరం నియోజకవర్గంలోని జల్ పల్లి, తుక్కు గూడ మున్సిపాలిటీలతోపాటు కందుకూరు మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు రాష్ట్ర ఐటీ శాఖ పరిశ్రమల శాఖ మరియు జిల్లా ఇన్చార్జి మంత్రి దుద్దీళ్ళ శ్రీధర్ బాబు శంకుస్థాపనలు చేశారు. ముందుగా జల్ పల్లి మున్సిపల్ పరిధిలో ఆర్. సి. ఐ. రోడ్డు ప్రక్కన 15వ ఫైనాన్స్ కమిషన్ నిధులతో 1.43 లక్షల వ్యయంతో పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి, బడంగ్ పేట్ లో పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి, తుక్కు గూడలో 1.43 లక్షల వ్యయంతో మరొక పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవన నిర్మాణానికి ఒక కోటి 50 లక్షల వ్యయంతో సిసి రోడ్డు పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. అనంతరం కందుకూరు మండలంలోని నెదునగల్ జెడ్పీ రోడ్ నుండి మద్దెలకుంట తండా వరకు 8 కోట్లు వ్యయంతో నిర్మించనున్న బీటి రోడ్డు పనులకు మంత్రి శంకుస్థాపన గావించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రైతులకు 18 వేల కోట్ల రుణమాఫీ చేయడం జరిగిందని, సన్నబియానికి ప్రోత్సహకంగా 500 రూపాయలు అదనంగా చెల్లించడం జరుగుతుందని తెలిపారు. నేడు మహబూబ్ నగర్ లో రైతు పండుగ నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ ప్రభుత్వం ప్రతినెల 5000 ఉద్యోగాలు నిరుద్యోగులకు కల్పిస్తున్నామని, ఈ సంవత్సర కాలంలో 50వేల ఉద్యోగాలు టీపీఎస్సీ ద్వారా నియామకాలు చేపట్టడం జరిగిందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వేను విజయవంతంగా పూర్తి చేయటం జరుగుతుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక శాసన సభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి, **TUFIDC** చైర్మన్ శ్రీ చల్లా నరసింహారెడ్డి, స్థానిక నాయకులు కే.లక్ష్మారెడ్డి, మున్సిపల్ మేయర్ పారిజాత రెడ్డి, కార్పొరేటర్లు, ఇబ్రహీంపట్నం ఆర్డీఓ అనంత రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వేంకటేశ్వర రావు, తదితర నాయకులు పాల్గొన్నారు.

# విద్యార్థులు చనిపోతున్నా ప్రభుత్వానికి పట్టదా..?

- **ఎస్ఎఫ్ఐ ఇబ్రహీంపట్నం డివిజన్ అధ్యక్షులు బోడ వంశీ**
- **ప్రభుత్వం వెంటనే విద్యాశాఖ మంత్రిని కేటాయించాలి**
- **ఇబ్రహీంపట్నంలో విద్యాసంస్థల బంద్ విజయవంతం**




ఇబ్రహీంపట్నం, నవంబర్ 30 ( నగరనిజం ) : రాష్ట్రంలో ఫుడ్ పాయిజన్ తో విద్యార్థులు చనిపోతున్నా ప్రభుత్వానికి పట్టడం లేదని ఎస్ఎఫ్ఐ ఇబ్రహీంపట్నం డివిజన్ అధ్యక్షులు బోడ వంశీ ఆందోళన వ్యక్తం చేశారు. శనివారం ఎస్ఎఫ్ఐ చేపట్టిన ప్రభుత్వ విద్యాసంస్థల బంద్ ఇబ్రహీంపట్నంలో విజయవంతమైంది. ఈ సందర్భంగా వంశీ మాట్లాడుతూ... ప్రభుత్వ విద్యాసంస్థల్లో వరుస ఫుడ్ పాయిజన్ జరుగుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది అవుతున్నా ఇప్పటికీ విద్యాశాఖ మంత్రిని నియమించకపోవడం శోచనీయమన్నారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో వరుస ఫుడ్ పాయిజన్ జరుగుతున్నా ప్రభుత్వానికి చీమకుట్టినట్లయినా లేకపోవడం పట్ల అవేదన వ్యక్తం చేశారు. బాధ్యులైన వారిపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం విద్యను వ్యాపారం చేస్తూ ప్రయివేటీకరణను ప్రోత్సహిస్తుందే తప్పా ప్రభుత్వ విద్యను పట్టించుకోవడం లేదని విమర్శించారు. అనేక ప్రభుత్వ పాఠశాలల్లో మరుగుదొడ్ల సమస్య కూడా తీవ్రంగా ఉందన్నారు. ఈ సమస్యలన్ని పరిష్కారించే వరకూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో తాము పోరాడుతామన్నారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ ఇబ్రహీంపట్నం డివిజన్ కమిటీ సభ్యులు దేవరకొండ భాను, ఎండీ సైఫ్, ఎండీ సలీం, తదితరులు పాల్గొన్నారు.




**ఇబ్రహీంపట్నం / నగరనిజం : గురుకులాల్లో విద్యార్థుల వరుస మరణాలపై నిర్లక్ష్యం వహించడమే కాక నాలుగు నెలలుగా గురుకులాల శానిటేషన్ కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించని సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ సర్కారుపై శనివారం హెచ్ఆర్సీకి ఫిర్యాదు చేసిన విద్యార్థి నాయకులు నాయిని శరత్ రెడ్డి, అబ్దుల్ ఖదీర్, ఆంజనేయులు, రవీందర్, వెంకటేష్, గణేష్, మణికంఠ, తదితరులున్నారు.**

# తూప్రాన్ అక్షర ప్లానెట్ స్కూల్లో సైన్స్ ఫెయిర్( సైన్స్ ఎక్స్పో)



మెదక్ బ్యూరో /నగర నిజం: తూప్రాన్తూప్రాన్ లోని అక్షర ప్లానెట్ స్కూల్లో సైన్స్ ఫెయిర్, సైన్స్ ఎగ్జిబిషన్ కార్యక్రమం తూప్రాన్ లోని ఆర్డీవో కార్యాలయం పక్కన గల అక్షర ప్లానెట్ స్కూల్లో విద్యార్థిని విద్యార్థులు వారి యొక్క ప్రతిభను కనబరుస్తూ వివిధ రకాల పరికరాలతో ఒకటవ తరగతి నుంచి ఏడవ తరగతి వరకు ప్రతిభను కనబరిచారు అని ఎంఈఓ సత్యనారాయణ మీడియాతో తెలిపారు. అక్షర ప్లానెట్ స్కూల్లో సైన్స్ ఎక్స్పోలో భాగంగా ఎంఈఓ కార్యాలయ సిబ్బంది అక్షర ప్లానెట్ స్కూల్ ప్రిన్సిపల్ లుల్లు, ఏవో స్రవంతి, ఉపాధ్యాయుల బృందం తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ స్టేషన్ వీధులపై అవగాహన కల్పించిన తూప్రాన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రంగ కృష్ణ ,



మెదక్ బ్యూరో/ నగర నిజం తూప్రాన్తూప్రాన్ సర్కిల్ పరిధిలోని నూతనంగా ఎంపికైన కానిస్టేబుల్లు తూప్రాన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రంగ కృష్ణ ని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. పోలీస్ స్టేషన్లో పలు వీధులపై అవగాహన కల్పించిన తూప్రాన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రంగ కృష్ణ , ఈ కార్యక్రమంలో తూప్రాన్ ఎస్ఐ శివానందం, మనోరాబాద్ ఎస్సై సుభాష్ గౌడ్ పాల్గొన్నారు.

# శంషాబాద్ విమానాశ్రయంపై పెంగల్ తుఫాన్ ఎఫెక్ట్

- **హైదరాబాద్ నుండి చెన్నై, తిరుపతి వెళ్లాల్సిన పలు విమానాలు రద్దు**
- **వాతావరణం అనుకూలించక పలు విమానాలు మళ్లింపు**
- **తుఫాను ప్రభావంతో చెన్నై విమానాశ్రయం మూసివేత**
- **ఆలస్యంగా నడుస్తున్న పలు దేశీయ విమానాలు**






రాజేంద్రనగర్, నవంబర్ 30(నగరనిజం ప్రతినిధి):ఫెంగల్ తుఫాన్ ప్రభావం శంషాబాద్ విమానాశ్రయం పై పడింది. తుఫాను ప్రభావంతో దక్షిణాదిలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో హైదరాబాదు నుండి చెన్నై, తిరుపతి కి వెళ్లాల్సిన పలు విమానాలను అధికారులు రద్దు చేశారు. తుఫాన్ ఎఫెక్ట్ తో చెన్నై విమానాశ్రయాన్ని తాత్కాలికంగా మూసివేసిన నేపథ్యంలో హైదరాబాద్ తోపాటు ఉత్తరాది రాష్ట్రాల నుండి చెన్నైకి వెళ్లాల్సిన పలు విమానాలను హైదరాబాద్ విమానాశ్రయానికి దారి మళ్ళించారు. ఫెంగల్ తుఫాన్ ప్రభావం కారణంగా వాతావరణం అనుకూలించకపోవడంతో శనివారం నాడు హైదరాబాద్ నుండి చెన్నై వెళ్లాల్సిన మూడు విమానాలను, హైదరాబాద్ నుండి తిరుపతి వెళ్లాల్సిన 7 విమానాలను రద్దు చేసినట్లు శంషాబాద్ విమానాశ్రయం వర్గాలు ప్రకటించాయి. అదేవిధంగా చెన్నై నుండి హైదరాబాద్ కు రావాల్సిన మూడు విమానాలు, తిరుపతి నుండి హైదరాబాద్కు రావాల్సిన 7 విమాన సర్వీసులను రద్దు చేసినట్లు అధికారులు ప్రకటించారు. మరోవైపు చెన్నై విమానాశ్రయాన్ని తాత్కాలికంగా మూసివేసిన నేపథ్యంలో ముంబై నుండి చెన్నై వెళ్లాల్సిన 6ఈ 683 ఇండిగో విమాన సర్వీసును హైదరాబాద్ కు దారి మళ్లించారు.ఈ విమానంలో 200 మంది ప్రయాణికులు ఉన్నట్లు అధికారులు ప్రకటించారు. అదేవిధంగా ఢిల్లీ నుండి చెన్నై వెళ్తున్న ఎయిర్ ఇండియా 429 విమాన సర్వీసును సైతం మళ్లించారు. ఈ విమానం లో 147 మంది ప్రయాణికులు ప్రయారిస్తున్నట్లు అధికారులు ప్రకటించారు. మరోవైపు తుఫాను ప్రభావంతో వాతావరణం అనుకూలించని కారణంగా తిరుపతి, రాజమండ్రి, గోవా, కేరళ నుండి హైదరాబాద్ కు పలు విమాన సర్వీసులు ఆలస్యంగా రాకపోకలు సాగిస్తున్నాయి. దీంతో ప్రయాణికులు గంటల తరబడి శంషాబాద్ విమానాశ్రయంలో పడిగాపులు కాయాల్సిన పరిస్థితి నెలకొంది.ం

# ప్రజా పరిపాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

- **ఆరు గ్యారంటీలను పకడ్బందీగా అమలు చేయాలి**
- **బీఆర్ఎస్ యువజన విభాగం అధ్యక్షులు బద్రీనాథ్ గుప్త**



ఇబ్రహీంపట్నం, నవంబర్ 30 ( నగరనిజం ) : కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పరిపాలనలో ఘోరంగా విఫలం చెందిందని మంచాల మండల బీఆర్ఎస్ యువజన విభాగం అధ్యక్షులు వనపర్తి బద్రీనాథ్ గుప్త అన్నారు. ఈ సందర్భంగా శనివారం ఆయన మాట్లాడుతూ... ఏడాది పాలన విజయవంతంగా సాగిందంటు మహబూబ్ నగర్ రైతు పండుగ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలను ప్రజలకు చెప్పలేని స్థితిలో కొట్టుమిట్టాడుతూ బీఆర్ఎస్ అధినేత కేసిఆర్, మాజీ మంత్రి హరీష్ రావులను విమర్శించడమే పనిగా పెట్టుకున్నాడన్నారు. పది సంవత్సరాలు పాలించిన కేసీఆర్ తెలంగాణ రాష్ట్రానికి ఏమి చేయలేదని 10 నెలలు పాలించిన నన్ను దింపేయాలని కుట్రపన్నుతున్నారని సీఎం రేవంత్ రెడ్డి అనడం విడ్డూరంగా ఉందన్నారు. కొడంగల్ లో భూమి సేకరణకు కేసిఆర్, కేటీఆర్, హరీష్ రావులు అడ్డుకున్నారని, కలెక్టరును, ఆర్డీఓ, ఇతర అధికారులను కొట్టించారని ఆరోపిస్తూ రైతులను జైలుకు పంపిన రేవంత్ రెడ్డి మాపై ఎలాంటి దాడులు జరగలేదని కలెక్టర్ చెప్పడం వినబడడం లేదానని ప్రశ్నించారు. సీఎం రేవంత్ రెడ్డి బీఆర్ఎస్ అధినేత కేసిఆర్, కేటీఆర్, హరీష్ రావులను విమర్శించడం మానుకోవాలన్నారు. ఆరు గ్యారంటీలు అమలు చేయకుండా ఏడాది పాలన సంబురాలు చేసుకోవడం సిగ్గుచేటన్నారు. 6 గ్యారంటీలు, 66 వాగ్ధానాలు, 420 బూటకపు మాటలతో ప్రజల ఓట్లను కొల్లగొట్టి కాంగ్రెస్ అడ్డదారిలో అధికారంలోకి వచ్చిందన్నారు. నిజంగా ప్రజలకు ఇచ్చిన హామీల పట్ల చిత్తశుద్ధి ఉంటే అధికారం చేపట్టి ఏడాది గడుస్తున్నా వాటిని ఎందుకు అమలు చేయడం లేదని ప్రభుత్వాన్ని నిలదీశారు. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇచ్చిన హామీలను నెరవేర్చే వరకు బీఆర్ఎస్ పార్టీ ప్రజల పక్షాన పోరాటం చేస్తుందని ఆయన స్పష్టం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రతిపక్షాలను తిట్టడం మానేసి సంక్షేమ పథకాలపై దృష్టి పెట్టాలన్నారు.ం

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505, nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# బాల్య వివాహాల నిర్మూలనకు కృషి చేయాలి

- బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం
- ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి శంకర శ్రీదేవి
- పట్నం సోషల్ వెల్ఫేర్ కళాశాలలో న్యాయ విజ్ఞాన సదస్సు






ఇబ్రహీంపట్నం, నవంబర్ 30 ( నగరనిజం ) : బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి శంకర శ్రీదేవి పేర్కొన్నారు. బాల్య వివాహాలు చేసుకోవాలని ఎవరైనా ఒత్తిడి తీసుకువచ్చిన..ఎక్కడైనా బాల్య వివాహం జరుగుతుందని తెలిసిన వెంటనే పోలీస్ స్టేషన్ లేదా చైల్డ్ హెల్ప్ లైన్ లో ఫిర్యాదు చేయాలని సూచించారు. ప్రధానమంత్రి బాల్యవివాహ ముక్తా భారత్ అనే పిలుపు మేరకు శనివారం ఇబ్రహీంపట్నం సోషల్ వెల్ఫేర్ బాలుర జూనియర్ కళాశాలలో ఇబ్రహీంపట్నం లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి శంకర శ్రీదేవి, ఆడిషన్ జూనియర్ సివిల్ జడ్జీ హిమబిందు లు మాట్లాడుతూ... బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. దేశంలో బాల్య వివాహాలు జరగకుండా చూడాలనే ఉద్దేశ్యంతో కేంద్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. ఆడపిల్లలకు 18 సంవత్సరాలు, మగవారికి 21 సంవత్సరాలు వివాహ వయస్సు అని, 18 ఏళ్ల లోపు ఆడపిల్లలకు పెళ్లి చేయాలని చూస్తే నేరమవుతుందన్నారు. బాలికలకు ఉన్నతమైన విద్యను అందించి ఉన్నతులుగా తీర్చిదిద్దాలని వివరించారు. బాల్య వివాహాలు ప్రోత్సహించే వారికి కఠిన కారాగార శిక్ష ఉంటుందని తెలిపారు. బాలబాలికలు కష్టపడి చదివి తల్లిదండ్రుల కలలను సాకారం చేయాలని సూచించారు. ఆ దిశగా బాలబాలికలు కృషి చేయాలని కోరారు. పూర్తిగా విద్యపైనే దృష్టి సారించాలన్నారు. బాల్య వివాహాలను అరికట్టడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో న్యాయవాదుల సంఘం అధ్యక్షులు అంజన్ రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ మెర్సీ వరూధిని, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# అన్ని కులాల వారు కలిసికట్టుగా కలిసి ఉందాం డిప్యూటీ ఎమ్మార్వో కరుణాకర్ రావు

- కులం మతం భేదం అనేది లేకుండా అన్నదమ్ముల కలిసి ఉందాం కలిసికట్టుగా పని చేద్దాం



పటాన్చెరు నియోజకవర్గం నవంబర్ 30 నగర నిజం ( ప్రతినిధి సాయిరాం)ఎస్సీ ఎస్టీ బిసి కుల విభేదాలు లేకుండా కలిసికట్టుగా అన్నదమ్ముల కలిసి ఉందాం అంటూ డిప్యూటీ ఎమ్మార్వో కరుణాకర్ రావు తెలిపారు పటాన్చెరు నియోజకవర్గంలోని గుమ్మడిదల మండల పరిధిలోని మంబాపూర్ గ్రామంలో శనివారం డిప్యూటీ ఎమ్మార్వో కరుణాకర్ రావు ఎస్సీ ఎస్టీ బిసి కులాల్లో విభేదాలు ఏమన్నా ఉన్నాయా లేదా అని వివరణ తెలుపగలరని తెలిపారు గత కొన్ని సంవత్సరాల క్రితం కుల విభేదాలతో కొంతమంది ఎస్సీ ఎస్టీ కులాల వారిని దూషించేవారు అటువంటిది ఇప్పుడు సంవత్సరాలు గడుస్తున్న కాలంలో అందరం కలిసికట్టుగా ఉన్నాం అటువంటిది ఇప్పుడు ఎస్సీ ఎస్టీ కులాల వారిని ఎవరన్నా దూషిస్తున్నారా లేదా గుడి గోపురాల్లోకి రానివ్వడం లేదా అంటూ మాల మాదిగ కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు మాల మాదిగ కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు మేరకు మమ్మల్ని ఎవరు దూషించడం లేదు ఎటువంటి కుల విభేదాలు లేకుండా అందరం కలిసికట్టుగా అన్నదమ్ముల్లాగా ఉంటున్నామంటూ తెలిపారు ఈ కార్యక్రమంలో గుమ్మడిదల మండల్ డిప్యూటీ ఎమ్మార్వో కరుణాకర్ రావు పవన్ కుమార్ పోలీస్ సిబ్బంది గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా 18వ మెట్టు మహాపడి పూజ



ఇబ్రహీంపట్నం, నవంబర్ 30 ( నగరనిజం ) : ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని శాస్త్ర గార్డెన్ లో ఖానాపూర్ గ్రామా బొద్రమోని జంగయ్య గురుస్వామి 18 వ మెట్టు మహాపడి పూజ కార్యక్రమాన్ని బ్రహ్మశ్రీ కుట్టన్ చంద్రమోహన్ నాయర్ గురుస్వామి కరములచే శనివారం అత్యంత వైభవంగా నిర్వహించారు. 18 వ మెట్టు మహాపడి పూజలో అయ్యప్ప మాలదారులు, భక్తులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి వేలాది మంది అయ్యప్ప స్వాములు, భక్తులు రావడంతో మహాపడి పూజ కోలాహలంగా మారింది.

# మంచాలలో విద్యాసంస్థల బంద్ విజయవంతం



ఇబ్రహీంపట్నం, నవంబర్ 30 ( నగరనిజం ) : భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా మంచాల మండలం కేంద్రంలో ప్రభుత్వ విద్యాసంస్థలను సంపూర్ణంగా బంద్ చేయించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ ఇబ్రహీంపట్నం డివిజన్ కార్యదర్శి ఏర్పుల తరంగ్ మాట్లాడుతూ... ప్రభుత్వ విద్యాసంస్థలలో వరుస ఫుడ్ పాయిజన్ జరుగుతున్న ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోకుండా బాధ్యతా రహితంగా నడుస్తుందన్నారు. ఫుడ్ పాయిజన్ అయిన విద్యార్థులకు మెరుగైన వైద్యం అందట్లేదని, కావున విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలన్నారు. అలాగే బాధ్యులపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ విద్యాసంస్థలు బలోపేతంకై కృషి చేయాలన్నారు. కానీ ప్రభుత్వం విద్యా వ్యాపారికరణ, ప్రైవేటీకరణకు ప్రోత్సహిస్తుందని, ప్రభుత్వ విద్యను పట్టించుకోవడం లేదన్నారు. అనేక ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థిని, విద్యార్థులకు మరుగుదొడ్ల సమస్య తీవ్రంగా ఉందన్నారు. ఈ సమస్యలన్ని పరిష్కారం చేసేంతవరకు ఎస్ఎఫ్ఐ నిరంతరం పోరాటం చేస్తుందని చెప్పారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ప్రభుత్వ విద్యాసంస్థలో ఉన్న సమస్యలన్నింటికి పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆందోళనలు ఉదృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు రాకేష్, అబ్బి, సందీప్, ఆదిత్య, మనీ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ఎస్ ప్రవీణ్ గురించి మాట్లాడే అర్హత కొండ సురేఖకు లేదు

- ప్రభుత్వం వెంటనే విద్యాశాఖ మంత్రిని కేటాయించాలి
- బీఆర్ఎస్ మంచాల మండల ప్రధాన కార్యదర్శి బహదూర్ నాయక్



ఇబ్రహీంపట్నం, నవంబర్ 30 ( నగరనిజం ) : బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గురించి మాట్లాడే అర్హత కొండ సురేఖకు లేదని బీఆర్ఎస్ మంచాల మండల ప్రధాన కార్యదర్శి బహదూర్ నాయక్ అన్నారు. ఈ సందర్భంగా శనివారం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... రాష్ట్రంలో గురుకులాల్లో నాసిరకం ఆహారంతో విద్యార్థులు తీవ్ర అవస్థలు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. దానిని సరిచేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. కొండ సురేఖ మతిభ్రమించి మాట్లాడుతున్నారని అన్నారు. గురుకులాల్లో ఫుడ్ పాయిజన్ విషయంలో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ హస్తం ఉందని చెప్పడం సిగ్గుచేటన్నారు. కొండ సురేఖ ఇప్పటికే రాష్ట్రంలో అనేక వివాదాస్పదమైన వ్యాఖ్యలు చేస్తున్నారని విమర్శించారు. వెంటనే కొండ సురేఖ తన మాటలను వెనక్కి తీసుకోవాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం పూర్తి కావస్తున్న ఇప్పటివరకు విద్యాశాఖ మంత్రిని కేటాయించకపోవడం బాధాకరమన్నారు. విద్యాశాఖ మంత్రి లేకపోవడంతో విద్యావ్యవస్థ పూర్తిగా గాడి తప్పుతుందన్నారు. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గురుకుల పాఠశాలల కార్యదర్శిగా పనిచేసిన సందర్భాల్లో ఎక్కడ కూడా చిన్న పొరపాటు జరగలేదన్నారు. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ విద్యార్థులకు నాణ్యమైన విద్య, ఆహారాన్ని అందించి అనునిత్యం గురుకులాల అభివృద్ధికి ఎంతగానో కృషి చేశారని గుర్తు చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి గురుకులాల్లో విద్యార్థులు పడుతున్న అవస్థలను గుర్తించి వారికి నాణ్యమైన ఆహారంతో పాటు నాణ్యమైన విద్యను అందించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా గురుకులాల్లో ఉద్యమాన్ని చేపడతామని ఆయన హెచ్చరించారు.

# విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

- కస్తూర్బా హాస్టల్ లో ఆకస్మికంగా తనిఖీ చేసిన మాజీ మంత్రి





మహేశ్వరం నవంబర్ 30 (నగరనిజం) :విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఆదేశించారు, రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలం కొత్తగూడా లో ఉన్న కస్తూర్బా బాలికల పాఠశాలను ఆమె శనివారం అకస్మికంగా తనిఖీ చేశారు, వంటగది తో పాటు హాస్టల్ పరిసరాలను పరిశీలించారు ,ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం విద్యా వ్యవస్థను గాలికి వదిలేసిందని ఆమె ఆరోపించారు, విద్యార్థులకు అందిస్తున్న భోజనాన్ని నాణ్యత ప్రమాణాలు పాటించాలన్నారు ముఖ్యంగా టాయిలెట్లు హాస్టల్ పరిసరాలు ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు, హాస్టల్లో ఉన్న సౌకర్యాలపై విద్యార్థులను ఆరా తీశారు, వంటశాల తో పాటు వంట సామాగ్రి బియ్యం కూరగాయలను ఆమె పరిశీలించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఆర్టీసీలో కార్తీక వనభోజనాలు



ఇబ్రహీంపట్నం, నవంబర్ 30 ( నగరనిజం ) : కార్తీక మాసాన్ని పురస్కరించుకుని ఇబ్రహీంపట్నం ఆర్టీసీ డిపోలో డీఎం వెంకటనర్సప్ప ఆధ్వర్యంలో శనివారం కార్తీక వనభోజనాల కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డిపోలో విధులు నిర్వహిస్తున్న కండక్టర్లు, డ్రైవర్లు, సూపర్వైజర్లు, సిబ్బందికి పలు రకాల ఆటల,పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎం మాట్లాడుతూ... టీఎస్ ఆర్టీసీ ఎండీ సజ్జనార్ ఆదేశాల మేరకు కార్తీక వనభోజనాల కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు ఉద్యోగుల్లో సోదర భావాన్ని పెంపొందించడంతో పాటు కలిసిమెలిసి ఉత్సాహంగా పనిచేసేందుకు దోహదపడతాయని అన్నారు. ఉద్యోగులందరూ ఉత్సాహంగా పాల్గొని విజయవంతం చేయడం హర్షనీయం అన్నారు. రాబోయే రోజులలో ఉద్యోగులందరూ కూడా మరింతగా కృషి చేసి డిపోను అభివృద్ధి పథంలో నడపాలని కోరారు. కార్యక్రమంలో డిపో వెల్ఫేర్ బోర్డు మెంబర్స్ ఎంసీ. జంగయ్య, సుమిత్ర, ఏఎం.రాజేష్, ఏఈ అజయ్, ఆఫీస్ సూపరింటెండెంట్ గణేష్, సూపర్వైజర్స్ ఎల్ కె రెడ్డి, నాయక్, ఎల్ఎ రెడ్డి, వీరన్న, ఆంజనేయులు, గణేష్, ప్రకాష్, శ్రీహరి, తదితరులు పాల్గొన్నారు.

# ' డిసెంబర్ 10న ఛలో ఇబ్రహీంపట్నం '

- మాదిగలు కలిసికట్టుగా ఉద్యమించాలి
- మాదిగల హక్కుల కోసం సమిష్టిగా కృషి చేయాలి
- సుప్రీంకోర్టు తీర్పును గౌరవించి వర్గీకరణ చేపట్టాలి
- ముఖ్య అతిథిగా హాజరుకానున్న మందకృష్ణ మాదిగ
- మాదిగలు మహాసభకు భారీగా తరలిరావాలి
- ఇబ్రహీంపట్నం మాదిగ జేఏసీ నాయకుల పిలుపు



ఇబ్రహీంపట్నం, నవంబర్ 30 ( నగరనిజం ) : ఏబీసీడీ వర్గీకరణ సాధన కోసం డిసెంబర్ 10 న ఛలో ఇబ్రహీంపట్నంలో తలపెట్టిన మాదిగల మహాసభను జయప్రదం చేయాలని పలువురు మాదిగ జేఏసీ నాయకులు పిలుపునిచ్చారు. శనివారం ఇబ్రహీంపట్నం వైష్ణవి గార్డెన్లో మాదిగ జేఏసీ నాయకులు కొండ్రు ప్రవీణ్ అధ్యక్షతన మాదిగ జేఏసీ కమిటీ, మాదిగ జర్నలిస్టుల సమావేశాలు వేరువేరుగా నిర్వహించారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ... వర్గీకరణ సాధన చివరి దశలో ఉన్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచేందుకు డిసెంబర్ 10న మాదిగల మహాసభను ఇబ్రహీంపట్నం వేదిక కానున్నదని చెప్పారు. ఈ సభకు ముఖ్య అతిథులుగా మందకృష్ణ మాదిగ, ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ కాసీం హాజరవుతున్నారని వివరించారు. 30 ఏండ్లుగా మందకృష్ణ మాదిగ నాయకత్వంలో మాదిగలు వారికి జరుగుతున్న అన్యాయంపై ఎన్నో ఉద్యమాలు పోరాటాలు నిర్వహించామన్నారు. ఉద్యమంలో ఎంతోమంది మాదిగలు అమరులు కావడం జరిగిందన్నారు. అంతిమంగా మాదిగల న్యాయమైన డిమాండును సుప్రీంకోర్టు గౌరవిస్తూ వర్గీకరణ తక్షణమే అమలు చేయాలని రాష్ట్రాలకు ఆదేశాలు ఇచ్చిందన్నారు. సుప్రీంకోర్టు ఇచ్చిన నిర్ణయాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే అమలు చేసి మాదిగలకు ఉద్యోగాల్లో అన్యాయం జరగకుండా చూడాలని కోరారు. అన్ని పార్టీలు వర్గీకరణను మద్దతుగా నిలిచాయని చెప్పారు. ఆ అంశాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే వర్గీకరణను అమలు చేసి భవిష్యత్తులో నిర్వహించే అన్ని ప్రభుత్వ ఉద్యోగ నోటిఫికేషన్లో, ఇప్పుడు జరగబోయే ఉద్యోగాల భర్తీలో మాదిగలకు మాదిగ ఉపకులలకు న్యాయం జరిగేలా చూడాలని ప్రభుత్వాన్ని కోరారు. హైదరాబాదుకు కూతవేటు దూరంలో ఉన్న ఇబ్రహీంపట్నం మాదిగలు అత్యధికంగా ఉన్న ప్రాంతం ఈ మాదిగలే అనేక సామాజిక ఉద్యమాల్లో ముందు వరుసలో ఉండి ఎన్నో న్యాయపోరాటాలకు సైతం నాయకత్వం వహించారన్నారు. వర్గీకరణ అనే అంశం న్యాయమైన డిమాండ్ అన్నారు. డిసెంబర్ 10న జరిగే మాదిగల మహాసభకు విద్యార్థులు, నిరుద్యోగులు, మేధావులు, ప్రతి మాదిగ బిడ్డ భారీగా తరాలిరావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జేఏసీ నాయకులు బోసుపల్లి ప్రతాప్, కొండ్రు ప్రవీణ్, రావుగళ్ళ బాబు, నరసింహ, కొండ్రు పురుషోత్తం, బండిమీధి కృష్ణ, కాళ్ల పాండు, మంకాల దాసు, మస్కు నరసింహ, సిద్దాపురం శ్రీకాంత్, పంది సతీష్, గ్యార జగన్, శ్రవణ్ కుమార్, మాదిగ జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకే ఈ ఇన్‌స్పైర్ వైజ్ఞానిక ప్రదర్శనను ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్





- 337 అంశాలలో విద్యార్థినీవిద్యార్థులు ఉత్సాహంగా వారి నైపుణ్యాలను కనబరిచారు.
- జిల్లాస్థాయి ఇన్స్ ఫైర్ వైజ్ఞానిక ప్రదర్శన-2024 అట్టహాసంగా నిర్వహణ
- మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్ బ్యూరో/ నగర నిజం మెదక్ పట్టణంలో వెస్లీ పాఠశాలలో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జిల్లాస్థాయి ఇన్స్ ఫైర్ వైజ్ఞానిక ప్రదర్శన-2024 వైజ్ఞానిక ప్రదర్శన అట్టహాసంగా ప్రారంభమైంది.ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ , సంబంధిత ఉపాధ్యాయ సంఘ ప్రతినిధులు, ప్రజా ప్రతినిధులు, వివిధ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. ఇన్స్ ఫైర్ వైజ్ఞానిక ప్ర జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నతంగా చదువుకొని శాస్త్రవేత్తలుగా ఎదగాలని కలెక్టర్ అన్నారు. విద్యార్థులు సైన్స్, గణితాన్ని ఇష్టపడి చదివి గొప్ప శాస్త్రవేత్తలుగా ఎదగాలన్నారు. సమస్యకు పరిషారం చూపడానికి, నూతన ఆవిష్కరణలకు సైన్స్, గణితము దోహదపడుతాయన్నారు.ఇన్స్ ఫైర్ వైజ్ఞానిక విద్యార్థులు ప్రదర్శనలో చూపించిన అంశాలను వాటిని ప్రయోగాత్మకంగా అమలు చేసినప్పుడే ఫలితాలు ఉంటాయన్నారు. విద్యార్థినీ విద్యార్థులకు సెల్ఫ్ కాన్ఫిడెన్స్ తో పాటు విజ్ఞానాన్ని పెంపొందించాలని చెప్పారు. ఆహారం ఆరోగ్యం పరిశుభ్రత-53 సహజ వ్యవసాయం-42, రవాణా కమ్యూనికేషన్-70, విపత్తుల నిర్వహణ-43, వ్యర్థాల నిర్వహణ-45, గణిత నమూనా-48, ఇన్స్ ఫైర్ -36337 అంశాలలో విద్యార్థినీ విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచారునేటి బాలలే భావిభారత శాస్త్రవేత్తలని,అదిశగా విద్యార్థుల ఆలోచనలు ఉండేలా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు విద్యార్థులను ప్రోత్సహించాలని టీచర్స్ ఎమ్మెల్సీ రఘోత్తం రెడ్డి అన్నారు.విద్యార్థి దశ ఎంతో కీలకమైందన్నారు.సమాజానికి ఉపయోగపడే ఎగ్జిబిట్స్ ప్రదర్శించాలన్నారు.అంతకముందు కలెక్టర్ వైజ్ఞానిక ప్రదర్శనలో పిల్లలు ప్రదర్శించిన అంశాలను పరిశీలించి వారిని అభినందించారు.ఈ కార్యక్రమంలో. ఎమ్మెల్సీ రగొత్తం రెడ్డి,గ్రంథాలయ సంస్థ చైర్మన్ చిలుమల సుహాసిని రెడ్డి , జిల్లా విద్యాశాఖ అధికారి రాధాకృష్ణ, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, అకాడమిక్ మానిటరింగ్ అధికారి సుదర్శన్ మూర్తి, ఎంఈఓ నీలకంఠం, జిల్లాస్థాయి వివిధ ఉపాధ్యాయ అధ్యక్ష, ప్రధాన కోశాధికారులు తదితరులు పాల్గొన్నారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# భారత్‌లో మైనారిటీల పైనే ప్రేమనా

**బంగ్లా దేశ్‌లో మైనారిటీలపై దాడులు కనపడవా**
**సెక్యులర్ పార్టీలు నోరు మెదపరేం ...**
**బంగ్లాదేశ్ హిందువుల కు మద్దతుగా హిందూ సంఘాల నిరసన ..**




వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 29 నగర నిజం :బంగ్లాదేశ్ లో హిందువుల పై జరుగుతున్న దాడులను వెంటనే ఆపాలని హిందూ సంఘాలు డిమాండ్ చేశాయి . శుక్రవారం వికారాబాద్ పట్టణంలో బంగ్లా హిందువుల కు మద్దతుగా హిందూ సంఘాల ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా హిందూ సంఘాల నాయకులు శ్రీనివాస్ యాదవ్, ప్రశాంత్ కుమార్ , శ్రీదర్ రెడ్డి, నరోత్తం రెడ్డి , అంజిరెడ్డి లు మాట్లాడుతూ ఏ దేశంలో అయితే మైనారిటీలు సంతోషంగా ఉంటారో ఆ దేశం సుభిక్షంగా ఉంటుందని నిత్యం వేదికల మీద చెప్పే కమ్యూనిస్టులు , సెక్యులర్ పార్టీల నాయకులకు బంగ్లాదేశ్ మైనారిటీ హిందువుల పై జరుగుతున్న మారన కాండ కనిపించడం లేదా అని ప్రశ్నించారు. బంగ్లాదేశ్ హిందువుల పై జరుగుతున్న దాడులు చూసైనా హిందూ సమాజం మారక పోతే భవిష్యత్తులో హిందువుల బతుకు ప్రశ్నార్థకంగా మారుతుందని హెచ్చరించారు. హిందూ సమాజం ఏకం కావాల్సిన సమయం ఆసన్నమైందని పిలుపు నిచ్చారు . ఈ కార్యక్రమంలో అంజిరెడ్డి, యాదగిరి , శివరాజ్ ,అనిల్ యాదవ్ , చెరన్ రెడ్డి , సాయి క్రిష్ణ ముధిరాజ్ , శ్రీనివాస్ గుప్తా, సిద్దు, రాజేందర్ గౌడ్ , సాయి గౌడ్ , కరణం కిషోర్, శనిగరం నరేందర్ రెడ్డి , మహందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మంకు చేరిన తెలంగాణ ఉద్యమకారుల పాదయాత్ర





ఖమ్మం /నగర నిజం ప్రతినిది/ తెలంగాణ తొలి మలిదశ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులను గుర్తించాలని కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చిన 250 గజాల ఇంటి స్థలం పెన్షన్ మంజూరు చేయాలని తెలంగాణ ఉద్యమకారుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు సామ అంజిరెడ్డి ఆధ్వర్యంలో పాదయాత్ర సూర్యాపేట జిల్లా నుంచి ప్రారంభమై భద్రాచలం వెళ్తున్న పాదయాత్ర నిన్న ఖమ్మం కు కు చేరుకుంది. ఖమ్మంలో తెలంగాణ ఉద్యమకారులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఖమ్మంలో మంత్రులు తుమ్మల నాగేశ్వరావు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు కార్యాలయంలలో తెలంగాణ ఉద్యమకారులను గుర్తించి ఆదుకోవాలని మేనిఫెస్టోలో పెట్టిన 250 గజాల ఇంటి స్థలం పెన్షన్ తెలంగాణ ఉద్యమకారులకు వెంటనే అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ పాదయాత్రలో సామా అంజిరెడ్డి అమృనాయక్ గోపి మేడబోయిన గంగయ్య సోమయ్య వేల్పుల రాములు గంధసిరి వెంకన్న మహమ్మద్ రెహమాన్ సామ శ్రీనివాస్ రెడ్డి జలంధర్ నకిరికంటి మైసయ్య దాసరి లింగయ్య నారాయణ లింగారెడ్డి నల్లబల్లి చక్రధర్ రావు చాగంటి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# డిసెంబర్ 1న ఖమ్మంలో రజకుల వన సమారాధన



ఖమ్మం/ నగర నిజం ప్రతినిది/డిసెంబరు 1,2024 న రజకుల వన సమారాధన కార్యక్రమం ఖమ్మం నగరం గోళ్ళగూడెం రోడ్ లో చెరుకూరి వారి మామిడి తోట నిర్వహిస్తున్నట్లు రజక వన సమారాధన కమిటీ నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి మఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు షాద్ నగర్ ఎమ్మెల్యే వీరపల్లి శంకర్ మాజీ ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య తదితర ప్రముఖులు ముఖ్య అతిథులుగా హాజరవుతారని నిర్వాహక కమిటి తెలిపింది. కమిటి బాధ్యులుతుపాకుల యలగొండ స్వామిరజక వన సమారాధన కమిటి ఖమ్మం జిల్లా గౌరవ అధ్యక్షులుపంతంగి వెంకటేశ్వర్లు రజక వన సమారాధన కమిటి గౌరవ అధ్యక్షులు తంగెళ్లపల్లి శ్రీనివాస్ గౌరవ సలహాదారులు వనసమారధన కమిటికణతాల నరసింహారావు వనసమారధన కమిటి జిల్లా అధ్యక్షులు కంద్రాతి వెంకటేశ్వర్లు తెలిపారు. ఖమ్మం జిల్లాలోని రజక సోదరులు రజక బంధువులు రజక జన వన సమారాధనకు విచేసి విజయవంతం చేయాలని కోరారు. సాంస్కృతిక కార్యమాలను తిలకించి రజక వన సమారాధన కార్యక్రమం జయప్రధం చేయాలని పిలుపునిచ్చారు.

# తెలంగాణ ఉద్యమకారుల పాదయాత్రకు టీజేఏస్ యూత్ విభాగం సంఘీభావం

**-టీజేఏస్ యూత్ కన్వీనర్ భట్టు రాజేందర్ ఆధ్వర్యంలో సంఘీభావం**



ఖమ్మం /నగర నిజం ప్రతినిది/ తెలంగాణ ఉద్యమకారులు ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని కోరుతూ చేపట్టిన పాదయాత్ర సూర్యాపేట నుండి ప్రారంభించి భద్రాచలం వెళ్తుండగా ఖమ్మంలో టీజేఎస్ యూత్ కన్వీనర్ భట్టు రాజేందర్ ఆధ్వర్యంలో ఉద్యమకారులకు ఘన స్వాగతం పలికి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా భట్టు రాజేందర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చిన 250 గజాల ఇంటి స్థలం ఉద్యమకారులకు పెన్షన్ వెంటనే అందించాలని తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న విద్యార్థులకు విద్యా ఉద్యోగాలలో 5 శాతం రిజర్వేషన్ కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు సామా అంజిరెడ్డి భూక్య అమృన్ నాయక్ గోపి రెహమాన్ సమస్య శ్రీనివాస్ రెడ్డి గంగయ్య రాములు జలంధర్ ప్రసాదు టీజేఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కొల్లాపూర్‌లో గాడి తప్పిన విద్యా వ్యవస్థ:మాజీ ఎమ్మెల్యే భీరం



నాగర్ కర్నూల్ జిల్లా నవంబర్ 29 (నగరనిజం ప్రతినిధి ఎర్రం నాగేంద్రం) నాగర్ కర్నూల్ జిల్లాలో ఒక నియోజకవర్గం నుండి ఇతర నియోజకవర్గానికి 28 మంది ప్రభుత్వ ఉపాధ్యాయుల డిప్యూటేషన్ ఉత్తర్వులు ఇవ్వడం వాటిలో కొల్లాపూర్ నియోజకవర్గం నుండే 15 మంది ప్రభుత్వ ఉపాధ్యాయులకు ఇతర నియోజకవర్గానికి డిప్యుటేషన్ చేయడం విద్యావ్యస్త నిర్లక్ష్యం చేయడమే అని మాజీ ఎమ్మెల్యే భీరం హర్షవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. ఉపాధ్యాయుల డిప్యూటేషన్ లతో నష్టపోతున్న కొల్లాపూర్ పేద విద్యార్థులు, అక్రమాలను పట్టించుకోకుండా విద్యా వ్యవస్థను నాశనం చేస్తున్న కొల్లాపూర్ పాలకులు అని తెలిపారు.

# నాగర్ కర్నూల్‌లో ఘనంగా దీక్ష దివస్






నాగర్ కర్నూల్ జిల్లా నవంబర్ 29 ( నగరనిజం ప్రతినిధి ఎర్రం నాగేంద్రం) దీక్షదివస్ సందర్భంగా నాగర్ కర్నూల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఉద్యమ వీరుడు, గులాబీ బాస్ తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు చిత్ర పటానికి పాలాభిషేకం చేసిన మాజీ ఎమ్మెల్యేలు మర్రి జనార్దన్ రెడ్డి, గువ్వల బాలరాజు, భీరం హర్షవర్ధన్ రెడ్డి, జైపాల్ యాదవ్, దీక్ష దివాస్ ఇంచార్జ్ విజయ్ సింహ రడ్డి, బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు దూరెడ్డీ రఘు వర్ధన్ రెడ్డి. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆచూకి తెలపండి



కొల్లాపూర్ నవంబర్ 29 (నగర నిజం ప్రతినిధి ఎర్రం నాగేంద్రం)కొల్లాపూర్ నియోజకవర్గం పాన్గల్ మండలం బుసిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన బొయ్య (కొమరి నారాయణ) శుక్రవారం మధ్యాహ్నం మూడు గంటల నుండి కనబడుటలేదు బుసిరెడ్డిపల్లి గ్రామమునందు కనిపించకుండా పోయారు. బంధువుల ఇల్లు, అన్నివిధాలుగా వెతికిన కుటుంబ1 సభ్యులు ఎవరికైనా కనిపించినాచో సమాచారం వారి యొక్క కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వగలరని తెలిపారు. సమాచారం తెలిసిన వాళ్ళు అజ్జకొల్లు కురుమయ్య తండ్రి గోవింద్ కు. సెల్ నెంబర్ 996364 0187 నెంబర్ కు సమాచారం ఇవ్వగలరని తెలిపారు.

# అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు

**జిల్లా బీజేపి ఓబీసీ కార్యదర్శి చెన్నంశెట్టి ఉదయకుమార్**



పటాన్చెరు నియోజకవర్గం నవంబర్ 29 నగర నిజం ( ప్రతినిధి సాయిరాం )లాగిచర్ల బాధితులకు అండగా నిలుస్తున్న బిజెపి నాయకులను ఈ రాష్ట్ర ప్రభుత్వం అక్రమంగా అరెస్ట్ చేస్తుందని ఓబిసి జిల్లా కార్యదర్శి చెన్నంశెట్టి ఉదయ్ కుమార్ అన్నారు. లాగిచర్ల బాధితులకు అండగా నిలిచేందుకు నిర్వహిస్తున్న కార్యక్రమంలో భాగంగా శుక్రవారం గుమ్మడిదల మండల కేంద్రంలోని జిల్లా ఓబీసీ కార్యదర్శి చెన్నంశెట్టి ఉదయ్ కుమార్ ను గుమ్మడిదల పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా ఉదయ్ కుమార్ మాట్లాడుతూ.. లాగిచర్ల బాధితులకు అండగా నిలుస్తున్న బిజెపి నాయకులను ఈ రాష్ట్ర ప్రభుత్వం అక్రమంగా అరెస్ట్ చేయడం సరికాదని అన్నారు. వారికి న్యాయం జరిగేంతవరకు బిజెపి పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని తెలిపారు.

# పార్ట్ టైం అధ్యాపకులను ప్రభుత్వం ఆదుకోవాలి : టిజిఆప్ట



డా బీ ఆర్ అంబెద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయం నవంబర్ 29, (నగరనిజం) తెలంగాణ ఆల్ యూనివర్సిటీ పార్ట్ టైం లెక్చరర్ల అసోసియేషన్ (టిజిఆప్ట) సభ్యులు శుక్రవారం ఐటీ మరియు పరిశ్రమలు శాఖమంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబును డా బి ఆర్ అంబెద్కర్ తెలంగాణ సచివాలయంలో కలిసి వినతిపత్రం అందజేసిన టిజిఆప్ట కార్యవర్గం. ఈ సందర్భంగా మంత్రికి పార్ట్ టైం లెక్చరర్ల సమస్యలు క్లుప్తంగా వివరించడం జరిగింది. రాష్ట్రంలో అన్ని యూనివర్సిటీలలో పనిచేస్తున్న 800 మంది పార్ట్ టైం లెక్చరర్ లకు కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో అమలుచేసి ఆర్థికంగా ఆదుకోవాలని కోరడం జరిగింది. మంత్రి స్పందిస్తూ.... ఈ విషయం ముఖ్యమంత్రి దృష్టిలో ఉందని, తాను ముఖ్యమంత్రితో మాట్లాడి మీ సమస్యకు పరిష్కారం చూపిస్తామని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీజీఆప్ట గౌరవ అధ్యక్షులు డా. కిరణ్ గౌడ్, రాష్ట్ర ప్రధానకార్యదర్శి డాక్టర్ ఎర్రం నాగేంద్రం, ఉపాధ్యక్షులు డా.మరపాల కుమారస్వామి, వర్కింగ్ ప్రెసిడెంట్ డా. శ్రీలక్ష్మిరెడ్డి, డా. అల్లం ఏడు కొండలు, డా. మహేష్ మోర్తాడ్, డా. రాగళ్ల గంగాధర్, డా. ఎస్ వెంకట్ , డా. కంచి రాజేష్, డా. మంచాల లింగ స్వామి, డా.శేఖర్, డా. ఎం. రాము, డా ఎస్ శంకర్, డా భిక్షపతి, డా శ్రీనివాస్, డా. యుగంధర్, డా. సుభాష్, డా ఎర్రోళ్ల లక్ష్మణ్, డా. శేఖర్ తదితరులు పాల్గొన్నారు

# తాండూరు ఆర్టీసీ ఉద్యోగుల వనభోజన మహోత్సవం

**తాండూర్ డిపోని నాలుగో స్థానంలో నిలుపుదాం**
**సమయపాలన పాటించి, ప్రయాణికులకు మెరుగైన సేవలను అందించాలి**
**తాండూర్ డిపో మేనేజర్ సురేష్ కుమార్**



నగర నిజం తాండూర్ ప్రతినిధి నవంబర్ 29:టిజిఆర్టీసి ఎండి ఆదేశాలతో వికారాబాద్ జిల్లాతాండూర్ డిపో మేనేజర్ సురేష్ కుమార్ ఆధ్వర్యంలో.. ఆర్టీసీ ఉద్యోగులు వన భోజన మహోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ మాట్లాడుతూ..ఆర్టీసీ ఉద్యోగులు వారి విధి నిర్వహణలో భాగంగా తీరిక లేకుండా కష్టపడుతున్నారని.. ఉపశమనం కలిగించేందుకు గానూ వన భోజన మహోత్సవ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. మరొకవైపు..డ్రైవర్, కండక్టర్ పబ్లిక్ రిలేషన్ని ఏర్పాటు చేయడం ద్వారా ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. అదేవిధంగా ఆర్టీసీ సిబ్బంది తప్పకుండా సమయపాలన పాటించి, ప్రయాణికులకు మెరుగైన సేవలను అందించాలని సూచించారు. కలిసికట్టుగా పనిచేసి ప్రగతిని సాధిద్దామని , అదేవిధంగా తాండూర్ డిపోని నాలుగో స్థానంలో నిలుపుదామని స్పష్టం చేశారు. అంతకు ముందు ముగ్గుల పోటీలు తదితర పోటీలలో గెలుపొందిన వారికి డిపో మేనేజర్, సిబ్బంది చేతుల మీదుగా బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ తో పాటు ఆర్టీసీ సిబ్బంది, రాకేష్, కీర్తి, వెల్ఫేర్ మెంబెర్స్ అరుణ,
టి ఆర్ రెడ్డి, కే సి కే రెడ్డి, యస్వంత్ రెడ్డి, బసంత్ రెడ్డి, బస్వరాజ్, బాలరాజ్, మోదిన్, వేణు, అజార్, సుజాత, రైసా, ఇర్ఫాన్, శ్రీకాంత్, మహేష్, యాదమ్మ, కావేరి, రేణుక, సిద్దు, సురేష్, మేనకా, డ్రైవర్లు, కండక్టర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మాతృ ప్రేమతో సేవ



హైద్రాబాద్ నవంబర్ 29,( నగరనిజం న్యూస్) మాతృ ప్రేమ తో చేసే సేవ సంతృప్తిని ఇస్తుందనిమాతృదేవోభవ సత్సంగ్ ఫౌండర్ .కృష్ణ మూర్తి అన్నారు . శుక్రవారం మాతృదేవోభవ సంస్థ కార్యాలయం లో సత్సంగ కార్యక్రమ జరిగింది. ఈ సందర్బంగా తల్లితండ్రుల మీద పిల్లల ప్రవర్తన ఎలా ఉండాలి అనే అవగాహనా సదస్సు ను నిర్వహించారు. ప్రజలలో కి తీసుకెళ్లాడానికి చేసే కృషి యే మా యొక్క ఉద్దేశ్యం అని అన్నారు. ఈ కార్యక్రమానికి కె. బి. శ్రీధర్ దసరధం శివ , నవీన్ , పుస్పంజిలి తదితరులు పాల్గొన్నారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# ఇండోనేషియా పర్యటనకు ఏఐటియూసీ నేత పానుగంటి పర్వతాలు

**శంషాబాద్ విమానాశ్రయంలో పర్వతాలు కు వీడ్కోలు పలికిన సీపీఐ నేతలు**



రాజేంద్రనగర్, నవంబర్ 29(నగరనిజం ప్రతినిధి):ఏఐటీయూసీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పానుగంటి పర్వతాలు ఇండోనేషియా పర్యటనకు బయలుదేరారు. శుక్రవారం నాడు శంషాబాద్ విమానాశ్రయం నుండి ఇండోనేషియా, బ్యాంకాక్ పర్యటనకు బయలుదేరిన పర్వతాలుకు ఏఐటీయూసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సామిడి శేఖర్ రెడ్డి, శంషాబాద్ మండల కార్యదర్శి నర్రాగిరి, ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యుడు అన్నపు ప్రభు, సక్రు నాయక్ ఘనంగా వేడుకలు పలికారు. పాలుగంటి పర్వతాలు వారం రోజులపాటు బ్యాంకాక్ తో పాటు ఇండోనేషియాలో పర్యటించనున్నారు.

# 20 ఎకరాలలో జవహర్‌నగర్‌కు ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరు





జవహర్ నగర్ నగర నిజం న్యూస్ నవంబర్ 30 మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ కు కేటాయించిన ఇంటిగ్రేటెడ్ స్కూల్ జవహర్ నగర్ మున్సిపల్ పరిధిలో మంజూరు చేయడం చాలా సంతోషకరమైన విషయం.మేయర్ శాంతి కోటేష్ గౌడ్ఈ సందర్భంగా ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది..ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు హరివర్ధన్ రెడ్డి. మాజీ శాసనసభ్యులు సుధీర్ రెడ్డి మేడ్చల్ ఇంచార్జ్ తోటకూర వజ్రష్ యాదవ్ జవహర్ నగర్ అధ్యక్షులు మల్లె పూల.శ్రీకాంత్ యాదవ్ కార్పొరేటర్లు రాజ్ కుమార్ . శారద మనోధర్ రెడ్డి. పల్లపు రవి కుతాడి సాయి. కుతాడు శ్రీకాంత్. ప్రేమల శ్రీనివాస్. గొడుగు వేణు .జమాల్పూర్ నవీన్. కృష్ణ గౌడ్. లావణ్య సతీష్ గౌడ్. వెంకటేష్ గౌడ్.కోఆప్షన్ శ్వేతా ముఖేష్. సీనియర్ నాయకులు శంకర్ గౌడ్ సదానందం యువజన కాంగ్రెస్ నాయకులు మహిళా నాయకురాలు అధ్యక్షులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.అనంతరం మంజూరు చేసిన సర్వే నెంబర్ 706 లో ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది.

# తూ తూ మంత్రంగా పౌర హక్కుల దినోత్సవాని నిర్వహిస్తున్నా అధికారులు

**ఆగ్రహం వ్యక్తం చేస్తున్నా దళిత సంఘాల నాయకులు.**

**పౌర హక్కుల దినానికి మండల ఉన్నత స్థాయి అధికారులు డుమ్మా**



(హావేళ్ళి ఘణపూర్ మండలం// మెదక్ నగర నిజం ప్రతినిధి) నవంబర్ 30. మెదక్ జిల్లాలో ప్రభుత్వ అధికారులచే నిర్వహిస్తున్నటువంటి సివిల్ రైట్స్ డే కార్యక్రమంలో మండల అధికారుల నిర్లక్ష్యం జిల్లా యంత్రాంగం స్పందించాలి. లేదంటే దళిత సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం చేపడతాం. భారత రాజ్యాంగంలోని హక్కులు ప్రజలందరికీ తెలియజేయాల్సిన బాధ్యత ఎంతైనా ఉంది. మండలంలో ఉన్న ఎమ్మార్వో, ఆర్ ఐ, ఎంపీడీవో, ఎంపీ ఓ, పంచాయతీ కార్యదర్శి, ఎస్సై, సీనియర్ కానిస్టేబుల్, మండల వైద్యాధికారిని, డాక్టర్,మరియు మెడికల్ ఆఫీసర్, ఆశా వర్కర్, అంగన్వాడీ టీచర్, సాంఘిక సంక్షేమ హాస్టల్స్ వార్డెన్, గ్రామ ప్రజలు మరియు ప్రెస్ మిత్రులు విరి సమక్షంలో ఎస్సీ ఎస్టీ ప్రజలకు హక్కుల కోసం భూ సమస్యలు వివక్ష ఇలా పలు అంశాల పైన చర్చించాలి. అదేవిధంగా ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమ పథకాలు ఏ విధంగా ఉపయోగించుకోవాలో వారికి అవగాహన కల్పించాల్సిన బాధ్యత ఈ అధికారుల పైన ఉంటుంది. అంతేకానీ ఒకరిద్దరు వచ్చి తూతు మంత్రంగా పౌర హక్కుల దినాన్ని నిర్వహించడం సరి అయినది కాదు. అన్ని వర్గాల ప్రజలకు ఎస్సీ ఎస్టీలపై ఉన్నటువంటి వివక్ష తొలగించడం కోసమే ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలి. ఈ విషయంపై దళిత ప్రజా సంఘాల నాయకులు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# చిమ్ముల గోవర్ధన్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం 2 లక్షల రూపాయలు విరాళం అందజేత

**చిమ్ముల వారి ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో ఘనంగా మహా చందనం కార్యక్రమం**

**రెండు లక్షల విరాళం దేవాలయ కమిటీకి అందజేత సిజిఆర్ ట్రస్ట్**



పటాన్చెరు నియోజకవర్గం నవంబర్ 30 నగర నిజం ( ప్రతినిధి సాయిరాం )చిమ్ముల వారి ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో ఘనంగా మహా చందనం కార్యక్రమంపటాన్చెరు నియోజకవర్గంలోని గుమ్మడిదల మండల కేంద్రంలో ఇటీవలే నూతనంగా నిర్మించిన హనుమంతుడి దేవాలయంలో శనివారం మాజీ సర్పంచ్ లలిత నరసింహారెడ్డి ఆధ్వర్యంలో మహా చందనం ప్రత్యేక పూజా కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో ఘనంగా అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారి కుమారుడు సీజీఆర్ ట్రస్ట్ అధినేత బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి గతంలో ఇచ్చిన హామీ మేరకు రెండు లక్షల రూపాయల విరాళాన్ని గ్రామ పెద్దల సమక్షంలో దేవాలయ కమిటీ అధ్యక్షులు పడమటి లక్ష్మారెడ్డి కమిటీ సభ్యులకు అందజేశారు. అనంతరం వారిని కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయ ప్రాంగణం రామనామస్మరణతో మారు మోగింది. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి కుమార్ గౌడ్ కార్యదర్శి దేవేందర్ రెడ్డి కోశాధికారి భాస్కర్ రెడ్డి మంద బలరాంరెడ్డి మల్లారెడ్డి బాలకృష్ణారెడ్డి సత్యనారాయణ రమణారెడ్డి శ్రీనివాస్ రెడ్డి వెంకట్ రామ్ రెడ్డి మహిపాల్ రెడ్డి వాసుదేవ రెడ్డి సూర్యనారాయణ జైపాల్ రెడ్డి ఆంజనేయులు యాదవ్ సుధాకర్ రెడ్డి రవీందర్ రెడ్డి మహేష్ గౌడ్ రాము చాకలి లక్ష్మయ్య ఆంజనేయులు బీరప్ప భూషణం గౌడ్ సప్పటి భాస్కర్ సత్యనారాయణ చారి బాలరాజ్ రాములు దేవాలయ కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు భక్తులు పాల్గొన్నారు

# బొల్లారం మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో పాల్గొన్న ఎంపీ రఘునందన్ రావు

**ఎంపీ రఘునందన్ రావుని ఘనంగా సన్మానించిన బొల్లారం బీజేపీ కమిటీ సభ్యులు**



పటాన్చెరు నియోజకవర్గం నవంబర్ 30 నగర నిజం ( ప్రతినిధి సాయిరాం )బొల్లారం మున్సిపల్ కౌన్సిల్ సమావేశానికి మెదక్ పార్లమెంటు సభ్యుడు రఘునందన్ రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మెదక్ ఎంపీ రఘునందన్ రావుని బొల్లారం మున్సిపల్ బీజేపీ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. అనంతరం జరిగిన సమావేశంలో అభివృద్ధి పనులకు సంబంధించిన అంశాలను సభ్యులు ప్రస్తావించారు. వాటిలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని సభ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ... కేంద్రం నుంచి అందుతున్న నిధులపై ఆరా తీశారు. ప్రభుత్వ పథకాలను ప్రజల వద్దకు చేర్చేలా ప్రజా ప్రతినిధులు కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ బీజేపీ కమిటీ సభ్యులు కౌన్సిలర్లు మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

# డాక్టర్,బి.ఆర్.అంబేద్కర్ విగ్రహాన్ని తొలగిస్తే ఊరుకునేది లేదు

**ఎమ్మార్పీఎస్ మెదక్ జిల్లా కార్యనిర్వహక అధ్యక్షులు అస్తగళ్ల బాలరాజు మాదిగ.**



(హావేళ్ళి ఘణపూర్ మండలం// మెదక్ నగర నిజం ప్రతినిధి) నవంబర్ 30 మెదక్ జిల్లా మెదక్ మండలం పాతూరు గ్రామంలో మహనీయుడు డాక్టర్,బి.ఆర్.అంబేద్కర్ విగ్రహాన్ని రోడ్డు వెడల్పులో భాగంగా గుట్టురట్టుగా ఉద్దేశంగా వివక్షతతో తొలగిస్తే మాత్రం తీవ్రస్థాయిలో దళిత సంఘాల ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఉద్యమాల ఉధృత పరిణామాలు ఎదుర్కోవాల్సివస్తది.అని డిమాండ్ చేశారు.జిల్లా యంత్రాంగం బాధ్యతహితంగా వ్యవహరించాలని విగ్రహ భద్రత బాధ్యత పరంగా ఎమ్మార్పీఎస్ హెచ్చరించడం జరిగింది. అనధికారికంగా విగ్రహం పట్ల అధికారులు ఇతర దళిత వ్యతిరేకులు వివక్ష కారణాంక తొలగింపు చర్యలు చేపడితే పాతూరు గ్రామ లో అంబేద్కర్ వాదులు మాదిగ మాల కులస్తులు యువత మేలుకొని విగ్రహాన్ని కాపాడాల్సిన బలమైన ప్రదర్శనలో తెగింపు ధైర్య సాసాలు లేకుంటే దళితుల ఐక్యమత్యం శూన్యమే అని ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యనిర్వాక అధ్యక్షులు బాలరాజ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్సేటి రవి ప్రభాకర్ నాయకులు హెచ్చరించారు.ఆత్మగౌరహాణి విఛ్చిన్నం చేసే అగ్రకులాలను కుట్ర దారులను ఎదుర్కోక తప్పదు అప్పుడే విగ్రహానికి మనం కాపాడుకోగలుగుతాము. ఐకమత్యమే మన ముందున్న ప్రాధాన్యమని అంబేద్కర్ సంఘ నాయకులతో డాక్టర్,బి.ఆర్.అంబేద్కర్ విగ్రహాన్ని తొలగిస్తున్న ప్రదేశాన్ని శనివారం నాడు నాయకులు సందర్శించారు. విగ్రహం రోడ్డుకు ఇతర ప్రభుత్వ అవసరాల కొరకు అడ్డుగా లేదన్నారు. కావున తొలగింపు చర్యలు పోలీసులు ఆర్ అండ్ బి ఇతర రోడ్డు కాంట్రాక్టు సిబ్బంది ముందస్తు తొలగింపు చర్య ఉపసంభరించుకోవాలని డిమాండ్ చేశారు. లేకుంటే ఇతర సంఘాలు ప్రభావితం అయ్యే ఉద్యమాలకు దారి తీసే ముందు ముందు జరగబోయే ప్రమాదం ఉందన్నారు. ఎక్కడ ఉన్న విగ్రహం అక్కడే ఉండాలని ఎవరికి ఏ ఇబ్బంది లేదని మెదక్ మండల ఎమ్మార్పీఎస్ నాయకులు సురేష్ బాలరాజ్ వెంకటి సురేందర్ నర్సింలు నాగరాజ్ తీర్మానం చేశారు.

# రైతు పండుగ సభకు మక్తల్,పేట రైతుల ప్రభంజనం

**వేలాది సంఖ్యలో తరలిన రైతన్నలు**

**వాహనాలను జెండా ఊపి ప్రారంభించిన ఎమ్మెల్యేలు,డాక్టర్ వాకిటి శ్రీహరి, డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి**



నారాయణపేట,నవంబర్ 30,( నగర నిజం):తెలంగాణ రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటై ఎడాది పూర్తికావస్తున్న సందర్భంలో పాలమూరు జిల్లా కేంద్రంలో రైతు పండుగ సభకు పెద్ద ఎత్తున మక్తల్ నియోజవర్గం నుంచి రైతన్నలు తరలివెల్లగా నియోజవర్గ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుంచి వాహనాలను ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి జెండా ఊపి ప్రారంభించారు. నారాయణపేట నియోజకవర్గ కేంద్రంలో రైతు యాత్రను కేటాయి ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పరిణికా రెడ్డి ఆధ్వర్యంలో జెండా ఊపి బస్సును ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయ్యి కేవలం ఒక్క ఏడాదిలోనే రైతుల సంక్షేమం కోసం 54 వేల 280 కోట్లు ఖర్చు చేసిందని తెలిపారు ఇందులో రెండు లక్షల రుణమాఫీ కింద దాదాపు 22 లక్షల మందికి పైగా రైతులకు 18 వేల కోట్లు వారి ఖాతాలో జమ చేసామని అన్నారు. దీంతోపాటు ఉచిత విద్యుత్ పెట్టుబడి సాయం రైతు బీమా, పంట నష్టం కింద ఎకరానికి 10000 ఆర్థిక సాయం సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం ఇతర వ్యవసాయ సబ్సిడీల రూపంలో కేవలం ఏడాదిలోనే 54,000 కోట్లకు పైగా ఖర్చు చేశామని ఇంత భారీ స్థాయిలో గతంలో ఏ ప్రభుత్వము ఖర్చు చేయలేదని అన్నారు రైతన్నల సంక్షేమం కోసమే కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని చెప్పారు, రైతు పండుగ సభకు తరలిన వారిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు రైతన్నలు తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు సూర్య మోహన్ రెడ్డి, బెలగొంది వీరన్న,మరికల్ పట్టణ అధ్యక్షుడు హరీష్ కుమార్, మరికల్ పట్టణ మత్స్య కార్మిక సంఘం ఉపాధ్యక్షులు జంగిడి శ్రీనివాసులు,రామకృష్ణారెడ్డి, రామకృష్ణ, రాఘవేంద్ర చిన్నయ్య,గోవర్ధన్,ట్రైసన్ రాఘవేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

# తాండూరు ఆర్టీసీ ఉద్యోగుల వనభోజన మహోత్సవం

**తాండూర్ డిపోని నాలుగో స్థానంలో నిలుపుదాం**

**సమయపాలన పాటించి, ప్రయాణికులకు మెరుగైన సేవలను అందించాలి**

**తాండూర్ డిపో మేనేజర్ సురేష్ కుమార్**







నగర నిజం తాండూర్ ప్రతినిధి నవంబర్ 30::టిజిఆర్టీసి ఎండి ఆదేశాలతో వికారాబాద్ జిల్లాతాండూర్ డిపో మేనేజర్ సురేష్ కుమార్ ఆధ్వర్యంలో.. ఆర్టీసీ ఉద్యోగులు వన భోజన మహోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా డిపో మేనేజర్ మాట్లాడుతూ..ఆర్టీసీ ఉద్యోగులు వారి విధి నిర్వహణలో భాగంగా తీరిక లేకుండా కష్టపడుతున్నారని.. ఉపశమనం కలిగించేందుకు గానూ వన భోజన మహోత్సవ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. మరొకవైపు..డ్రైవర్, కండక్టర్ పబ్లిక్ రిలేషన్ని ఏర్పాటు చేయడం ద్వారా ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు.అదేవిధంగా ఆర్టీసీ సిబ్బంది తప్పకుండా సమయపాలన పాటించి, ప్రయాణికులకు మెరుగైన సేవలను అందించాలని సూచించారు.కలిసికట్టుగా పనిచేసి ప్రగతిని సాధిద్దామని , అదేవిధంగా తాండూర్ డిపోని నాలుగో స్థానంలో నిలుపుదామని స్పష్టం చేశారు.అంతకు ముందు ముగ్గుల పోటీలు తదితర పోటీలలో గెలుపొందిన వారికి డిపో మేనేజర్, సిబ్బంది చేతుల మీదుగా బహుమతులను ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ తో పాటు ఆర్టీసీ సిబ్బంది, రాకేష్, కీర్తి, వెల్ఫేర్ మెంబెర్స్ అరుణ,టి ఆర్ రెడ్డి, కే సి కే రెడ్డి, యస్వంత్ రెడ్డి, బసంత్ రెడ్డి, బస్వరాజ్, బాలరాజ్, మోదిన్, వేణు, అజార్, సుజాత, రైసా, ఇర్ఫాన్, శ్రీకాంత్, మహేష్, యాదమ్మ, కావేరి, రేణుక, సిద్దు, సురేష్, మేనకా, డ్రైవర్లు, కండక్టర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# చలో పాలమూరు రైతు పండుగ బహిరంగ సభ



నారాయణపేట, నవంబర్ 30, (నగర నిజం):చలో పాలమూరు రైతు పండుగ బహిరంగ సభకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి గారు వస్తున్న సందర్భంగా నారాయణపేట శాసనసభ్యురాలు చిట్టెం పర్ణిక రెడ్డి,,కుంభం శివకుమార్ రెడ్డి గారి ఆదేశాల మేరకు జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సూర్య మోహన్ రెడ్డి గారి ఆధ్వర్యంలో మరికల్ పట్టణం 13,14 వార్డ్ నుండి చలో పాలమూరు బహిరంగ సభకు బయలుదేరడం జరిగింది.

# ఏక్లాస్ పురం గ్రామంలో మధ్యాహ్న భోజనం పరిశీలన



**మరికల్ మండలంఎంపీడీవో గోపాల్**

నారాయణపేట జిల్లా మరికల్ మండల పరిధిలోని ఏ క్లాస్ పూర్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని మరికల్ మండల ఎంపీడీవో గోపాల్ ఆధ్వర్యంలో పరిశీలించారు. పాఠశాలలో గల మధ్యాహ్న భోజనం సంబంధించిన బియ్యాన్ని పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని ఎంపీడీవో గోపాల్ ఉపాధ్యాయులను అధికారులను కోరారు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

# పదవ తరగతి విద్యార్థినిలకు రానున్న ఇంటర్మీడియట్ కోసం ఎన్టీఆర్ విద్యా సంస్థల ద్వారా స్కాలర్షిప్ అందించేందుకు పరీక్షలు



మొయినాబాద్,30(నగర నిజం):తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో చదువుతున్న పదవ తరగతి విద్యార్థినిలకు రానున్న ఇంటర్మీడియట్ కోసం ఎన్టీఆర్ విద్యా సంస్థల ద్వారా స్కాలర్షిప్ అందించేందుకు పరీక్షలు నిర్వహిస్తున్నట్లు ఎన్టిఆర్ విద్యా సంస్థల డీన్ రామారావు అన్నారు. శనివారం ఈ సందర్భంగా విద్యా సంస్థలో ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మాదిరిగానే తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోని వివిధ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థినిలు ఈ నెల 8వ తేదీన ఇంటర్వ్యూ పరీక్ష స్కాలర్షిప్ కోసం నిర్వహిస్తున్నామన్నారు. పదవ తరగతి చదువుతున్న విద్యార్థినిలు ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం, రెండవ సంవత్సరం కోసం ప్రతి నెల వారికి స్కాలర్షిప్ రూపంలో ఆర్థిక సహాయం అందించనున్నట్లు తెలిపారు. ఈ పరీక్షల్లో పాల్గొనే విద్యార్థినిల్లో మొదటి 10 ర్యాంకు విద్యార్థినిలను గుర్తించి రెండు సంవత్సరాలకు గాను ప్రతి నెల 5 వేల రూపాయలు, అదే విధంగా 2వ ర్యాంకు సాధించిన 15 మందిని గుర్తించి ప్రతి నెలకు 3 వేల రూపాయల చొప్పున ఆర్థికసహాయం అందించడం జరుగుతుందని సూచించారు. ఈ నెల 8న రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలం హిమాయత్నగర్ సమీపంలోని గండిపేట ఎన్టిఆర్ కుటీరంలో రాత పరీక్ష ఉంటుందని 10వ తరగతి చదువుతున్న విద్యార్థినిలు ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# రైతు పండుగకు భారీగా తరలివెళ్లిన రైతులు కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా ఫిషర్మెన్ చైర్మన్ నారాయణపురం మహేందర్ ముదిరాజ్



మొయినాబాద్,30(నగర నిజం):తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారా రైతులకు ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి ఎంతో కృషి చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా ఫిషర్మెన్ చైర్మన్ నారాయణపురం మహేందరముదిరాజ్ పేర్కొన్నారు. శనివారం ఛలో మహబూబ్నగర్ రైతు పండుగ ప్రజావేదికకు బాకారం గ్రామం నుంచి దాదాపు 200 మందికి పైగా రైతులు భారీగా తరలివెళ్లారు. అదే విధంగా వివిధ గ్రామాల నుంచి రైతులు రైతు అధికారుల సమక్షంలో తరలివెళ్లారు. బాకారం గ్రామంలో మండల వ్యవసాయ అధికారీ అనురాధారెడ్డి, మహేందర ముదిరాజు రైతులు బయలుదేరే బస్సుకు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మహేందరముదిరాజ్ మాట్లాడుతూ రైతుల రుణమాఫీ వేదికగా నిర్వహించిన మహబూబ్నగర్ బూత్పూర్ మండల్ అమిస్తాపూర్లో జరిగిన రైతు పండుగ రాష్ట్ర రైతులకు ఎనలేని ఉత్సాహాన్ని నింపుతుందన్నారు. రైతుకు పెట్టుబడి సహాయం, వ్యవసాయానికి ఉచిత విద్యుత్, దాన్యం కొనుగోలు, వరద వల్ల పంటల నష్టానికి ఆర్థిక సహాయం ఎన్నో విధాలుగా రైతులకు సంబంధించిన అన్ని ప్రభుత్వం అమలు చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల రైతు కిసాన్ అధ్యక్షులు వెంకట్రెడ్డి, చిన్నమంగళారం రాములు, మంగల్ శంకరయ్య, జి.పాపిరెడ్డి, సునీల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వర్క్షాప్లలో ఉన్నత విద్యాను అభ్యసిస్తున్న విద్యార్థులు పాల్గొంటే విద్యతో పాటు విజ్ఞానాన్ని పెంపొందించుకుంటారు న్యూ ఢిల్లీ ఎన్ఐటీ రిసోర్స్ ఆచార్యులు డాక్టర్ ఒబ్బు చంద్రశేఖర్



మొయినాబాద్,30(నగర నిజం):వర్క్షాప్లలో ఉన్నత విద్యాను అభ్యసిస్తున్న విద్యార్థులు పాల్గొంటే విద్యతో పాటు విజ్ఞానాన్ని పెంపొందించుకుంటారని న్యూ ఢిల్లీ ఎన్ఐటీ రిసోర్స్ ఆచార్యులు డాక్టర్ ఒబ్బు చంద్రశేఖర్, హైదరాబాద్ సీబీఐటీ డాక్టర్ ఎం. బాలసుబ్బారెడ్డి మైలవరంలు పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని అమ్డాపూర్ చౌరస్తాలో గల జోగినపల్లి బీఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో త్రిబుల్ ఈఈసీఈ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో హ్యాండ్స్ అండ్ వర్క్షాప్ స్మార్ట్ డివైసెస్ మీద జాతీయ స్థాయి వర్క్షాప్ను రెండు రోజుల పాటు నిర్వహిస్తున్నారు. మొదటి రోజు శనివారం కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా పలువురు వక్తలు రిసోర్స్ ఆచార్యులు ఒబ్బు చంద్రశేఖర్, సిబీఐటీ డాక్టర్ ఎం. బాలసుబ్బారెడ్డి మైలవరం, వరంగల్ యూనివర్సిటీ డాక్టర్ పంగడాయలు పాల్గొని జ్యోతి ప్రజ్వాలన చేసి ప్రారంభించారు. వారు మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత విద్యతో పాటు వర్క్షాప్లు ఎంతో విజ్ఞానాన్ని పెంపొందిస్తాయన్నారు. ఐ త్రిబుల్ సభ్యత్వాన్ని విద్యార్థులంతా తీసుకోవాలని సూచించారు. పేపర్ రైటింగ్, పబ్లికేషన్, వర్క్షాపుల్లో జరుగుతున్న విషయాలు తెలుసుకోవాలని తెలిపారు. జాతీయ స్థాయిలో వివిధ కళాశాలల నుంచి దాదాపు 250 మంది విద్యార్థులు వర్క్షాప్లో పాల్గొనడం వారిని అభినందించారు. వర్క్షాప్లు ఉన్నత విద్యలో మంచి నాణ్యతను, విజ్ఞానాన్ని పెంపొందిస్తాయని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కేజీఆర్ సెట్ విజయభాస్కర్రెడ్డి, సంధ్యాఅరుణ్జ్, కళాశాల ప్రిన్సిపల్ వెంకటరమణారెడ్డి, ఈసీఈ హెచ్వ్డీ డాక్టర్ అబ్దుల్ రహీం, త్రిబుల్ హెచ్వడీ డాక్టర్ రామిరెడ్డి, వైస్ ప్రెన్సిపల్ అరుణ్ మూర్తి, నవీన్, రాజయ్య, కోఆర్డినేటర్ పి.వై.రమేష్, గోపాల్, శ్రీనివాసరావు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగ విరమణోత్సవ అభినందన సభ

**గజ్వేల్ -ప్రజ్ఞాపూర్ పదవి విరమణ: ఏ డి సి శంకర్, డ్రైవర్లు :ఎస్ ప్రవీణ్ కుమార్, టి రామయ్య**



గజ్వేల్ ప్రజ్ఞాపూర్ , నవంబర్, 3 0,(నగర నిజం):గజ్వేల్–ప్రజ్ఞాపూర్ ఆర్టీసీ డిపోలో పదవి విరమణ పొందిన ఎడిసి బి.శంకర్, డ్రైవర్లు టి.రామయ్య, ఎస్ ప్రవీణ్ కుమార్ పదవి విరమణ కాలం పూర్తి చేసుకొని ఈరోజు డిపో మేనేజర్ పావన్ చేతుల మీదుగా వారి దంపతులకు శాలువాతో సత్కరించి చిరు సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 25 సంవత్సరాలుగా డ్రైవర్ ఉద్యోగం చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. పదవి విరమణ పొందడం ఏ ఉద్యోగికీ అయిన సహజమని ఏ పదవికైనా విరమణ ఉంటుందని అన్నారు. ప్రతి ఒక్కరూ చేసే పని నాణ్యతతో కూడుకొని ఉండాలని అప్పుడే ఆ పదవికి ఉత్తీర్ణతో పాటు గుర్తింపు ఉంటుందని తెలిపారు. డ్రైవర్ వర్క్ అంటే సమాజంలో ఎక్కడ పోయిన గుర్తింపుతో కూడుకున్నది పని అని అన్నారు. ఇన్ని సంవత్సరాలుగా ఉద్యోగ బాధ్యతలు నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. వారి కుటుంబ సభ్యులు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో, ఉండాలని దేవుని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో వారి యొక్క కుటుంబ సభ్యులు, ఎ డి సి శంకర్ శోభారాణి, వారి కుమారులు సాయికుమార్ శ్రావణి, దేవేందర్ లావణ్య, కూతురు శైలజ కోటేశ్వరరావు, మనవరాల్లో లౌక్య శ్రీ,పర్ణిక, మనవాళ్లు నౌతిక్,గీతాన్స్, ఎస్ ప్రవీణ్ కుమార్ మంజుల, వారి కూతుర్లు ప్రియాంక దీపిక ప్రవళిక, అల్లుడు విశ్వనాథ్ , మనమరాలు, మధుర, టి రామయ్య అమృత, కూతురు మంజుల, కుమారులు అరుణ్ కుమార్, గణేష్, పాల్గొని వారి కుటుంబ సమేతంగా సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ జి పావన్,అసిస్టెంట్ మేనేజర్ బాబు నాయక్, సూపర్ ఇండెంట్ పాల్, ఆర్టీసీ డ్రైవర్లు, కండక్టర్లు, వారి కుటుంబ సభ్యులు , తదితరులు పాల్గొన్నారు.

# సిద్దిపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ సమీక్ష సమావేశం

**సిద్దిపేట జిల్లాలో త్వరలో కబడ్డీ ఇండోర్ స్టేడియం - ఎన్ సీ సంతోష్**



తెలంగాణ రాష్ట్రంలోనే సిద్దిపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ పనితీరు బాగుందని తెలంగాణ రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు కాసాని వీరేష్ అన్నారు శనివారం సిద్దిపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్ సీ సంతోష్ గుప్తా ఆధ్వర్యంలో సిద్దిపేట జిల్లా గౌరారం లో నిర్వహించిన జిల్లా సమీక్ష సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన కాసాని వీరేష్ మాట్లాడుతూ సిద్దిపేట జిల్లా నుండి అతి చిన్న వయసులోనే జిల్లా నుండీ తెలంగాణ రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీగా ఏకగ్రీవంగా ఎన్నికైన శివకుమార్ ను రాష్ట్ర అధ్యక్షులు కాసాని వీరేష్ అభినందించారు సిద్దిపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్ సీ సంతోష్ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీల నిర్వహణ అద్భుతమని ఎన్ సి సంతోష్ ను అభినందించారు .సిద్దిపేట జిల్లా హైదరాబాద్ తర్వాత ఏ కార్యక్రమమైనా విజయవంతం చేయడానికి అనుకూలమైన ప్రాంతమని అన్నారు. రాష్ట్రంలోనే మొట్టమొదటిసారిగా క్రీడాకారులకు శాశ్వతంగా కబడ్డీ క్రీడా మైదానంతో పాటు ఇండోర్ స్టేడియం కూడా నిర్మిస్తామని అన్నారు,ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ గౌరవ సలహాదారులు చిన్ని కృష్ణ, కోశాధికారి సత్యం, ఉపాధ్యక్షులు,ప్రేమ్ నారాయణ, జాయింట్ సెక్రటరీ మహేష్,జిల్లా కార్యవర్గ సభ్యులు స్వామి, బాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబాన్ని పరామర్శించిన సిద్దిపేట జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు కొమ్ము విజయకుమార్



కొండపాక మండలం , నవంబర్,30,(నగరనిజం): మండల కేంద్రంలో నిరుపేద దళిత కుటుంబానికి చెందిన జాలిగామ మల్లయ్య మరణించడం చాలా బాధాకరం అని కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు కొమ్ము విజయ్ కుమార్ అన్నారు. మృతుని కుటుంబాన్ని పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం పాడే మోసి అంత్య క్రియల్లో పాల్గొనడం జరిగింది. అనంతరం తన సోదరుడు కొమ్ము మల్లేష్ సహకారంతో చావు ఖర్చులు (13000) పదమూడు వేల రూపయాలు నగదు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పేదలకు అండగా ఉంటుందని విజయ్ కుమార్ అన్నారు

# ప్రజాపాలన ప్రజా విజయోత్సవాలు- 2024

**రైతు పండుగ,రైతు మహ సభ**
**మహబూబ్ నగర్ జిల్లా ఆమిస్తాపూర్**



గజ్వేల్ ప్రజ్ఞాపూర్ , నవంబర్,30,(నగర నిజం): నందు రైతు పండుగ – రైతు సదస్సు,కార్యక్రమానికి గజ్వేల్ మండలం లోని వివిధ గ్రామాల నుండి 50 మంది రైతులు ఉదయం 9 గంటలకు గజ్వేల్ ఐఓసి కార్యాలయం నుండి కేటాయించిన ఆర్టీసి బస్సులో బయలు దేరి వేల్లడం జరిగినది. ఇందులో భాగంగ గౌరవనీయ ముఖ్య మంత్రి, శ్రీ రేవంత్ రేడ్డి సన్న వడ్ల కు, రూ. 500 బోనస్ గురించి, రైతు రుణ మాఫీ మరియు ఇతర రైతు సంక్షేమ పథకాల పై రైతూలను ఉద్దేశించి ప్రసంగించనైనది. ఇట్టి ప్రత్యక్ష ప్రసారం మన గజ్వేల్ రైతువేదికలో వీడియో కాన్ఫరేన్స్ ద్వార సాయంత్రం 4గంటలకు ఈరోజు వీక్షించడానికి అన్ని ఎర్పాట్లు చేయనైనది, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి, శ్రీమతి రాధిక గజ్వేల్ రైతు వేధిక నుండి హాజరైనారు మన మండల రైతులు గజ్వేల్ రైతువేధికలో హాజరై ముఖ్యమంత్రి ప్రసంగాన్ని వీక్షించినారు.ఈ కార్యక్రమంలో, గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్,మరియు ఏఎంసి డైరెక్టర్లు నర్సింహ రేడ్డి, కరుణాకర్ రేడ్డి, యాదయ్య, గజ్వేల్ ఎడిఎ బాబు నాయక్ ,ఎడిఎ దుబ్బాక మల్లయ్య, ఎఓ నాగరాజు మరియు ఎఈఓ లు,రైతులు ,హాజరవడం జరిగినది.

# పార్ట్ టైం అధ్యాపకులను ప్రభుత్వం ఆదుకోవాలి :టిజిఆప్ట



డా బీ ఆర్ అంబెడ్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయం నవంబర్ 30, (నగరనిజం) తెలంగాణ ఆల్ యూనివర్సిటీ పార్ట్ టైం లెక్చరర్ల అసోసియేషన్ (టిజిఆప్ట) సభ్యులు ఐటీ మరియు పరిశ్రమలు శాఖమంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబును డా బి ఆర్ అంబెడ్కర్ తెలంగాణ సచివాలయంలో కలిసి వినతిపత్రం అందజేసిన టిజిఆప్ట కార్యవర్గం. ఈ సందర్భంగా మంత్రికి పార్ట్ టైం లెక్చరర్ల సమస్యలు క్లుప్తంగా వివరించడం జరిగింది. రాష్ట్రంలో అన్ని యూనివర్సిటీలలో పనిచేస్తున్న 800 మంది పార్ట్ టైం లెక్చరర్ లకు కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో అమలుచేసి ఆర్థికంగా ఆదుకోవాలని కోరడం జరిగింది. మంత్రి స్పందిస్తూ.... ఈ విషయం ముఖ్యమంత్రి దృష్టిలో ఉందని, తాను ముఖ్యమంత్రితో మాట్లాడి మీ సమస్యకు పరిష్కారం చూపిస్తామని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీజీఆప్ట గౌరవ అధ్యక్షులు డా. కిరణ్ గౌడ్, రాష్ట్ర ప్రధానకార్యదర్శి డాక్టర్ ఎర్రం నాగేంద్రం, ఉపాధ్యక్షులు డా.మరపాల కుమారస్వామి, వర్కింగ్ ప్రెసిడెంట్ డా. శ్రీలక్ష్మిరెడ్డి, డా. అల్లం ఏడు కొండలు, డా. మహేష్ మోర్తాడ్, డా. రాగళ్ల గంగాధర్, డా. ఎస్ వెంకట్ , డా. కంచి రాజేష్, డా. మంచాల లింగ స్వామి, డా.శేఖర్, డా. ఎం. రాము, డా ఎస్ శంకర్, డా భిక్షపతి, డా శ్రీనివాస్, డా. యుగంధర్, డా. సుభాష్, డా ఎర్రోళ్ల లక్ష్మణ్, డా. శేఖర్ తదితరులు పాల్గొన్నారు

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాసరెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేసిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు



అక్బర్ పేట భూంపల్లి మండలం, నవంబర్ ,30,(నగర నిజం): అక్బర్ పేట భూంపల్లి మండలాన్ని పూర్తిస్థాయి మండలం గా ఏర్పడడానికి కృషిచేసిన దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డిని హైదరాబాద్ కొంపల్లి లోని వారి నివాసంలో కలిసిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకట స్వామి గౌడ్, బేగంపేట తాజా మాజీ సర్పంచ్ అనసూయ ప్రతాప్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాల్తే వెంకటేశం, గాంధారి నరేందర్ రెడ్డి, అనంతుల శ్రీనివాస్, తొగుట మండల అధ్యక్షుడు అక్కం స్వామి, మిద్దెల స్వామి, కడదూరి నరేందర్ రెడ్డి, శ్రీరామ్ నరేందర్, సాయి తేజ గౌడ్,మమ్ము గౌడ్, జీడిపల్లి రమేష్, తేజ,తదితరులు పాల్గొన్నారు.


# గణిత టాలెంట్ టెస్టులో జిల్లా స్థాయికి ఎంపికైన విద్యార్థినిలు

**విద్యార్థినీలను అభినందించిన ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయ బృందం**

**జిల్లా స్థాయికి ఎంపిక కావడం హర్షనీయం**

**పాఠశాల ప్రధానోపాధ్యాయులు హన్మంత్ రెడ్డి**






వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 30 నగర నిజం : జిల్లాస్థాయిలో నిర్వహించే గణిత టాలెంట్ టెస్ట్ కు ఎంపికైన వి.అక్షర, సారా బేగం అనే విద్యార్థినీలను అభినందించిన జెడ్ పి హెచ్ ఎస్ చంగముల్ పాఠశాల ఉపాధ్యాయ బృందం.శుక్రవారం నాడు పూడూరు మండలంలో నిర్వహించిన గణిత టాలెంట్ టెస్టులో జడ్.పి.హెచ్.ఎస్ చంగోముల్ పాఠశాల విద్యార్థినిలు వి.అక్షర ప్రథమ స్థానం, మరియు సారా బేగం ద్వితీయ స్థానంలో నిలిచి జిల్లా స్థాయికి ఎంపికయ్యారు. జిల్లా స్థాయికి ఎంపికైన విద్యార్థినిలకు పాఠశాల ఉపాధ్యాయ బృందం అభినందనలు తెలియజేశారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ మండల స్థాయిలో నిర్వహించిన టాలెంట్ టెస్ట్ లో విజయం సాధించిన విధంగానే జిల్లాస్థాయిలో సైతం విజయాన్ని సాధించాలని చదువుతున్న పాఠశాలకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఆయన కోరారు. జిల్లా స్థాయికి ఎంపిక అయ్యేవిధంగా విద్యార్థినిలకు సహకరించిన ఉపాధ్యాయులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. విద్యార్థులు జిల్లా స్థాయిలో కూడా విజయం సాధించే విధంగా ఉపాధ్యాయులు సహకరించాలని కోరారు.గణిత ఉపాధ్యాయులు బి.హరికృష్ణ అక్షర మరియు సారాబేగంను జిల్లాస్థాయిలో ఎంపికయ్య విధంగా సహాయ సహకారాన్ని అందిస్తానని ఆయన అన్నారు. జిల్లా స్థాయికి ఎంపికైన విద్యార్థినిలను పాఠశాల బృందం అభినందించారు.

# బాధిత కుటుంబానికి రెండు లక్షల 50 వేల ఎల్ఓసి అందజేసిన కార్యక్రమం

**దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి**



అక్బర్ పేట భూంపల్లి మండలం, నవంబర్ ,30,(నగర నిజం): రుద్రారం గ్రామానికి చెందిన బుచ్చగారి చంద్రశేఖర్ ఆపరేషన్ గురించి రెండు లక్షల 50 వేల రూపాయల ఎల్ఓసిని బాధితుని భార్య బుచ్చగారి మౌనికకి ఎల్ ఓ సి అందజేసిన దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి. ఈ కార్యక్రమంలో దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకట స్వామి గౌడ్, తాజా మాజీ సర్పంచ్ పోతారం అనసూయ ప్రతాప్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాల్తే వెంకటేశం, గాంధారి నరేందర్ రెడ్డి, తొగుట మండల అధ్యక్షుడు అక్కం స్వామి,మమ్ము గౌడ్, జీడిపల్లి రమేష్, తేజ రంగమయిన రాజు, బుచ్చగారి రాములు, జుట్టు నవీన్, రేపాక మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన ముహమ్మద్ తకీ ఖరాది



నారాయణపేట,నవంబర్ 30, (నగర నిజం ):నారాయణ్‌పేట్: బీఆర్ఎస్ నారాయణ్ పేట్ సీనియర్ నాయకుడు మహ్మద్ తకీ ఖరాడీ కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా మాజీ అధ్యక్షుడు నారాయణపేట శివకుమార్ రెడ్డి పార్టీ ఖాండవ ధరించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అమీరుద్దీన్ అడ్వకేట్ కౌన్సిలర్ మహ్మద్ నవాజ్ మూసా, కౌన్సెలర్ మహమ్మద్ సలీం, మైనార్టీ సెల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చంద్రకాంత్, మెహమూద్ ఖురేషి, నారాయణ్ పీట్, సర్ఫరాజ్ హుస్సేన్, మహమ్మద్ అజీమ్ మార్కి, మహమ్మద్ ఘోస్ అన్‌పూర్, అబ్దుల్ రవూఫ్ మార్కి, మహ్మద్ నిజాముద్దీన్, హసనుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన ప్రజా విజయోత్సవాలు- 2024

**రైతు పండుగ,రైతు మహ సభ**

**మహబూబ్ నగర్ జిల్లా ఆమిస్తాపూర్**



గజ్వేల్ ప్రజ్ఞాపూర్ , నవంబర్,30,(నగర నిజం): నందు రైతు పండుగ – రైతు సదస్సు,కార్యక్రమానికి గజ్వేల్ మండలం లోని వివిధ గ్రామాల నుండి 50 మంది రైతులు ఉదయం 9 గంటలకు గజ్వేల్ ఐఓసి కార్యాలయం నుండి కేటాయించిన ఆర్టీసి బస్సులో బయలు దేరి వెల్లడం జరిగినది. ఇందులో భాగంగ గౌరవనీయ ముఖ్య మంత్రి, శ్రీ రేవంత్ రేడ్డి సన్న వడ్ల కు, రూ. 500 బోనస్ గురించి, రైతు రుణ మాఫీ మరియు ఇతర రైతు సంక్షేమ పథకాల పై రైతూలను ఉద్దేశించి ప్రసంగించనైనది. ఇట్టి ప్రత్యక్ష ప్రసారం మన గజ్వేల్ రైతువేదికలో వీడియో కాన్ఫరేన్స్ ద్వార సాయంత్రం 4గంటలకు ఈరోజు వీక్షించడానికి అన్ని ఎర్పాట్లు చేయనైనది, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి, శ్రీమతి రాధిక గజ్వేల్ రైతు వేధిక నుండి హజరైనారు మన మండల రైతులు గజ్వేల్ రైతువేదికలో హజరై ముఖ్యమంత్రి ప్రసంగాన్ని వీక్షించినారు.ఈ కార్యక్రమంలో, గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్,మరియు ఏఎంసి డైరెక్టర్లు నర్సింహ రేడ్డి, కరుణాకర్ రేడ్డి, యాదయ్య, గజ్వేల్ ఎడిఏ బాబు నాయక్ ,ఎడిఏ దుబ్బాక మల్లయ్య, ఎఓ నాగరాజు మరియు ఎఈఓ లు,రైతులు ,హజరవడం జరిగినది.

# డాక్టరేట్ అందుకున్న బీజేపీ నేత మంచర్ల నరేందర్

**నరేందర్ కు డాక్టరేట్ ప్రధానం చేసిన ఏషియా ఇంటర్నేషనల్ కల్చర్ అకాడమీ**

**తమిళనాడు లోని హెూసూర్ లో డాక్టరేట్ అందుకున్న నరేందర్**





రాజేంద్రనగర్, నవంబర్ 30(నగరనిజం ప్రతినిధి):రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలానికి చెందిన భారతీయ జనతా పార్టీ సీనియర్ నేత మంచర్ల నరేందర్ ప్రతిష్ఠాత్మక డాక్టరేట్ అందుకున్నారు. రాజకీయ మరియు సామాజిక రంగంలో నరేందర్ ప్రతిభకు గాను ఏసియా ఇంటర్నేషనల్ కల్చర్ అకాడమీ 2024 ఈ మేరకు నరేందర్ కు డాక్టరేట్ ను ప్రధానం చేసింది. శనివారం నాడు తమిళనాడు లోని హెూసూర్ లో జరిగిన వేడుకలో ఈ మేరకు నరేందర్ కు డాక్టర్ రేట్ పట్టాను అందజేశారు. శంషాబాద్ మండలంలోని పోచెట్టిగూడ గ్రామానికి చెందిన నరేందర్ దళిత సామాజిక వర్గానికి చెందిన సీనియర్ నాయకుడు. భారతీయ జనతా పార్టీలో చురుకైన నేతగా ఎదిగిన నరేందర్.... ప్రస్తుతం బీజేపీ ఎస్సీ కార్పొరేషన్ సెల్ కన్వీనర్ గా వ్యవహరిస్తున్నారు. ఈ తరుణంలో ఏసియా ఇంటర్నేషనల్ కల్చర్ అకాడమీ నరేందర్ ను డాక్టరేట్ కు ఎంపిక చేసింది. ఈ మేరకు శనివారం నాడు తమిళనాడు లోని హెూసూర్ లో జరిగిన కార్యక్రమంలో నరేందర్ కు డాక్టరేట్ పట్టాను అందజేశారు ఆ సంస్థ ప్రతినిధులు.

**డాక్టరేట్ తో నాపై బాధ్యత పెరిగింది -మంచర్ల నరేందర్**

రాజకీయ, సామాజిక రంగంలో తన సేవలను గుర్తించి డాక్టరేట్ ప్రధానం చేసిన ఏసియా ఇంటర్నేషనల్ కల్చర్ అకాడమీకి మంచర్ల నరేందర్ కృతజ్ఞతలు తెలిపారు. డాక్టరేట్ తో తనపై మరింత గురుతర బాధ్యత పెరిగిందని ఆయన అభిప్రాయపడ్డారు.

# తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన పేట ఎమ్మెల్యే



నారాయణపేట,నవంబర్ 30, ( నగర నిజం ):నారాయణపేట నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ చిట్టెం పర్నికా రెడ్డి శనివారం మహబూబ్నగర్ జిల్లా కేంద్రానికి రైతు సదస్సు కార్యక్రమానికి హాజరైన ఏ రేవంత్ రెడ్డి కి శాల్వాతో ఘన సన్మానం నిర్వహించి అనంతరం పుష్పగుచ్చం అందజేసి స్వాగతం పలికారు. పేట ఎమ్మెల్యే వెంటా మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కరుడ గట్టిన కాంగ్రెస్ వాది మంకెన వాసుకి కాంగ్రెస్ ప్రభుత్వంలో న్యాయం జరిగేనా ...?

**నాలుగు దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీ ని నమ్ముకొని పనిచేస్తున్నారు**

**నాటి బిఆర్ఎస్ పార్టీ నాయకుల ఒత్తిళ్లకు ప్రలోభాలకు లొంగని మంకెన వాసు**

**నామినేటెడ్ పదవి దక్కేనా**





ఖమ్మం/నగర నిజం ప్రతినిది/ కాంగ్రెస్ వాసు గా ఖమ్మం జిల్లా రాజకీయాల్లో గత నాలుగు దశాబ్దాలుగా క్రమశిక్షణతో పని చేస్తున్న మంకెన శ్రీనివాస్ రావు కి నామినేటెడ్ పదవి దక్కాలని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఎదురు చూస్తున్నారు. బిఆర్ఎస్ అధికార పార్టీ అక్రమ కేసుల్లో ఇరికించిన భౌతిక దాడులకు పాల్పడిన కాంగ్రెస్ పార్టీ జెండా వదలని కరుడు గట్టిన కాంగ్రెస్ వాది మంకెన శ్రీనివాస్. ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గ కూసుమంచి మండలం ముత్యాలగూడెం గ్రామానికి చెందిన మంకెన శ్రీనివాస్ పాలేరు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు లో కీలక పాత్ర పోషించారు. నాటి సంభాని చంద్రశేఖర్ నుంచి నేటి పొంగులేటి శ్రీనివాసరెడ్డి గెలుపు లో మంకెన వాసు పాత్ర అత్యంత కీలకమైనది. మాజీ మంత్రులు సంభాని చంద్రశేఖర్ రాంరెడ్డి వెంకటరెడ్డి కందాళ ఉపేందర్ రెడ్డి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఎమ్మెల్యే ఎన్నికల్లో మంకెన వాసు కమిట్మెంట్ తో కాంగ్రెస్ విజయం కోసం కృషి చేశారు. అదే విధంగా పివి రంగయ్య నాయుడు నాదేండ్ల భాస్కరావు రేణుకా చౌదరి ప్రస్తుత ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి ఎంపి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయం కోసం మంకెన వాసు తనవంతుగా చిత్తశుద్ధితో పని చేశారు. ముత్యాల గూడెం గ్రామ సర్పంచ్ గా రాజకీయ ప్రస్థానం ప్రారంభించిన మంకెన వాసు పాలేరు నియోజకవర్గంలో ప్రత్యేక కాంగ్రెసు వాదిగా ముద్ర పడ్డారు. అప్పటి అధికార పార్టీ బిఆర్ఎస్ నేతలు ప్రజాప్రతినిధులు బిఆర్ ఎస్ లో చేరాలని ఎన్ని ఒత్తిళ్లకు గురి చేసిన కాంగ్రెస్ కండువా విడువని అరుదైన కాంగ్రెస్ నేత మంకెన శ్రీనివాస్ రావు. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో పాలేరు నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసిన కందాళ ఉపేందర్ రెడ్డి అధికార పార్టీ బిఆర్ ఎస్ లో చేసినప్పటికీ మంకెన వాసు కాంగ్రెస్ పార్టీ ను వీడలేదు. కందాళ ఉపేందర్ రెడ్డి గెలుపు కోసం తీవ్రంగా కృషి చేసిన మంకెన వాసు పై అక్రమ కేసుల్లో ఇరికించి భౌతిక దాడులకు పాల్పడిన కాంగ్రెస్ వాసుగానే కొనసాగారు. బిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు పోలీసులు విచక్షణా రహితంగా దాడికి పాల్పడగా రాష్ట్ర వ్యాప్తంగా తీవ్ర చర్చనీయాంశమైంది.ఆ దాడులు చేసిన సమయంలో రాయల నాగేశ్వరావు అండగా నిలబడి కోర్టు కేసులకు ఆర్థికంగా భరించారు. పాలేరు ఎమ్మెల్యే, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఊర్లోకి వచ్చి వాసు పై దాడిని తీవ్రంగా ఖండించి ఊర్లో ప్రజలకు అండగా నిలబడ్డారు.ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నేతలు మంత్రులు మల్లు భట్టి విక్రమార్క తుమ్మల నాగేశ్వరరావుతో పాటు జిల్లా అధ్యక్షులు పువ్వల దుర్గాప్రసాద్ పలువురు కాంగ్రెస్ నేతలు అందరూ మంకెన వాసు పై దాడిని నాడు తీవ్రంగా ఖండించారు. కరుడ గట్టిన కాంగ్రెస్ మంకెన వాసుకి నామినేట్ పదవులలో లేదా పార్టీ పదవులలో ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన అభిమానులు కోరుకుంటున్నారు.

# భారత్‌లో మైనారిటీల పైనే ప్రేమనా .....

**బంగ్లా దేశ్ లో మైనారిటీలపై దాడులు కనపడవా ...**

**సెక్యులర్ పార్టీలు నోరు మెదపరేం ...**

**బంగ్లాదేశ్ హిందువుల కు మద్దతుగా హిందూ సంఘాల నిరసన ..**



వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 30 నగర నిజం:బంగ్లాదేశ్ లో హిందువుల పై జరుగుతున్న దాడులను వెంటనే ఆపాలని హిందూ సంఘాలు డిమాండ్ చేశాయి . శుక్రవారం వికారాబాద్ పట్టణంలో బంగ్లా హిందువుల కు మద్దతుగా హిందూ సంఘాల ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా హిందూ సంఘాల నాయకులు శ్రీనివాస్ యాదవ్, ప్రశాంత్ కుమార్ , శ్రీదర్ రెడ్డి, నరోత్తం రెడ్డి , అంజిరెడ్డి లు మాట్లాడుతూ ఏ దేశంలో అయితే మైనారిటీలు సంతోషంగా ఉంటారో ఆ దేశం సుభిక్షంగా ఉంటుందని నిత్యం వేదికల మీద చెప్పే కమ్యూనిస్టులు , సెక్యులర్ పార్టీల నాయకులకు బంగ్లాదేశ్ మైనారిటీ హిందువుల పై జరుగుతున్న మారన కాండ కనిపించడం లేదా అని ప్రశ్నించారు. బంగ్లాదేశ్ హిందువుల పై జరుగుతున్న దాడులు చూసైనా హిందూ సమాజం మారక పోతే భవిష్యత్తులో హిందువుల బతుకు ప్రశ్నార్థకంగా మారుతుందని హెచ్చరించారు. హిందూ సమాజం ఏకం కావాల్సిన సమయం ఆసన్నమైందని పిలుపు నిచ్చారు . ఈ కార్యక్రమంలో అంజిరెడ్డి, యాదగిరి , శివరాజ్ ,అనిల్ యాదవ్ , చెరన్ రెడ్డి , సాయి క్రిష్ణ ముధిరాజ్ , శ్రీనివాస్ గుప్తా, సిద్దు, రాజేందర్ గౌడ్ , సాయి గౌడ్ , కరణం కిషోర్, శనిగరం నరేందర్ రెడ్డి , మహందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

నగరనిజం

1 ఆదివారం,డిసెంబర్,2024

# బీసీ కమిషన్ చైర్మన్‌కు వినతి పత్రం



ఖమ్మం/నగర నిజం ప్రతినిది మూమెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మొహమ్మద్ అబ్దుల్ అజీజ్, రాష్ట్ర సహాయ కార్యదర్శి షేక్ ఖాసిం తో కలసి తెలంగాణ వెనుకబడిన తరగతుల కమిషన్ చైర్మన్ గోపిశెట్టి నిరంజన్ ని, హైదారాబాద్ లోని వారి ప్రధాన కార్యాలయము లో కలిసారు. ముస్లిం కమ్యూనిటీ యొక్క దామాషా జనాభాతో సమానంగా స్థానిక సంస్థల్లో రాజకీయ రిజర్వేషన్లు కల్పించడం కోసం వినతి పత్రం అందించారు. రాష్ట్ర అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ, మేము మూవ్మెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్ (ఎన్ జిఓ), తరువాతి ఎన్నికలలో స్థానిక సంస్థల్లో ముస్లిం కమ్యూనిటీ యొక్క దామాషా జనాభాతో సమానంగా రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలని కోరారు. స్థానిక సంస్థల్లో దామాషా జనాభాతో సమానంగా రాజకీయ రిజర్వేషన్లు కల్పించే వరకు, మేము కూడా విశ్వసిస్తున్న సంబంధిత నివేదికల ఆధారంగా, గౌరవనీయమైన జస్టిస్ సచార్ కమిటీ, సుధీర్ కమీషన్ ముస్లిం సమాజ వెనుకబాటుతనాన్ని వెల్లడించాయని మేము దృష్టికి తీసుకు వస్తున్నామని అన్నారు. ముస్లిం సమాజం, తదుపరి ఎన్నికలలో, ముస్లిం సమాజం వెనుకబాటుకు గురి కాకూడదని, స్థానిక సంస్థల్లో దామాషా జనాభాతో సమానంగా రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలని అణగారిన ముస్లిం సమాజానికి సామాజిక న్యాయం చేయాలని వినతి పత్రం లో తెలిపారు. తెలంగాణ వెనుకబడిన తరగతుల కమిషన్ చైర్మన్ గోపిశెట్టి నిరంజన్ ఎంపీజె వినతి పత్రం స్వీకరించి, సానుకూలంగా స్పందించారు.

# ఖమ్మం జిల్లా పద్మశాలి రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో వన సమారాధన



ఖమ్మం( నగర నిజం ప్రతినిధి )ఖమ్మం జిల్లా పద్మశాలి రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో వన సమారాధన కార్యక్రమం చెరుకూరి వారి మామిడి తోటలో ఘనంగా నిర్వహించారు.ఖమ్మం జిల్లా పద్మశాలి రిటైర్డ్ ఉద్యోగుల విభాగం అధ్యక్ష కార్యదర్శులు దుస్ససత్యనారాయణ పిల్లలమర్రి కొండలరావు కార్యవర్గ సభ్యులు నిర్వహించిన కార్తీక మాస వన సమారాధన ఉత్సవం లో ముఖ్యఅతిథిగా తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం అధ్యక్షులు కమర్తపు మురళి హాజరైనారు.అతిధుల సందేశాల అనంతరం ఆటపాటలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.రిటైర్డ్ ఉద్యోగులు పెద్ద సంఖ్యలో హాజరైనారు. ఆటపాటల్లో గెలుపొందిన వారికి బహుమతులు ప్రదానోత్సవం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా ప్రధానకార్యదర్శి చిలకమర్రి శ్రీనివాస్ బాబు ఖమ్మం నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు పెండెం జనార్ధన్ బండారు శీను ఉద్యోగుల విభాగం అధ్యక్ష కార్యదర్శులు రచ్చ శ్రీనివాస్ మోరం మధు కుమార్ యువజన విభాగం అధ్యక్ష కార్యదర్శులు సంపత్ కుమార్ వీరభద్రం మహిళా విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ పిల్లలమర్రి విజయలక్ష్మి, కౌసల్య రాష్ట్ర నాయకులు బొమ్మ రాజేశ్వరరావు జల్ల లక్ష్మీనారాయణ, కమర్థపు గోపాలరావు ఆర్థోపెడిక్ డాక్టర్ వేముల రాజకుమార్ తమ సందేశాన్ని అందించారు. కార్యవర్గ సభ్యులు సీతారామయ్య గురులింగం కందుల సత్యనారాయణ కనకదుర్గం ముసునూరు రామారావు గంజి రమేష్ బాబు వెంకట అప్పారావు పారుపల్లి సత్యనారాయణ పిల్లల మరి వెంకటేశ్వర్లు దేవర శెట్టి సత్యనారాయణ దివ్యమూర్తి పాల్గొన్నారు.

# బీసీలకు రాజ్యాధికారం ఇవ్వాల్సిందే..

**ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లోనే బీసీ బిల్లు ప్రవేశ పెట్టాలి**
**బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు చెరుకుల రాజేందర్ ముదిరాజ్ డిమాండ్**



హైదరాబాద్ నవంబర్ 30 (నగరనిజం న్యూస్ ) బీసీలకు రాజ్యాధికారంలో వాటా ఇవ్వాల్సిందేనని బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు చెరుకుల రాజేందర్ ముదిరాజ్ డిమాండ్ చేసారు.స్వాతంత్ర్యం వచ్చి 77 ఏళ్ల సుదీర్ఘ కాలంలో రెడ్లు, కమ్మలు, వెలమలు రాజ్యమేలారన్నారు. రెండు తెలుగు రాష్ట్రాలు ఏర్పడినప్పటికీ బీసీలకు ఎలాంటి న్యాయం జరగలేదని, పట్టించుకునే వారే లేకుండా పోయారన్నారు. జాతీయ పార్టీల నుంచి ప్రాంతీయ పార్టీల అగ్రనేతల వరకూ తమ, తమ పార్టీలు ఎన్నికల్లో విజయం సాధించేందుకు.. బీసీలను వాడుకుంటున్నారని... ఎన్నికల్లో విజయం సాధించిన వెంటనే రెడ్డి, కమ్మ, వెలమలకు అధికారం కట్టబెడుతున్నారన్నారు. అగ్ర కులస్తులకు కీలక పదవులు అప్పగించి బీసీలను విస్మరిస్తున్నారని రాజేందర్ ముదిరాజ్ విమర్శించారు. ఇలాంటి రాచరికపు వ్యవస్థను రూపుమాపేందుకు జనాభాలో 60శాతంపైగా ఉన్న బీసీలకు సీఎం పదవి దక్కాల్సిన అవసరం ఉందన్నారు. బీసీ బిల్లు పెట్టి చట్టసభల్లో రాజకీయ రిజర్వేషన్లు కల్పించకపోతే దేశవ్యాప్తంగా ఉద్యమిస్తామని హెచ్చరించారు. ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్ సమావేశాల్లోనే బీసీ బిల్లు ప్రవేశపెట్టి అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లో చట్టసభలలో బీసీలకు జనాభా దామాషా ప్రకారం 50 శాతం రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలని, రాజకీయ రిజర్వేషన్లు కల్పించే వరకు దేశవ్యాప్తంగా బీసీల అందరిని ఏకతాటి మీకు తీసుకొస్తూ పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు.

# నేషనల్ అచివ్ మెంట్ సర్వే సమర్ధవంతంగా నిర్వహించాలి: డిఈఓ



నాగర్ కర్నూల్ నవంబర్ 30 (నగర నిజం ప్రతినిధి ఎర్రం నాగేంద్రం) డిసెంబర్ 4 న నాగర్ కర్నూల్ జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు, ఎయిడెడ్, రెసిడెన్షియల్ పాఠశాలల్లో (83) నిర్వహించనున్న నేష నల్ అచీవ్మెంట్ సర్వేను సమర్థవంతంగా నిర్వహించాలని ఇన్చార్జి డీఈఓ పి రాజశేఖర్ రావు కోరారు. శనివారం నాగర్ కర్నూల్ లో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జిల్లా స్థాయిలో ఎంపిక చేసిన 138 ఫీల్డ్ ఇన్వెస్టిగేటర్లకు ఒకరోజు శిక్షణ ఇచ్చారు. అందులో ఇన్చార్జి డీఈఓ పాల్గొని మాట్లాడుతూ.. విద్యాప్రమాణాలు తెలుసుకునేందుకు కేంద్ర ప్రభుత్వం 3, 6, 9 తరగతుల విద్యార్థులకు ఈ సర్వే నిర్వహిస్తుందని తెలిపారు. బీఈడీ విద్యార్థులు తప్పని సరిగా పరీక్ష డిసెంబర్ 4న ఉదయమే ప్రార్ధన సమయానికి పాఠశాలకు వెళ్లి 3, 6, 9 తరగతి విద్యార్థులకు ఉదయం 10.30 కు ప్రారంభించి పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. శిక్షణలో జిల్లా అకడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ ఎమ్ డి శర్ఫొద్దీన్, డిస్ట్రిక్ట్ నొడల్ ఆఫీసర్ డీ కురుమయ్య ,నవోదయ ప్రిన్సిపాల్ భాస్కర్, డిస్ట్రిక్ట్ మాస్టర్ ట్రైనర్స్ శోభారాణి ,శ్రీనివాసులు మరియు వివిధ బీఈడీ కళాశాల విద్యార్థి విద్యార్థినులు పాల్గొన్నారు.

# ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ తప్పనిసరి: జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



నాగర్ కర్నూల్ జిల్లా నవంబర్ 30 (నగర నిజం ప్రతినిధి ఎర్రం నాగేంద్రం) ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ తప్పనిసరి అని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ పేర్కొన్నారు. మిషన్ భగీరథ ఈఈ శ్రీధర్ రావు పదవీ విరమణ సందర్భంగా శనివారం నాగర్ కర్నూల్ పట్టణంలోని వేలమ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ... జిల్లా మిషన్ భగీరథ ఎగ్జిక్యూటివ్ అధికారిగా శ్రీధర్ రావు తనకు కేటాయించిన విధుల పట్ల నిబద్ధతో పనిచేశా రని, అధికారులు, డిఈలు, ఎఈలు సిబ్బందితో స్నేహభావంగా ఉంటూ క్రమ శిక్షణతో విధులు నిర్వహించేలా పర్యవేక్షించారన్నారు.జిల్లాలో ప్రభుత్వం విధించిన విధి విధానాల ప్రకారం మిషన్ భగీరథ ద్వారా జిల్లాలో ఇంటింటికి సరఫరా చేసే తాగునీటి సమస్యలు తలెత్తకుండా ఎప్పటికప్పుడు, పరిష్కరిస్తూ ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ ప్రజలకు మెరుగైన సేవలందించరని కలెక్టర్ తెలిపారు. ఎప్పుడు పిలిచిన వెంటనే స్పందిస్తూ జిల్లాలో మిషన్ భగీరథ ద్వారా ఇంటికి పంపిణీ చేసే త్రాగునీటి సరఫరాలో తలెత్తి సమస్యలను పరిష్కరించడంలో కీలక పాత్ర పోషించారని,ఈఈ శ్రీధర్ రావు సేవలను ఈ సందర్భంగా కలెక్టర్ ప్రశంసించారు. అదనపు కలెక్టర్ కే సీతారామారావు మాట్లాడుతూ....ఉద్యోగ జీవితంలో 34 సంవత్సరాల నుండి అంకితభావంతో వివిధ హోదాలలో పనిచేశారని, ఉద్యోగ విరమణ అనంతరం శేష జీవితం కుటుంబ సభ్యులతో ఆనందంగా గడుపుతూ ఆరోగ్యంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు. అదనపు కలెక్టర్ కే సీతారామారావు, జిల్లా అధికారుల సంఘం జిల్లా అధ్యక్షులు, జిల్లా వెటర్నరీ అధికారి డాక్టర్ జీవి రమేష్, జిల్లా పంచాయతీ అధికారి రామ్మోహన్ రావు, మిషన్ భగీరథ ఈఈ సుధాకర్ సింగ్, జిల్లా క్రీడల అధికారి సీతారాం నాయక్, కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్ లు ఈఈ శ్రీధర్ రావును ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, మిషన్ భగీర డిఈలు, ఎఈలు, సిబ్బంది, ఆయన కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యలపై నిరంతరం పోరాటం

**- టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుమామిడి సోమయ్య, బసవపున్నయ్య**
**- ఘనంగా ఉప్పల్ నియోజకవర్గం మహాసభ**




హైదరాబాద్ నవంబర్ 30 (నగరనిజం న్యూస్ )జర్నలిస్టుల సమస్యలపై నిరంతరం ఫోర్సులా పోరాడుతూ, జర్నలిస్టుల సంక్షేమం కోసం వారి పక్షాన నిలిచిన ఏకైక జర్నలిస్టుల సంఘం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) అని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మామిడి సోమయ్య, బసవపున్నయ్యఅన్నారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఉప్పల్ అసెంబ్లీ నియోజకవర్గం టిడబ్ల్యూజేఎఫ్ మహాసభ లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మామిడి సోమయ్య మాట్లాడుతూ.. యూనియన్ లో చిన్న, పెద్ద భేదం లేకుండా, ప్రతి జర్నలిస్టుకు సభ్యత్వం, సమానత్వం కల్పించడం జరుగుతుందని అన్నారు. ప్రభుత్వం ద్వారా హెల్త్ కార్డులు, అర్హులైన వారికి అక్రెడిటేషన్ కార్డులు ఇప్పించేందుకు ఫెడరేషన్ కృషి చేస్తుందని చెప్పారు. ముఖ్యంగా జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల సాధన కోసం రాష్ట్రవ్యాప్తంగా ఫెడరేషన్ పోరాటం చేస్తుందని, జిల్లా, మండల, నియోజకవర్గ కేంద్రాలలో ఇళ్ల స్థలాల సాధనకు పోరాటం చేయడానికి ఫెడరేషన్ సిద్ధమవుతుందని తెలిపారు. నిరంతరం విలేకరుల సమస్యలపై పోరాడే టిడబ్ల్యూజేఎఫ్ ను బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.గత ప్రభుత్వం హయాంలో జర్నలిస్టులకు తీరని అన్యాయం జరిగిందని, ఈ ప్రభుత్వంలో కూడా అలాగే జరిగితే పోరాటం చేయక తప్పదని అన్నారు. జర్నలిస్టులు నిరంతరం అధ్యయనం చేయడం ద్వారా తమను తమ సంఘాన్ని బోలోపేతం చేసుకోవచ్చని వివరించారు. త్వరలోనే మేడ్చల్ జిల్లా మహాసభలు..రాష్ట్ర కార్యదర్శి ఎస్ కే సలీమా మాట్లాడుతూ.. జర్నలిస్టులు ఫెడరేషన్ లో సభ్యత్వం తీసుకుని తమ హక్కుల సాధన కోసం జరిగే పోరాటాల్లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో ఫెడరేషన్ బలంగా ఉందని, త్వరలో అన్ని నియోజకవర్గాల్లో మహాసభలు పూర్తి చేసి జిల్లా మహాసభను విజయవంతంగా జరపాలని కోరారు. ఉప్పల్ నియోజకవర్గం టీ డబ్ల్యూజె ఎఫ్ నూతన కమిటీ ఉప్పల్ టీ డబ్ల్యూజె ఎఫ్ అధ్యక్షులుగా గంగి కృష్ణ, కార్యదర్శిగా రామచంద్ర మూర్తి, కోశాధికారిగా నరేష్ , 13 మంది సభ్యులతో ఏకగ్రీవంగా ఉప్పల్ కమిటీని ఎన్నుకున్నారు. జాతీయ కౌన్సిల్ సభ్యులు వేంపల్లి పద్మా రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుమ్మడి హరిప్రసాద్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పటేల్ నరసింహులు, యావపురం రవి, జిల్లా కోశాధికారి బెలిదె అశోక్, కుత్బుల్లాపూర్ అధ్యక్ష, గడ్డమీది అశోక్, మల్కాజ్గిరి అధ్యక్షుడు మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యాశాఖ మంత్రిని నియమించాలి:ఎస్ఎఫ్ఐ



కొల్లాపూర్ నవంబర్ 30 (నగర నిజం ప్రతినిధి ఎర్రం నాగేంద్రం) రాష్ట్రంలో అస్తవ్యస్తంగా విద్యావ్యవస్థ, ఫుడ్ పాయిజన్స్ తో విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న ప్రభుత్వం అని, ఫుడ్ పాయిజన్ ఘటనపై సమగ్ర విచారణ జరిపించాలి. ఘటనకు కారణమైన వారి పై కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్ ఎఫ్ ఐ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. శనివారం ఎస్ఎఫ్ ఐ ఆద్వర్యంలో పానగల్ మండల పరిధిలోని విద్యాసంస్థలు బంద్ విజయవంతం. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా నేతలు కుమార్, రామంజీ మాట్లాడుతూ.. రాష్ట్రంలో రోజురోజుకు ప్రభుత్వ పాఠశాలల్లో ఫుడ్ ఫాయిజాన్ కేసులు వెలుగుచూస్తున్న ప్రభుత్వం కనీసం స్పందించడం లేదని మండిపడ్డారు. శనివారం రాష్ట్రవ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల బందులో భాగంగా పానగల్ మండల వ్యాప్తంగా విద్యాసంస్థల బందు చేసి నిరసన వ్యక్తం చేయడం జరిగింది. రాష్ట్రంలో విద్యా వ్యవస్థ పై ముఖ్యమంత్రి రివ్యూ చేసి ఈ తరహా ఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఫుడ్ పాయిజన్ తో ఇప్పటికీ నలుగురు విద్యార్థులు మృతి చెందగా,920 మంది ఫుడ్ పాయిజన్ తో ఆస్పత్రి పాలైనరన్నారు. రాష్ట్రంలో నాసిరకం బియ్యం నిత్యవసర వస్తువులు అందించకుండా అధికారులు తనిఖీలు చేపట్టాలని, పెరిగిన ధరలను అమలు చేస్తూ నాణ్యమైన పౌష్టికాహారం అందించాలని విద్యార్థి సంఘాల నేతలు డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలకు పిలుపునిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు, వెంకటేష్, చరణ్, శివ కిషోర్ ఉదయ్ సాయి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన క్రీడా విజయోత్సవాలు

**పండుగల సీఎం కప్ నిర్వహణ**
**ఆన్ లైన్ రిజిస్ట్రేషన్లు ప్రారంభం**



హైదరాబాద్ నవంబర్ 30 (నగరనిజం న్యూస్ )ఏడాది పాలనలోనే రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలోక్రీడారంగంలో సమూల మార్పులు సాధించామని తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి అన్నారు., సీఎం కప్ ఆన్లైన్ రిజిస్ట్రేషన్లు ప్రారంభం అయిన సందర్భంగా ఈరోజు ఎల్బీ స్టేడియంలో తన చాంబర్లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ,మార్పు రావాలి మంచి జరగాలి అన్న ప్రజా ఆకాంక్షల మేరకు ఏర్పడిన రేవంత్ రెడ్డి గారి ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ఒక ఏడాది కాలంలోనే అన్ని రంగాల మాదిరిగానే క్రీడారంగంలో సమూల మార్పులు సాధిస్తోందనితెలంగాణ స్పోర్ట్స్ అథారిటీవిజయం వైపు ఒక కొత్త అడుగు బలంగా వేసిందని ఆయన అన్నారు.గ్రామీణ క్రీడా రంగాన్ని బలోపేతం చేయాలని మట్టిలో మాణిక్యాల క్రీడా ప్రతిభను గుర్తించి వారి ఉత్సాహానికి ప్రోత్సాహం కల్పించాలని గ్రామీణ క్రీడారంగాన్ని బలోపేతం చేసేందుకే సీఎం కప్ 2024 నిర్వహిస్తుందని ఆయన వివరించారు. ఏదో మొక్కుబడిగా క్రీడా పోటీలు నిర్వహించడం కాకుండా పకడ్బందీ ప్రణాళిక పటిష్టమైన సమాచార వ్యవస్థను ఏర్పాటు చేసుకొని ఇందులో పాల్గొంటున్న దాదాపు మూడు లక్షల మంది యువ క్రీడాకారుల సమాచారాన్ని సమగ్రంగా ఒకచోట చేర్చేలా పూర్తి సమాచార సేకరణను పటిష్టపరిచేలా చర్యలు తీసుకున్నామని ఆయన తెలిపారు.గ్రామీణ మండల జిల్లా రాష్ట్రస్థాయిలో జరుగుతున్న ఈ సీఎం 2024 పోటీలలో పాల్గొనే ప్రతి క్రీడాకారుడు తన సమాచారాన్ని ఆన్ లైన్ లో పొందుపరిచేలా, వెబ్సైట్ మరియు ఒక మొబైల్ యాప్ ను గ్రామీణ క్రీడాకారుల స్థాయి నుండి అందుబాటులోకి తీసుకొచ్చాం ఈరోజు నుంచి ప్రారంభం అయిన ఆన్ లైన్ ప్రక్రియలో ఉత్సాహంగా గ్రామీణ క్రీడాకారులు తమ సమాచారాన్ని పొందుపరుస్తున్నారని తెలిపారుఈసారి సీఎం కప్ పోటీల నిర్వహణలో.. గేమ్స్ మేనేజ్మెంట్ సిస్టం( జి ఎం ఎస్ ) ద్వారా క్రీడా పోటీల సమాచార సమాహారాన్ని పొందుపరుస్తోంది. ఇది ప్రస్తుత పోటీల నిర్వహణ మాత్రమే కాకుండా భవిష్యత్తు అవసరాలకు క్రీడాకారులకు ఎంతో ఉపయుక్తంగా ఉండేలా తీర్చిదిద్దుతున్నామని ఆయన వివరించారు డిసెంబర్ 7 -8 తేదీల్లో గ్రామస్థాయిలో డిసెంబర్.10-12వరకు .. మండల స్థాయిలో డిసెంబర్16-21వరకు జిల్లా స్థాయిలో రాష్ట్రస్థాయిలో డిసెంబర్ 27 నుండి జనవరి 2, 2025 వరకు ఈ పోటీలు నిర్వహించబోతున్నామని, సమాజంలో ఎటువంటి వివక్షతకు తావు లేకుండా మొట్టమొదటిసారి ప్యారా క్రీడాంశాలకు రాష్ట్రస్థాయిలో పోటీలు నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు.పారదర్శకంగా ప్రతిభకు పట్టం కట్టేలా ఈ పోటీల నిర్వహణకు అధికారులు క్రీడా సంఘాలతో కూడిన పలు సబ్ కమిటీలను ఏర్పాటు చేయడం జరిగింది. ఇప్పటికే ఒలంపిక్ అసోసియేషన్ పలు క్రీడా సంఘాలతో పలు దపాలుగా చర్చించిన తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ వారి సహకారంతో. దేశంలోనే అతి పెద్ద క్రీడా పండుగను విజయవంతంగా నిర్వహించాలని పూర్తి ఏర్పాట్లు చేసిందని, ఇందులో పాల్గొనే ప్రతి క్రీడాకారుడికి సర్టిఫికెట్లు జారీ చేస్తున్నామని ఆయన వివరించారు.

# చేగురు ఉమ్మడి గ్రామం రైతు పండుగ,రైతు మహా సభ సీఎం సభకు భారీగా తరలి వెళ్లిన కాంగ్రెస్ పార్టీ నాయకులు






షాద్నగర్ ప్రతినిధి నవంబర్ 30 నగరనిజం షాద్నగర్ ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్ ఆదేశాల మేరకు నంది రైతు పండుగ - రైతు సదస్సు,కార్యక్రమానికి నందిగామ మండల పరిధిలోని చేగూర్, బుగ్గోనిగూడ, బండోనిగూడ, వెంకమ్మగూడ, నుండి 50 మంది రైతులు ఉదయం 11 గంటలకు షాద్నగర్ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ నుండి కేటాయించిన ఆర్టీసి బస్సులో మహబూబ్నగర్ జిల్లా అమిస్తాపూర్ లో జరిగే బహిరంగ సభకు బయలు దేరి వెల్లడం జరిగినది. ఇందులో భాగంగ గౌరవనీయ ముఖ్య మంత్రి, శ్రీ రేవంత్ రేడ్డి సన్న వడ్ల కు, రూ. 500 బోనస్ గురించి, రైతు రుణ మాఫీ మరియు ఇతర రైతు సంక్షేమ పథకాల పై రైతూలను ఉద్దేశించి ప్రసంగించనైనది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మంకాల శ్రీశైలం, గుండాల సాములైయ్య, ఎం భాస్కర్ గౌడ్, గుండాల వేణుగోపాల్, జాలగూడెం రాజు, పబ్బే శ్రీశైలం, బుగ్గ నరసింహ, సాలయ్య, గూనుగుర్తి రాజశేఖర్, బి భాస్కర్ గౌడ్, ఏ నరేష్, వెంకట్ చారి, మంగలి మహేష్, పబ్బే సుధాకర్, ప్రవీణ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# మదిలాపురం ప్రవళిక నరేందర్ రెడ్డి కుమారుని జన్మదినం సందర్భంగా అయ్యప్ప స్వాములకు బిక్ష



షాద్నగర్ ప్రతినిధి నవంబర్ 30 నగర నిజం నందిగామ అయ్యప్ప స్వామి గుడి లో స్వాములకు నిత్య అన్నదానం సందర్భంగా శ్రీ శ్రీ కీర్తిశేషులు సతీష్ నాయర్ గురు స్వామి తనయుడు శ్రీ శ్రీ గిరీష్ నాయర్ గురుస్వామి ఆధ్వర్యంలో పెండ్యాల వాస్తవ్యులు మధిలాపురం ప్రవళిక నరేందర్ రెడ్డి కుమారుని యొక్క జన్మదినము సందర్భంగా అయ్యప్ప స్వాములకు అన్నం ప్రసాదము వితరణ చేసినారు. ఈ కార్యక్రమంలో బంటారం సుదర్శన్ గౌడ్, కౌన్సిలర్ సోమ్లు నాయక్, ఎర్రవేల్లి నాగరాజ్ చారి బోర్వెల్ మల్లేష్ గౌడ్, చించెట్టి కృష్ణయ్య, అయ్యప్ప భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# పేట హాస్టల్లో అకస్మాత్తుగా తనిఖీ నిర్వహించిన ఎస్సై శంకర్



పెద్ద శంకరంపేట (నగరనిజం) ప్రతినిధి రమేష్ నవంబర్ 30పెద్ద శంకరంపేట మండలంలోని కేజీబీవీ హాస్టల్ పరిసరాలను కూరగాయలను గుడ్లను, వంటశాలను పరిశీలించడం జరిగినది. పాడైపోయిన కూరగాయలతో పాటు కాలం చెల్లిన ఆహార పదార్థాలను విద్యార్థులకు అందించకూడదని సూచించారు. మెనూ ప్రకారం పౌష్టికాహారాన్ని అందించాలని ఏవైనా ఇబ్బందులు ఉంటే తెలియజేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ సునీత పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# తాండూరు నియోజకవర్గానికి 12 కోట్ల రూపాయలు మంజూరు

**ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి**



నగర నిజం తాండూర్ ప్రతినిధి నవంబర్ 30 :వికారాబాద్ జిల్లా తాండూర్ నియోజకవర్గ అభివృద్ధి కొరకై 2024-25 సంవత్సరానికి గాను మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా తాండూరు నియోజకవర్గానికి 12 కోట్ల రూపాయలు మంజూరైనట్లు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. మండలాల వారీగా యాలాల్ మండలానికి 2.75 కోట్లు, తాండూరు మండలానికి 2.75 కోట్లు, బషీరాబాద్ మండలానికి 2.75 కోట్లు, పెద్దెముల్ మండలానికి 2.95 కోట్లు, కోట్ పల్లి మండలానికి 80 లక్షల రూపాయలు మంజూరైనట్లు తెలిపారు.ఈ నిధులను గ్రామాలలో ప్రజల అవసరాలను బట్టి నాణ్యమైన సీసీ రోడ్డు పనుల నిర్మాణానికి ఉపయోగించలని సంబంధిత పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ అధికారులకు సూచించడం జరిగిందని క్యాంపు కార్యాలయం ద్వారా ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి తెలియజేశారు.ప్రజా ప్రభుత్వం ఏర్పడి ఏడాది పాలన విజయోత్సవాల్లో భాగంగా నియోజవర్గ వ్యాప్తంగా డిసెంబర్ 1 నుంచి 8 వరకు గ్రామాలలో పర్యటించి ఇంటిగ్రేటెడ్ స్కూల్ తో పాటు పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడం జరుగుతుందని తెలియజేశారు ప్రజాపాలన ప్రజా విజయోత్సవాల్లో మండల డివిజన్ స్థాయి అధికారులు అందరూ విధిగా హాజరుకావాలని సూచించారు.

# మాలల సింహగర్జన







నగర నిజం నవంబర్ 30 నగర నిజం రిపోర్టర్ శ్రీను సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండల కమిటీ - మాల సోదరులకు,మిత్రులకు జై భీంలు సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో డిసెంబర్ 1న జరిగే మాలల సింహగర్జన సభను విజయవంతం చేయాలని , మాలల ఆత్మగౌరవం,హక్కుల కోసం నిర్వహించే సభను విజయవంతం చేయుటకు రాయికోడ్ విలేజ్ మండలంలో నుండి ప్రతీ ఒక్కరు 9:00 గంటలకు ఈక్కడి నుడి బయలుదేరుతరు కావున అందరూ పాలుగోనీ మనం హలో మాల చలో హైదరాబాద్ విజయవంతం చేయాలని కోరుతున్నాం మనం ఆత్మగౌరం కోల్పోతాముని ఆన్నారు.









నగర నిజం నవంబర్ 30 నగర నిజం రిపోర్టర్ శ్రీను జహీరాబాద్ మాణిక్ ప్రభు వీధి మాణిక్ ప్రభు మందిర్ మరియు హనుమాన్ మందిర్ లో హనుమాన్ చాలీసా పారాయణం లో భాగంగా గణపతి సరస్వతి గురువు గౌరీ గాయత్రి మృత్యుంజయ మంత్రం తో పాటు శ్రీ శివ అష్టోత్తర శతనామావళి శ్రీ ద్వాదశ జ్యోతిర్లింగ స్తోత్రం శ్రీ అష్టాదశ సోత్రం లింగాష్టకం హనుమాన్ ప్రార్థన హనుమాన్ చాలీసా పారాయణం భజన కార్యక్రమం శివశక్తి మండల అధ్యక్షులు ఎం పల్లి సంగమేశ్వర్ అధ్యక్షతన మరియు పెద్దలు బుచ్చప్ప సార్ నర్సింలు గారు సమక్షమున జిల్లా శివశక్తి అధ్యక్షులు ఎంపీ శ్యామ్ రావు ముఖ్య అతిథులుగా పాల్గొని భక్తి గురించి హనుమాన్ చాలీసా గురించి చెప్పడం జరిగినది కార్యక్రమంలో మాణిక్ ప్రభు వీధి స్త్రీలు పురుషులు పిల్లలు పాల్గొనడం జరిగినది.

# తాండూర్ పోలీసుస్టేషన్ ని తనిఖీ చేసిన వికారాబాద్ జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి




నగర నిజం తాండూర్ ప్రతినిధి నవంబర్ 30 :వార్షిక తనిఖీలో భాగంగా శనివారం వికారాబాద్ జిల్లా తాండూర్ పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి, సబ్ డివిజన్ డిఎస్పీ బాలకృష్ణారెడ్డి సమక్షంలో తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పోలీసు స్టేషన్ నిర్వహణ, పరిసర ప్రాంతాలు, సిబ్బంది పనితీరు, విధులు, ముఖ్యమైన కేసుల దర్యాప్తు, స్టేషన్‌లో నిర్వహిస్తున్న కేసు డైరీ, వివిధ క్రైమ్ రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. రాత్రి , పగలు బీట్ల పనితీరును నిరంతర మానిటరింగ్ చేయాలని తెలిపారు. పోలీస్ స్టేషన్ లో ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని.. క్రైమ్ రేటును తగ్గించేందుకు కృషి చేయాలని, కేసులను త్వరితగతిన పూర్తిచేసి భాదితులకు న్యాయం జరిగేలా పనిచేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో పట్టణ సిఐ సంతోష్ కుమార్, ఎస్ఐ, పోలీస్ సిబ్బంది ఉన్నారు.





నగర నిజం నవంబర్ 30 నగర నిజం రిపోర్టర్ శ్రీను సంగారెడ్డి జిల్లా మండలం రాయికోడ్ సింగీతం గ్రామంలో సమావేశం లో హాలో మాల చలో హైదరాబాద్ పెరేడ్ గ్రౌండ్ లో 1న జరగబోయే మాలల సింహగర్జనకు అందరూ బయలుదేరి మాలల సింహగర్జనను జయప్రదం చేయగలరని వాల్ పోస్టర్ విడుదల చేయడమైనది ఈ కార్యక్రమంలో నూతన అధ్యక్షులుగా మోహన్ మరియు ఉపాధ్యక్షులు గా అనిల్, మల్లేశం, భానుచెందర్, ప్రధాన కార్యదర్శి సునీల్, కార్యదర్శి ప్రభాకర్,రాజు, కోశాధికారి రాహుల్,అడ్వైజర్స్ సిద్దయ్య,బాలయ్య,నర్సింగ్ రావు,అమృత్ రావ్,వీరేశం, శ్యామ్, ఏన్నుకోవడం జరిగింది, మాల మహానాడు మండల నాయకులు మాల మహానాడు పోస్ట్ రు విడుదల చేయడం జరిగింది.

# టీఎస్ యుటిఎఫ్ మండల కమిటీఎన్నిక




కొల్లాపూర్ నవంబర్ 30 (నగర నిజం ప్రతినిధి ఎర్రం నాగేంద్రం) పాన్గల్ మండల కేంద్రంలో జరిగిన పాన్గల్ మండల మహాసభ లో టీఎస్ యుటిఎఫ్ పాన్గల్ మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులచే జిల్లా అధ్యక్షుడు రవి ప్రసాద్ గౌడ్ ప్రమాణస్వీకారం చేయించారు. అధ్యక్షుడిగా మల్లేష్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా రాముడు, ఉపాధ్యక్షులుగా తిరుమలేష్ చారి, చెన్నమ్మ,కోశాధికారిగా కృష్ణ, కార్యదర్శులుగా రఘురాం, నాగరాజు, సంధ్యారాణి, వెంకటేష్ మరియు వెంకటయ్య లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి డి కృష్ణయ్య, జిల్లా ఉపాధ్యక్షులు హమీద్, జిల్లా కోశాధికారి వెంకటేష్, జిల్లా కార్యదర్శులు మురళి, లక్ష్మణ్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# పాలమూరు జిల్లా బజరంగదళ్ గోసంరక్షక్ ప్రముక్‌గా కుమ్మరి రాజు



నారాయణపేట,నవంబర్ 30, (నగర నిజం ): పాలమూరు జిల్లా బజరంగ్దళ్ గోసంరక్షక్ సహాయ ప్రముక్ గా నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల కేంద్రానికి చెందిన కుమ్మరి రాజునుఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని భాగ్యనగర్ క్షేత్ర విహెచ్పి కార్యదర్శి సత్యం ఒక ప్రకటనలో తెలిపారు. కుమ్మరి రాజు ఎంపిక పట్ల మరికల్ మండల విశ్వహిందూ పరిషత్ అధ్యక్షులు రాంప్రకాష్ గుప్త,నాయకులు అనిల్ కుమార్ రెడ్డి, కుమార్, తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

# మొట్టమొదటి సంఘ సంస్కర్త 'జ్యోతిబాపూలే'

**బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుండెల ధర్మేందర్**



ఇబ్రహీంపట్నం, నవంబర్ 29 ( నగరనిజం ) : మొట్టమొదటి సంఘ సంస్కర్త మహాత్మా జ్యోతిభాపూలే అని బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుండెల ధర్మేందర్ అన్నారు. శుక్రవారం ఇబ్రహీంపట్నం నియోజకవర్గం పరిధిలోని బహుజన్ సమాజ్ పార్టీ తుర్కయంజాల్ మున్సిపాలిటీ కమిటీ అధ్యక్షుడు పట్నం రమేష్ కురుమ ఆధ్వర్యంలో జరిగిన మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుండెల ధర్మేందర్, రాష్ట్ర కార్యదర్శి గ్యార జగన్, జిల్లా అధ్యక్షులు పల్లాటి రాములు పాల్గొని మాట్లాడారు...బహుజనుల జీవితాల్లో వెలుగు నింపడానికి తన జీవితాన్ని త్యాగం చేసినటువంటి మొట్టమొదటి సంఘ సంస్కర్తలు జ్యోతిరావు పూలే, తల్లి సావిత్రిబాయి దంపతుల త్యాగ ఫలితమే నేటి మన జీవితాలని వారు కొనియాడారు. మహాత్మా జ్యోతిభాపూలే ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం బహుజన్ సమాజ్ పార్టీ అసెంబ్లీ అధ్యక్షులు వంగాల కృష్ణ ప్రసాద్, కోశాధికారి బంగారుగళ్ల మహేందర్, ఉపాధ్యక్షులు లపంగి రాజు, సీనియర్ నాయకులు యడవల్లి శ్యామ్, బూతం రమణ, రవి, నెమలి సత్యనారాయణ, గోరటీ కుమార్, తదితరులు పాల్గొన్నారు.రైతును రాజు చేయడమే సీఎం లక్ష్యం

# సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే డేటా ఎంట్రీని వేగవంతంగా చేపట్టాలి

**జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్**



నగర నిజం తాండూర్ ప్రతినిధి నవంబర్ 30:సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే డేటా ఎంట్రీని వేగవంతంగా చేపట్టాలని జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్ సూచించారు. శనివారం తాండూర్ ఎంపీడీవో, మున్సిపల్ కార్యాలయాలను అదనపు కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి డేటా ఎంట్రీ ప్రక్రియను తనిఖీ గావించారు. డేటాఎంట్రీలో, కుటుంబ వివరాల్లో ఎలాంటి తప్పులు దొర్లకుండా జాగ్రత్తగా వ్యవహరించాలని ఆపరేటర్లకు సూచించారు.ఈ సందర్భంగా తాండూర్ లో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్డు పనులను ఆయన పరిశీలించారు.అదనపు కలెక్టర్ తో పాటు ఎంపీడీవో విశ్వ ప్రసాద్, మున్సిపల్ చైర్పర్సన్ స్వప్న పరిమల్, కమిషనర్ విక్రమ్ సింహ రెడ్డి , ఆర్ అండ్ బి ఏఈశ్రావణ్ పాల్గొన్నారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# మీసాల సత్యనారాయణ నివాసంలో సత్యనారాయణ వ్రతం




కుత్బుల్లాపూర్, నవంబర్ 29, (నగర నిజం):రంగారెడ్డి నగర్ డివిజన్ పరిధి గాంధీనగర్ లో ని మీసాల సత్యనారాయణ నివాసంలో శుక్రవారం సతీ సమేతంగా సత్యనారాయణ వ్రతం నిర్వహించారు. అనంతరం స్వామి వారికి పండ్లు నైవేద్యాలు సమర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఏ శుభకార్యానికైనా ఆరంభించే ముందు లేదా ఇంట్లో శు భకార్యం చేసుకున్న తర్వాత ఈ వ్రతాన్ని చేసుకోవచ్చని ఈ వ్రతాన్ని ఇంట్లోనూ చేసుకోవచ్చు దేవాలయాల్లోనూ పుణ్యక్షేత్రాలలో చేసుకోవచ్చని అన్నారు. ఈ సత్యనారాయణ వ్రతంలో. కుటుంబ సభ్యులందరూ పాల్గొనరు. అనంతరం స్వామివారికి పూలభిషేకం చేసి కుటుంబం అంతా చల్లగా ఉండాలని స్వామివారిని వేడుకున్నట్లు తెలిపారు.

# లవకుశ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ పుత్ర అయోధ్యా తెలంగాణ ప్రెసిడెంటుగా విజయశ్రీ చౌదరి నియామకం



ఎల్బీనగర్/నగర నిజం : అయోధ్య రామజన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్ట్ అనుబంధ సమస్థయినా లవకుశ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ పుత్ర అయోధ్యా తెలంగాణ ప్రెసిడెంటుగా విజయ శ్రీ చౌదరికి రామ జన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్ట్ చైర్మన్ శ్రీశ్రీశ్రీ మహంత్ నృత్య గోపాల్ దాస్ జి మహారాజ్, శ్రీశ్రీశ్రీ కమల్ నయన్ దాసు మహారాజ్ నియామక పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా విజయ శ్రీ చౌదరి మాట్లాడుతూ ఈ లవకుశ జన్మభూమికి తీర్థ క్షేత్ర ట్రస్ట్ అజెండా ఏమిటి అంటే పాడుబడిన ఆలయాలని పునర్మించడం, శోభాయాత్రలు నిర్వహించడం, ఆలయాలకు సంబంధించి అవసరమైతే విగ్రహాలు విరాళాలుగా అందించడం, ఇంకా పేద పిల్లలను చదివించడం, రికార్డేషన్ ఇన్స్టిట్యూషన్స్ కి అవసరమైన సరుకులు ప్రతినెల సరఫరా చేయడమని తెలిపారు. ఈ ట్రస్టు ద్వారా మెడికల్ క్యాంపులు పెట్టడం లాంటివి చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. తనకు ఈ బాధ్యతను అప్పగించిన లవకుశ తీర్థ క్షేత్ర ట్రస్ట్ పుత్ర అయ్యోధ్య చైర్మన్ శ్రీ చంద్రశేఖర్ కి, శ్రీ గడ్డం శ్యాం ప్రసాద్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ బాధ్యతలను సక్రమంగా నిర్వర్తిస్తూ నా వంతు కృషి చేస్తానని ఆశాభావం వ్యక్తం చేశారు. వారు నా మీద పెట్టుకున్నా విశ్వాసాన్ని కాపాడుకుంటానని అన్నారు.

# మమతానగర్లోని శ్రీ భ్రమరాంబ మల్లికార్జున సమేత మరకత శివలింగం దేవాలయంలో ఘనంగా శివపార్వతుల కళ్యాణం




నాగోల్/నగర నిజం : నాగోల్ డివిజన్ పరిధి మమతానగర్ లోని శ్రీ భ్రమరాంబ మల్లికార్జున సమేత మరకత శివలింగం దేవాలయంలో శ్రీమద్ శ్రీశైల జగద్గురువుల దివ్య ఆశీస్సులతో కార్తీక మాసమును పురస్కరించుకొని శుక్రవారం నాడు జగద్గురువుల ట్రస్ట్, శ్రీ శ్రీశైల మల్లికార్జున సమాజొత్తాన ట్రస్ట్ సంయుక్తఆధ్వర్యంలో స్థానిక భక్తాదుల సహకారముతో, వేద పండితులు మహాంతయ్య స్వామి, భారత్ రాజ్ ఆలయ అర్చకులు వారి నేతృత్వలో శివ పార్వతుల కళ్యాణంను ఎంతో వైభవంగా నిర్వహించడం జరిగింది. వందలాది మంది భక్తులు పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ కళ్యాణానికి ముఖ్య అతిథులుగా బిజెపి అర్బన్ జిల్లా అధ్యక్షుడు సామ రంగారెడ్డి, స్థానిక కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్,బద్దం శివగౌడ్, చైతన్యపురి కార్పొరేటర్ నరసింహ గుప్తా, నాగోల్ సీఐ సూర్య నాయక్, ఎస్ఐ, పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాశీ, శ్రీశైలం మాదిరిగా కళ్యాణ మహోత్సవం ఇక్కడ జరగడం చాలా సంతోషించేదగ్గ విషయమని అన్నారు. ఆ పరమ శివుడి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం ట్రస్టు సభ్యులు మాట్లాడుతూ ఈ బృహత్తర కార్యక్రమాన్ని విజయంతంగా చేయుటకు విశేష కృషి చేసిన ఆలయ సెక్రెటరీ వాలి బస్వరాజు, ఏ.శివశంకర్, ప్రదీప్, రమేష్,వాలి సంజు కుమార్, వినోద్, శరత్ చంద్ర, సాయి ప్రసాద్, శ్రీనివాస్ , కృష్ణనంద్, రవి గౌడ్, మహేష్ శెట్టి, చింటూ, విక్రమ్, అభినవ్, సాయి చరణ్, సుబ్బా రావు, దిలీప్, చారి స్వామి, బసవ కిరణ్, వినయ్, విజయ్ శంకర్ మొదలగు కార్యకర్త సభ్యులకు ట్రస్ట్ తరపునకృతజ్ఞతలు తెలిపారు. ప్రత్యేకంగా స్థానిక కార్పొరేటర్ సురేంద్ర యాదవ్ కళ్యాణ మహోత్సవానికి అందమైన వేదికను దగ్గరుండి ఏర్పాటు చేసినందుకు ఆయనకు ధన్యవాదాలు తెలిపారు. ఇలాగే ప్రతి సంవత్సరం ఆ పరమశివుని ఆశీస్సులతో ఘనంగా శివపార్వతుల కళ్యాణం నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు వీర మల్లేశం, కోశాధికారి జగదేవ్ వీరమట్టు, కర్ణాకర్, మహిళా అధ్యక్షురాలి రుద్రమదేవి, అన్నపూర్ణ, నాగ భూషణం, శివ గౌడ్, విజయ్ శంకర్, పసారం శ్రీనివాస్, బద్రీనాథ్, అలీ భద్రన్న, కాలనీవాసులు, ఇతర కాలనివాసులు,భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




# వర్క్ షాపుతో విజ్ఞానాన్ని పెంపొందించుకుంటారు

## న్యూ ఢిల్లీ ఎన్ఐటీ రిసోర్స్ ఆచార్యులు డాక్టర్ ఒబ్బు చం ద్రశేఖర్



మొయినాబాద్ నవంబర్ 30 ( నగర నిజం) వర్క్ షాపుతో ఉన్నత విద్యాను అభ్యసిస్తున్న విద్యార్థులు పాల్గొంటే విద్యతో పాటు విజ్ఞానాన్ని పెంపొందించుకుంటారని న్యూ ఢిల్లీ ఎన్ఐటీ రిసోర్స్ ఆచార్యులు డాక్టర్ ఒబ్బు చంద్రశేఖర్, హైదరాబాద్ సీబీఐటీ డాక్టర్ ఎం. బాలసుబ్బారెడ్డి మైలవరంలు పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని అమ్మాపూర్ చౌరస్తాలో గల జోగినపల్లి బీఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో త్రిబుల్ ఈఈసీఈ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో హ్యాండ్స్ అండ్ వర్క్షాప్ స్మార్ట్ డివైసెస్ మీద జాతీయ స్థాయి వర్క్షాప్ను రెండు రోజుల పాటు నిర్వహిస్తున్నారు. మొదటి రోజు శనివారం కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా పలువురు వక్తలు రిసోర్స్ ఆచార్యులు ఒబ్బు చంద్రశేఖర్, సిబీఐటీ డాక్టర్ ఎం. బాలసుబ్బారెడ్డి మైలవరం, వరంగల్ యూనివర్సిటీ డాక్టర్ పంగడాయలు పాల్గొని జ్యోతి ప్రజ్వాలన చేసి ప్రారంభించారు. వారు మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత విద్యతో పాటు వర్క్షాప్లు ఎంతో విజ్ఞానాన్ని పెంపొందిస్తాయన్నారు. ఐ త్రిబుల్ సభ్యత్వాన్ని విద్యార్థులంతా తీసుకోవాలని సూచించారు. పేపర్ రైటింగ్, పబ్లికేషన్, వర్క్షాపుల్లో జరుగుతున్న విషయాలు తెలుసుకోవాలని తెలిపారు. జాతీయ స్థాయిలో వివిధ కళాశాలల నుంచి దాదాపు 250 మంది విద్యార్థులు వర్క్షాప్లో పాల్గొనడం వారిని అభినందించారు. వర్క్షాప్లు ఉన్నత విద్యలో మంచి నాణ్యతను, విజ్ఞానాన్ని పెంపొందిస్తాయని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కేజీఆర్ సెట్ విజయభాస్కర్రెడ్డి, సంధ్యాఅరుణ్జ్, కళాశాల ప్రిన్సిపల్ వెంకటరమణారెడ్డి, ఈసీఈ హెచ్వోడీ డాక్టర్ అబ్దుల్ రహీం, త్రిబుల్ హెచ్వడీ డాక్టర్ రామిరెడ్డి, వైస్ ప్రెన్సిపల్ అరుణ్ మూర్తి, నవీన్, రాజయ్య, కోఆర్డినేటర్ పి.వై.రమేష్, గోపాల్, శ్రీనివాసరావు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు

## మొయినాబాద్ తహసీల్దార్ గౌతమ్ కుమార్




మొయినాబాద్ నవంబర్ 30 ( నగర నిజం) మండల పరిధిలోని అజీజ్ నగర్ రెవెన్యూ పరిధిలో గల సర్వే నెంబర్ 177, ఆన్ లైన్ హౌస్ సర్వే నెంబర్ 49 ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణాలు చేపడుతుండడంతో సమాచారం మేరకు మొయినాబాద్ రెవెన్యూ సిబ్బంది వీటిని జేసీబీతో కూల్చి వేశారు. అదే విధంగా నిర్మించిన రూమ్ను కూల్చి వేశారు. ఈ సందర్భంగా మండల ఆర్ ఐ సుజిత్ రెడ్డి ఆధ్వర్యంలో కూల్చివేతలు నిర్వహించి ఆయన మాట్లాడుతూ మొయినాబాద్ తహసీల్దార్ గౌతమ్ కుమార్ ఆదేశాల మేరకు ప్రభుత్వ స్థలంలో నిర్మిస్తున్న వాటిని తోలగించడం జరిగిందని సూచించారు.

# రైతన్నకు అండగా రైతుబిడ్డ

### తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తి అవుతున్న సందర్భంలో రైతన్నల సంబరాలలో పాల్గొన్న

## గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్చైర్మన్ సి.హెచ్.భాస్కర్చారి






మహబూబ్నగర్/నగరనిజం: మహబూబ్నగర్లోజరిగిన రైతు పండుగ సంబరాల్లో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి , డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క ,రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు , రాష్ట్ర మంత్రులు ఎంపీలు ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు ప్రజా ప్రతినిధులు పెద్ద ఎత్తున రైతన్నలు పాల్గొన్నారు.రైతన్నకి వెన్ను దను గా తెలంగాణ ప్రభుత్వం రైతు సంబరాల ప్రాంగణంలో వ్యవసాయ మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ స్టాల్ ను సందర్శించిన పాలకవర్గ సభ్యులు అదే విధంగా అధికారులు డిప్యూటీ డైరెక్టర్ లక్ష్మణ్ ని , అడిషనల్ డైరెక్టర్ రవికుమార్ మల్లేశం పద్మ హర్ష ని , అధికారులను కలిసి కోహెడ నూతన మార్కెట్ నిర్మాణం గురించి మాట్లాడడం జరిగినది . గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ పాలకవర్గ సభ్యులు వైస్ చైర్మన్ సిహెచ్ భాస్కర్ చారి డైరెక్టర్లు అంజయ్య ,నవరాజు, రఘుపతి రెడ్డి , గోవర్ధన్ రెడ్డి , వెంకటేష్ గుప్తా , మహబూబ్నగర్లో జరిగిన రైతు సంబరాలలో పాల్గొన్నారు.

# బాలమల్లేష్ మరణం ప్రజా ఉద్యమాలకు తీరని లోటు

### టీపీసీసీ ఉపాధ్యక్షుడు, మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గం ఇంచార్జ్, కాంగ్రెస్ పార్టీ వజ్రెష్ యాదవ్



**సికింద్రాబాద్ / నగరనిజం :** సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ ఎన్ బాలమల్లేష్ మరణం ప్రజా ఉద్యమాలకు ముఖ్యంగా మేడ్చల్ జిల్లా ఉద్యమాలకు తీరని లోటు, విద్యార్థి దశ నుండే వామపక్ష ఉద్యమాలకు ఆకర్షితులై కమ్యూనిస్ట్ పార్టీ సీపీఐ తరుపున అనేక ప్రజా ఉద్యమాలలో పేద ప్రజల తరుపున పోరాటం సాగించిన బాలమల్లేష్ నేడు మరణించడం చాలా బాధ కరమైన అంశం ఆయన మృతి పట్ల ప్రగాఢ సంతాపం తెలియచేస్తూ ఆయన కుటంబ సభ్యులకు ఆ భగవంతుడు దైర్యం అందించాలని అన్నారు.

# ఎంప్లాయిస్ సంఘ్ జాతీయ ప్రధాన కార్యదర్శి డా “ మర్రి రాఘవయ్యకి గజమాలతో ఘనంగా స్వాగతం పలికిన..వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్ సి ఆర్ ఇ. ఎస్, సికింద్రాబాద్ అసెంబ్లీ కంటెస్టెడ్ అభ్యర్థి ఆదం సంతోష్ కుమార్

### ఎం.జి .అరుణ్ కుమార్, డివిజనల్ సెక్రెటరీ,బ్రాంచ్ సెక్రటరీ లాలాగూడ లాలాగూడ వర్క్ షాప్ లో యూనియన్ గుర్తింపు ఎన్నికల ప్రచారం





నగరనిజం/సికింద్రాబాద్: లాలాగూడ వర్క్ షాప్ లో యూనియన్ గుర్తింపు ఎన్నికల ప్రచారం జరిగింది. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సంఘ్ జాతీయ ప్రధాన కార్యదర్శి డా “ మర్రి రాఘవయ్య కి గజమాలతో ఆదం సంతోష్ కుమార్ , అరుణ్ కుమార్ లు ఘనంగా స్వాగతం పలికారు. వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ కార్మికులకు న్యాయం జరగాలంటే, కార్మికుల డిమాండ్స్ అమలు జరగాలంటే ఎన్నికల్లో ఎంప్లాయిస్ సంఘ్ ని అఖండ మెజారిటీ తో గె లిపించుకోవాల్సిన బాధ్యత కార్మికులు పైన ఉంది. మీ యొక్క అమూల్యమైన ఓటును పనిచేయని యూనియన్లకు వేసి వృధా చేసుకోవద్దని కోరారు. కనుక ఎంప్లాయిస్ సంఘ్ ని అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆదం సంతోష్ కుమార్, అరుణ్ కుమార్, యూనియన్ నాయకులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# మన్సూరాబాద్ అయ్యప్ప స్వామి దేవాలయంలో ప్రసన్న ప్రియ

# అయ్యప్ప భక్త సమాజం వారి నేతృత్వంలో నిత్య అన్నదాన సమర్పణ

## శుక్రవారం నాడు అన్నదాత ప్రభులు తన్నీరు కోటేశ్వరరావు

## దంపతులు, కుటుంబ సభ్యులు ఆధ్వర్యంలో అన్నదాన సమర్పణ చేశారు



మన్సురాబాద్ /నగరనిజం: మన్సురాబాద్అయ్యప్ప స్వామిదేవాలయంలోప్రసన్న ప్రియఅయ్యప్ప భక్త సమాజం వారి నేతృత్వంలో ప్రతిరోజు నిర్వహించే నిత్య అన్నదాన సమర్పణలో భాగంగా శుక్రవారం నాడు అన్నదాత ప్రభులు తన్నీరు కోటేశ్వరరావు దంపతులు, కుటుంబ సభ్యులు ఆధ్వర్యంలో అన్నదాన సమర్పణ చేశారు.అనంతరం వారు మాట్లాడుతూ...అయ్యప్ప భక్తులకు ఈ అన్నదాన సమర్పణ చేయడానికి మాకు చాలా సంతోషంగా ఉందని, అయ్యప్ప స్వామి ఆశీస్సులు మా అందరిపై ఉండాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, అయ్యప్ప భక్తులు, అయ్యప్ప స్వామి మాల దారులు, తదితరులు పాల్గొన్నారు.

# మన్సూరాబాద్ అయ్యప్ప స్వామి దేవాలయంలో ప్రసన్న ప్రియ

# అయ్యప్ప భక్త సమాజం వారి నేతృత్వంలో నిత్య అన్నదాన సమర్పణ

## శనివారం నాడు అన్నదాత ప్రభులు జయచంద్ర అంజనీ

## దంపతులు,కుటుంబ సభ్యులు ఆధ్వర్యంలో అన్నదాన సమర్పణ చేశారు



మన్సురాబాద్ /నగరనిజం: మన్సురాబాద్అయ్యప్ప స్వామిదేవాలయంలోప్రసన్న ప్రియఅయ్యప్ప భక్త సమాజం వారి నేతృత్వంలో ప్రతిరోజు నిర్వహించే నిత్య అన్నదాన సమర్పణలో భాగంగా శనివారం నాడు అన్నదాత ప్రభులు జయచంద్ర అంజనీ దంపతులు, కుటుంబ సభ్యులు ఆధ్వర్యంలో అన్నదాన సమర్పణ చేశారు.అనంతరం వారు మాట్లాడుతూ... అయ్యప్ప భక్తులకు ఈ అన్నదాన సమర్పణ చేయడానికి మాకు చాలా సంతోషంగా ఉందని, అయ్యప్ప స్వామి ఆశీస్సులు మా అందరిపై ఉండాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, అయ్యప్ప భక్తులు, అయ్యప్ప స్వామి మాల దారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఏఈఈ నిఖేశ్‌కుమార్ అక్రమాస్తులు 170 కోట్లు

**ఏకకాలంలో 20 చోట్ల ఏసీబీ సోదాలు**

**బంధువులు, స్నేహితుల ఇళ్లపైనా దాడులు**

**కిలోల కొద్దీ బంగారం.. విలువైన ఆభరణాలు**

**ఫామ్‌హౌస్‌లు, ఇళ్ల, ప్లాట్ల పత్రాలు గుర్తింపు**

**నిందితుడిని అరెస్టు చేసిన ఏసీబీ అధికారులు**

**గత మేలో లంచం తీసుకుంటూ చిక్కిన ఏఈఈ**



**హైదరాబాద్ / నగరనిజం :** గత మేలో లక్ష రూపాయలు లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన ఏఈఈ నిఖేశ్ కుమార్‌కు దాదాపు రూ.170 కోట్ల విలువైన ఆస్తులు ఉన్నట్టు అధికారులు గుర్తించారు. శనివారం ఉదయం 6 గంటల నుంచి రాత్రి వరకు ఏకకాలంలో 20 చోట్ల జరిపిన దాడుల్లో భారీగా అక్రమాస్తులు, బంగారం, ఆభరణాలు, ప్లాట్లు, ఫామ్‌హౌస్‌లు ఉన్నట్టు తెలిసింది.మూడు విలువైన ఫామ్‌హౌస్‌లు, విల్లాలు, 5 ఇళ్ల స్థలాలు, 6.5 ఎకరాల వ్యవసాయ భూమి, ఆరు ప్లాట్స్, రెండుచోట్ల వాణిజ్య స్థలాలకు చెందిన ఆస్తి పత్రాలతోపాటు కిలోల కొద్దీ బంగారం, బంగారు ఆభరణాలు, బ్యాంక్ లాకర్లను గుర్తించినట్టు ఏసీబీ అధికారులు ధ్రువీకరించారు. వీటి విలువ సుమారు రూ.17,73,53,500 ఉన్నట్టు ఏసీబీ వెల్లడించింది.మార్కెట్ ధర ప్రకారం వీటి విలువ దాదాపు రూ.170 కోట్లకు పైగానే ఉటుందని అంచనా. రంగారెడ్డి జిల్లా గండిపేట మండలంలో నాలుగేళ్ల పాటు ఏఈఈగా పనిచేసిన నిఖేశ్‌కుమార్.. ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్లలో నిర్మాణాల అనుమతులకు నిబంధనలకు విరుద్ధంగా ఎన్వోసీలు జారీచేసి పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడి అక్రమంగా సంపాదించినట్టుగా తెలుస్తోంది.

### 11 ఏండ్లు.. 170 కోట్లు

2013లో నిఖేశ్‌కుమార్ ఇరిగేషన్ శాఖలో అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ (ఏఈఈ)గా చేరారు. కేవలం 11 ఏండ్లలోనే ఈయన దాదాపు రూ.170 కోట్లు అక్రమాస్తులు కూడబెట్టిన ట్టు ఏసీబీ సోదాల్లో వెలుగులోకి రావడంతో రాష్ట్ర వ్యాప్తంగా సంచలనంగా మారింది. ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్లలో నిర్మాణాల అనుమతులకు సంబంధించిన ఎన్వోసీ జారీ చేసేందుకు ఓ వ్యక్తి నుంచి ఈ ఏడాది మే 30న రూ.2.50 లక్షల లంచం డిమాండ్ చేశాడు.రెడ్‌హిల్స్‌లోని రంగారెడ్డి జిల్లా ఇరిగేషన్ కార్యాలయంలో లక్ష లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డాడు. ఈయనతోపాటు ఈఈ బన్సీలాల్, మరో ఏఈఈ కార్తీక్ ఉన్నారు. ఈ కేసులో జైలుకెళ్లిన నిఖేశ్‌కుమార్ సస్పెన్షన్‌కు గురయ్యారు.ఇదిలా ఉండగా, ఈ కేసు పురోగతిలో భాగంగా ఏసీబీ అధికారులు జరుపుతున్న దర్యాప్తులో నిఖేశ్‌కుమార్ ఆదాయానికి మించి భారీగా అక్రమాస్తులు ఉన్నట్టు గుర్తించడంతో శనివారం గండిపేట పెబెల్ గేటెడ్ కమ్యూని టీలోని నివాసంతోపాటు స్వగ్రా మం తాం డూరు, పరిగి, వరంగల్ జిల్లా పరిధిలోని బంధువులు, స్నేహితుల ఇళ్లల్లో అడిషనల్ ఎస్పీ శివరాం, డీఎస్పీ శ్రీధర్ పర్యవేక్షణలో ఏక కాలంలో 20 చోట్ల 20 బృందాలు తనిఖీలు చేపట్టారు. తనిఖీల అనంతరం శనివారం రాత్రి నిఖేశ్‌కుమార్‌ను అరెస్టు చేసినట్టు ఏసీబీ అధికారులు ప్రకటించారు.

# 5న మహా సీఎం ప్రమాణం

**ఆజాద్ మైదాన్‌లో జరిగే కార్యక్రమానికి అతిథిగా మోదీ**

**మహారాష్ట్ర బీజేపీ చీఫ్ చంద్రశేఖర్ ప్రకటన**

**బీజేపీ నుంచే సీఎం అభ్యర్థి.. డిప్యూటీలుగా ఎన్సీపీ, శివసేన నేతలు**

**ఎన్సీపీ చీఫ్ అజిత్ పవార్ వెల్లడి**

**కూటమిలో ఆసక్తిగా మారిన షిండే అంశం**



ముంబై, నవంబర్ 30: మహారాష్ట్రలో ఎన్నికల ఫలితాలు విడుదలై వారం గడిచిం ది. బీజేపీ నేతృత్వంలోని మహాయుతి కూట మి 234 సీట్లతో ప్రభంజనం సృష్టించింది. ముఖ్యమంత్రి పదవిపై సందిగ్ధం కొనసాగుతున్న వేళ ప్రభుత్వ ఏర్పాటుపై బీజేపీ స్పష్ట తనిచ్చింది. డిసెంబర్ 5న సీఎం ప్రమాణ స్వీకారం ఉంటుందని బీజేపీ రాష్ట్ర చీఫ్ చంద్రశేఖర్ శనివారం వెల్లడించారు.దక్షిణ ముంబైలోని ఆజాద్ మైదానంలో గురువారం ప్రమాణస్వీకారం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ప్రధాని నరేంద్రమోదీ హాజరవుతారని చెప్పారు. సీఎంగా బీజేపీ నేతనే ఉంటారని ఎన్సీపీ చీఫ్ అజిత్ పవార్ శనివారం తెలిపారు. డిప్యూటీ సీఎం పదవులు ఎన్సీపీ, శివసేనలకు దక్కుతాయని తెలిపారు. ఈ విషయం పై ఇప్పటికే నిర్ణయం జరిగిందని చెప్పారు. కాగా, డిసెంబర్ 2న బీజేపీ శాసనసభా పక్ష నేత ఎంపిక జరగనున్నట్లు సమాచారం.షిండేకు అనారోగ్యం!ఢిల్లీలో గురువారం రాత్రి బీజేపీ అగ్రనేతలు అమిత్ షా, జేపీ నడ్డాతో భేటీ తర్వాత ఆ పార్టీ ప్రతిపాదనలు షిండేకు నచ్చలేదనే ప్రచారం జరిగింది. అంతేకాకుండా ఢిల్లీ నుంచి రాగానే షిండే తన సొంతూరు సతారాకు వెళ్లిపోయారు. దీంతో ముంబైలో కూటమి నేతల మధ్య శుక్రవారం జరగాల్సిన కీలక సమావేశం అకస్మాత్తుగా రద్దుంది. ఈ వ్యవహారమంతా పలు అనుమానాలకు దారితీసింది.షిండే అంసతృప్తితో ఉన్నట్లు ఊహాగానాలు వినిపించాయి. అయితే ఈ ప్రచారాన్ని శివసేన నేతలు తోసిపుచ్చారు. అమిత్ షా నిర్ణయంపై షిండే కలత చెందలేదని, ఢిల్లీ నుంచి రాగానే అస్వస్థతకు గురయ్యారని తెలిపింది. అందుకే సతారాకు వెళ్లారని, రద్దున సమావేశం శనివారం లేదా ఆదివారం జరిగే అవకాశముందని శివసేన నేత, ఐటీ మంత్రి ఉదయ్ సామంత్ చెప్పారు. మరోవైపు షిండే ఆదివారం కీలక ప్రకటన చేసే అవకాశమున్నట్లు వార్తలు వస్తున్నాయి. దీంతో ఆయన కూటమిలో కొనసాగుతారా? లేదా? అన్నది ప్రశ్నార్థకంగా మారింది. కీలకంగా మరాఠా అంశం రాష్ట్రంలో అతిపెద్ద పార్టీగా ఉన్న బీజేపీ కీలకమైన ముఖ్యమంత్రి, హోంశాఖ పదవులు తమకే కావాలని ఆశిస్తోంది. కానీ షిండే నేతృత్వంలోని కూటమికే ప్రజలు మద్దతు తెలిపారని, అందువల్ల షిండేనే కొనసాగించాలని శివసేన డిమాండ్ చేస్తోంది. బీజేపీ 132 సీట్లు సాధించినప్పటికీ సీఎం ఎంపికలో బీజేపీ దూకుడు ప్రదర్శించలేకపోతోంది. ఇందుకు ప్రధాన కారణం మహారాష్ట్రలో మరాఠా కమ్యూనిటీ ఎక్కువగా ఉంటుంది.ఈ వర్గంలో షిండేతో పాటు శివసేన నేతలు కీలకంగా ఉన్నారు. ఒకవేళ ఫడ్నవీస్‌కు సీఎం పదవి కట్టబెడితే మరాఠాల మద్దతు పోతుందేమోనని బీజేపీ భయపడుతోంది. అందుకే కొత్త పేర్లు సైతం తెరమీదికి వస్తున్నాయి.తెరపైకి కొత్త పేర్లు!దేవేంద్ర ఫడ్నవీస్‌వైపే బీజేపీ మొగ్గు సామాజిక సమీకరణాలపైనా బీజేపీ దృష్టి సారించినట్లు తెలుస్తోంది. షిండేను సీఎంగా కొనసాగించేందుకు విముఖత చూపిస్తుండటంతో పాటు పలు వర్గాలను ఆకర్షించే ప్రయత్నంలో ఉన్నట్లు తెలుస్తోంది. దీంతో ఫడ్నవీస్‌కు బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా బాధ్యతలు అప్పగించి సీఎం స్థానంలో మరొకరిని కూర్చొబెట్టాలని భావిస్తున్నట్లు సమాచారం.మురళీధర్ మహెూల్, వినోద్ తావ్డే, రాధాకృష్ణ విఖే వంటి పేర్లను బీజేపీ అధిష్ఠానం పరిశీలిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఇందులో పుణె ఎంపీ, కేంద్రమంత్రి మురళీధర్ పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. ఈ అంశంపై స్పందించిన మురళీధర్.. అవన్నీ ఊహాగానాలేనని కొట్టిపారేశారు. సీఎం రేసులో తానున్నానని వస్తున్న వార్తలు పూర్తి కల్పితమని, ముఖ్యమంత్రి ఎవరనేది బీజేపీ పార్లమెంటరీ బోర్డు తేలుస్తుందని స్పష్టం చేశారు.

# చలికాలంలో సరెన స్నానం



నిపుణులు అభిప్రాయం ప్రకారం.. ఎక్కువ వేడి నీటితో స్నానం చేయడం శరీరానికి మంచిది కాదు. దీనివల్ల చర్మపై ఉండే ఫోలికల్స్ దెబ్బతింటాయి. అంతేకాదు చాలా వేడి నీటిని తలపై పోయడం వల్ల వెంట్రుకలు బలహీనపడి రాలిపోతాయి. అదే సమయంలో చర్మంపై ఉండే సహజమైన తేమ తగ్గిపోతుంది. దీనివల్ల చర్మం పొడిగా, సున్నితంగా మారుతుంది. గోరువెచ్చని నీటితో స్నానం చేయడం మంచిదని నిపుణులు చెబుతున్నారు. ఇలా చేస్తే శరీరంలో రక్తప్రసరణ పెరిగి జలుబు, దగ్గు రాకుండా కాపాడుకోవచ్చు. అంతేకాకుండా నిద్రలేమి సమస్యను కూడా దూరం చేస్తుందని నిపుణులు చెబుతున్నారు. చాలా వేడి నీటితో స్నానం చేస్తే కురులు, మెదడుపై ఒత్తిడి పెరుగుతుంది. ఇది రక్తపోటును పెంచుతుంది. మెదడు, గుండె రెండింటికీ హాని చేస్తుంది. అందుకని చలికాలంలో గోరువెచ్చని నీటితో స్నానం చేయాలి. ఎక్కువ వేడి నీటిని వాడకుండా ఉండాలని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇది చర్మంతో పాటు జుట్టును రక్షించడమే కాకుండా చలికాలంలో శరీరాన్ని తాజాగా ఉంచుతుందని నిపుణులు చెబుతున్నారు.

# కేజ్రీవాల్‌పై దాడికి ప్రయత్నం

**లిక్విడ్ విసిరిన యువకుడు**



న్యూఢిల్లీ, నవంబర్ 30: ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్, ఢిల్లీ మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్‌పై ఓ ఆగంతకుడు దాడికి యత్నించాడు. కేజ్రీవాల్‌పై లిక్విడ్ పోసేం దుకు యత్నించగా భద్రతా సిబ్బంది అడ్డుకున్నారు. ఢిల్లీలోని గ్రేటర్ కైలాశ్ ప్రాంతంలో అరవింద్ పాదయాత్ర చేస్తుండగా ఈ ఘటన చోటుచేసుకుంది. కాగా దాడికి యత్నించిన వ్యక్తిని ఆప్ కార్యకర్తలు దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించారు.దాడికి ఉపయోగించిన లిక్విడ్ ఏమిటనేది స్పష్టత రాలేదు. ఘటనపై ఢిల్లీ మంత్రి సౌరభ్ భరద్వాజ్ స్పందించారు. 'బీజేపీ లీడర్లు దేశంలోని అన్నీ రాష్ట్రాల్లో ర్యాలీలు చేపడుతున్నారు. కానీ ఇప్పటివరకు ఏ ఒక్కరిపై దాడులు జరగలేదు. కానీ కేజ్రీవాల్‌పై నిరంతరం దాడులు జరుగుతూనే ఉన్నాయి. దేశ రాజధాని ఢిల్లీలో శాంతి భద్రతలు లోపించాయి. కేంద్ర ప్రభుత్వం ఏం చేస్తోంది' అని ప్రశ్నించారు.

# ఫెంగల్ బీభత్సం

**శనివారం అర్ధరాత్రి తీరాన్ని దాటిన తుఫాన్**

**తమిళనాడు, ఏపీలో భారీ వర్షాలు**

**చెన్నై ఎయిర్‌పోర్ట్ మూసివేత**

**శంషాబాద్, తిరుపతి ఫ్లయిట్స్ రద్దు**

నైరుతి బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం తీవ్ర తుఫాన్‌గా మారింది. ఫెంగల్ తుఫాన్ తమిళనాడు, పుదుచ్చేరి, ఏపీలో తీవ్ర ప్రభావం చూపుతోంది. తుఫాన్ శనివారం అర్ధరాత్రి దాటిన తర్వాత మహాబలి పురం, కారైకల్ మధ్య తీరాన్ని దాటింది. తుఫాన్ ప్రభావంతో ఇప్పటికే తమిళనాడు అంతటా భారీ వర్షా లు కురుస్తున్నాయి. లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యా యి.జనజీవనం అస్తవ్యస్తంగా మారిపోయింది. తీర ప్రాంతాల్లో భీకర గాలులు వీస్తున్నాయి. భారీ నుంచి అతి భారీ వర్షా లు కురిసే అవకాశం ఉందని చెన్నై వాతావరణ కేంద్రం తెలిపింది. దీంతో రాష్ట్ర ప్రభు త్వం అప్రమత్తమైంది. ప్రభావిత ప్రాంతాల్లో సహాయక శిబిరాలను ఏర్పాటు చేసినట్లు తమిళనాడు సీఎం స్టాలిన్ వెల్లడించారు. తుఫాన్ వల్ల ఎటువంటి నష్టం వాటిల్లకుండా సహాయక చర్యలను ఆయన దగ్గ రుండి పర్యవేక్షిస్తున్నారు. పలు జిల్లాలకు రెడ్ అలర్ట్‌భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దని ప్రజలకు ప్రభుత్వం సూచించింది. తుఫాన్ నేపథ్యంలో తమిళనాడు, పుదుచ్చేరిలో గంటకు 80 కి.మీ. వేగంతో గాలులు వీస్తున్నాయి. సముద్రం అల్లకల్లోలంగా మారిం ది. దీంతో మత్స్యకారులు సముద్రంలోకి వేటకు వెళ్లొద్దని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. తమిళనాడులోని చెన్నై, తిరువళ్లూరు, చెంగల్‌పట్టు, కాంచీపురం, విల్లుపు రం, కల్లకురిచ్చి, కుద్దలూరు, పుదుచ్చేరికి రెడ్ అలెర్ట్ ప్రకటించారు. ఏపీలో వర్షాలు..ఫెంగల్ తుఫాన్ ప్రభావంతో ఏపీలోని దక్షిణ కోస్తా, రాయలసీమలో అక్కడక్కడ భారీ వర్షాలు పడుతాయని అధికారులు తెలిపారు. నెల్లూరు, చిత్తూరు, కడప జిల్లాల్లో ఆకస్మిక వరదలు వచ్చే అవకాశం ఉందని హెచ్చరించారు. దీంతో ఏపీ ప్రభుత్వం అప్రమత్తమైంది. పలు విమానాలు రద్దుచెన్నై ఎయిర్‌పోర్ట్‌లో రన్‌వేపైకి వరదనీరు చేరడంతో తాత్కాలికంగా విమానాశ్రయాన్ని అధికారులు మూసివేశారు. పలు విమాన సర్వీసులను రద్దు చేశారు. కొన్ని సర్వీసులను దారి మళ్లించారు. శంషాబాద్ నుంచి చెన్నైకి వెళ్లాల్సిన 6ఈ598, 6ఈ6316, 6ఈ6007, 6ఈ6617 విమానాలు, అదేవిధంగా చైన్నై నుంచి హైదరాబాద్ రావాల్సిన 6ఈ193, 6ఈ6317, 6ఈ341, ఏఐ545 విమానాలను కూడా రద్దు చేశారు.హైదరాబాద్ నుంచి తిరుపతి, చెన్నై వెళ్లాల్సిన విమానాలను కూడా క్యాన్సిల్ చేశారు. తిరుపతికి వెళ్లాల్సిన 7, చెన్నై నుంచి మూడు విమానాలు, తిరుపతి నుంచి హైదరాబాద్ రావాల్సిన 7 విమానాలు రద్దయ్యాయి. ఢిల్లీ ఫ్లయిట్ ఏఐ429ను దారి మళ్లించారు. భారీ వర్షాలతో మా ఎయిర్‌పోర్ట్‌ను మూసేయడంతో ఈ నిర్ణయం తీసుకున్నారు. వర్షాల కారణంగా రైళ్లు ఆలస్యంగా నడుస్తుండగా కొన్నింటిని రైళ్లను రద్దు చేశారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

నగరనిజం

# రియల్ హీరో సిద్దు రెడ్డి - సోను సూద్








- **సర్కారు బడులను గుడిలా మారుస్తున్న మహనీయుడు అంటూ ప్రశంసలు**
- **సామాజికవేత్త కందకట్ల సిద్దురెడ్డి, సినీ నటుడు ఇంద్రసేన్ తో కలిసి పాల్మాకుల్ కేజీబీవీ పాఠశాలలో సందడి చేసిన సోనూ సూద్**
- **రియల్ హీరోలపై పూల వర్షం కురిపించిన కేజీబీవీ విద్యార్థులు**

రాజేంద్రనగర్, నవంబర్ 30,(నగరనిజం ప్రతినిధి):సర్కారు బడులను గుడిలా తీర్చిదిద్దుతున్న సామాజికవేత్త కందకట్ల సిద్దు రెడ్డి రియల్ హీరో అని ప్రముఖ బాలీవుడ్ సినీ నటుడు సోను సూద్ ప్రశంసలతో ముంచెత్తారు. సిద్దు రెడ్డిని ఆదర్శంగా తీసుకొని సామాజిక సేవా కార్యక్రమాలకు యువత ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. మరోవైపు సిద్దు రెడ్డి చేపట్టిన సామాజిక సేవా కార్యక్రమాలపై ప్రశంసల జల్లు కురిపించిన సోను సూద్... పాల్మాకుల్ కేజీబీవీ పాఠశాలలో చదివే నిరుపేద విద్యార్థులకు ల్యాప్టాప్ లు అందజేస్తానని హామీ ఇచ్చారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ కు చెందిన ప్రముఖ కందకట్ల సిద్దు రెడ్డి



శంషాబాద్ పరిధిలోని పాల్మాకుల్ కేజీబీవీ పాఠశాలను సొంత డబ్బులతో కార్పొరేట్ స్థాయి లో తీర్చిదిద్దుతున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో కందకట్ల సిద్దు రెడ్డి తో పాటు మరో సినీ నటుడు ఇంద్రసేన తో కలిసి శుక్రవారం నాడు కేజీబీవీ పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా సిద్దు రెడ్డితోపాటు రంగారెడ్డి జిల్లా విద్యాశాఖ అధికారి సుసిందరావు, మండల విద్యాశాఖ అధికారి లక్ష్మణ్ నాయక్, కేజీబీవీ పాఠశాల స్పెషల్ ఆఫీసర్ అరుణ తదితర ఉపాధ్యాయ సిబ్బంది సోను సూదుకు అపూర్వ రీతి లో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడిన సోనుసూద్.... సామాజికవేత్త కందకట్ల సిద్దు రెడ్డి పై ప్రశంసల జల్లు కురిపించారు. జీవితంలో డబ్బులు సంపాదించే వారు చాలామంది ఉంటారని అయితే సంపాదించిన డబ్బులను సమాజ హితం కోసం అందులోనూ ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి కోసం ఖర్చు చేసేవారు చాలా అరుదుగా ఉంటారన్నారు. తన తల్లి బుచ్చమ్మ నేర్పిన క్రమశిక్షణతో జీవితంలో పైకి వచ్చిన సిద్దు రెడ్డి.... ప్రభుత్వ పాఠశాలలను గుడిగా మలుస్తున్న తీరు అద్భుతమని కొనియాడారు. శంషాబాద్ పరిధిలోని సిద్ధాంతిలో ఇప్పటికే ప్రభుత్వ పాఠశాలకు సొంత భవనాన్ని నిర్మించి ఇచ్చిన సిద్దు రెడ్డి.... తాజాగా పాల్మాకుల్ కేజీబీవీ పాఠశాలను గుడిగా అభివృద్ధి చేస్తున్న తీరు అనిర్వచనీయమన్నారు. సిద్దు రెడ్డి తనకు సోదరుడు లాంటివాడని, సమాజ హితం కోసం అహర్నిశలు శ్రమిస్తున్న సిద్దు రెడ్డి సర్కారు బడిలో చదువుతున్న విద్యార్థులకు దేవుడిచ్చిన వరమని సోను సూద్ ప్రశంసలతో ముంచెత్తారు. అలాంటి కొడుకును కన్న కందుకట్ల బుచ్చమ్మ జీవితం ధన్యమైందని సోనూ సూద్ అభిప్రాయపడ్డారు. సిద్దు రెడ్డిని ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరూ సర్కారు బడులను తీర్చిదిద్దడంతోపాటు విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించడానికి ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. పాల్మాకుల్ కేజీబీవీ పాఠశాల లో అవసరమైన నిరుపేద విద్యార్థులకు తన సొంత ఖర్చులతో ల్యాప్టాప్ లు ఇప్పిస్తానని సోనూసూద్ హామీ ఇచ్చారు. సిద్దు రెడ్డి అందిస్తున్న సేవలను అందిపుచ్చుకొని విద్యార్థులు జీవితంలో పైకి రావాలని ఆయన దిశా నిర్దేశం చేశారు.

- **రియల్ హీరోలపై విద్యార్థుల పూలవర్షం**

కేజీబీవీ పాఠశాలను సందర్శించిన బాలీవుడ్ సినీ నటుడు సోను సూద్ తో పాటు సామాజికవేత్త, రియల్ హీరో కందకట్ల సిద్దు రెడ్డి, సినీ నటుడు ఇంద్రసేన్ పై కేజీబీవీ పాఠశాల విద్యార్థులు పూల వర్షం కురిపించారు. సోను సూద్, సిద్దు రెడ్డి, ఇంద్రసేన్ ముగ్గురు స్కూల్ ఆవరణలో అడుగుపెట్టగానే స్కూల్ భవనం పై నుండి విద్యార్థులు గులాబీ వర్షం కురిపించారు. విద్యార్థుల అభిమానానికి సోను ఫిదా అయ్యారు. ఈ కార్యక్రమంలో డిఇఓ సుసింధర్ రావు, ఎంఈఓ లక్ష్మణ్ నాయక్, స్కూల్ స్పెషల్ ఆఫీసర్ అరుణ, సిద్దు రెడ్డి తల్లి కందకట్ల బుచ్చమ్మ, కుమారులు కందకట్ల కార్తీక్ రెడ్డి రోహిత్ రెడ్డి, కాంగ్రెస్ యువనేత కొడిగంటి ప్రశాంత్ రెడ్డి, శంషాబాద్ రూరల్ ఇన్స్పెక్టర్ నరేందర్ రెడ్డి, ఎస్ఐ నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.



# పాల్మాకుల్ ఎస్.వి.పి వైన్స్‌లో చోరీ

**వెనుక నుండి కన్నం వేసి మద్యం బాటిళ్లు ఎత్తుకెళ్లిన దుండగుడు**

**కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న శంషాబాద్ పోలీసులు**




రాజేంద్రనగర్, నవంబర్ 29(నగరనిజం ప్రతినిధి):రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలంలోని పాల్మాకుల్ లో దొంగలు రెచ్చిపోయారు. అర్ధరాత్రి ఓ వైన్స్ కు కన్నం వేసిన దుండగులు.... మద్యం బాటిళ్ల ను దోచుకెళ్లారు. కలకలం రేపిన ఈ ఘటన గురువారం అర్ధరాత్రి చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.... శంషాబాద్ మండలం లోని పాల్మాకుల్ వద్ద ఎస్వీపి లక్ష్మీ నరసింహ వైన్స్ లో గురువారం అర్ధరాత్రి దొంగలు తమ చేతివాటాన్ని ప్రదర్శించారు. అర్ధరాత్రి వైన్స్ వెనకాల గోడకు రంధ్రం చేసిన దుండగులు... మద్యం బాటిళ్ల ను తీసి బయట పెట్టారు. అందులో నుంచి కొన్ని మద్యం బాటిళ్లను తీసుకెళ్లిన దుండగులు... పలు మద్యం బాటిళ్లను ఘటనా స్థలంలోనే వదిలేసి వెళ్ళిపోయారు. అయితే శుక్రవారం ఉదయం వైన్స్ వెనకాల మద్యం బాటిల్లను గుర్తించిన స్థానికులు... వైన్స్ యజమానికి సమాచారం అందించారు. దీంతో ఘటనా స్థలానికి చేరుకున్న వైన్స్ యజమాని ఈ మేరకు శంషాబాద్ పోలీసులకు సమాచారం అందించారు. దీంతో శంషాబాద్ రూరల్ ఇన్స్పెక్టర్ నరేందర్ రెడ్డి, ఎస్సై నరసింహారావు తదితర పోలీసులు క్లూస్ టీం సిబ్బందిని రప్పించి ఆధారాలు సేకరించారు. అయితే విచారణలో 6 మద్యం బాటిళ్లు చోరీకి గురైనట్లు పోలీసులు ప్రకటించారు. వైన్స్ యజమాని ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.ం






# సోనుసూద్‌కు ఘన సన్మానం







- **సోను సూద్ ను సన్మానించిన సిద్దు రెడ్డి, విద్యాశాఖ అధికారులు, కేజీబీవీ ఉపాధ్యాయులు,విద్యార్థులు**

రాజేంద్రనగర్, నవంబర్ 29(నగరనిజం ప్రతినిధి):రంగారెడ్డి జిల్లాలోని శంషాబాద్ పర్యటనకు విచ్చేసిన ప్రముఖ బాలీవుడ్ నటుడు సోను సూద్ ను సామాజికవేత్త కందకట్ల సిద్దు రెడ్డి తో పాటు పలువురు విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా సన్మానించారు. శుక్రవారం నాడు రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలంలో పాల్మాకుల్ కేజీబీవీ పాఠశాలను సందర్శించిన సోను సూద్ పై స్కూల్ విద్యార్థులు గులాబీ వర్షం కురిపించారు. మరోవైపు సామాజికవేత్త కందకట్ల సిద్దు రెడ్డితో పాటు రంగారెడ్డి జిల్లా విద్యాశాఖ అధికారి సుశీందర్ రావు, ఎంఈఓ లక్ష్మణ్ నాయక్, స్కూల్ స్పెషల్ ఆఫీసర్ అరుణ తదితర స్కూలు ఉపాధ్యాయులు ఇతర సిబ్బందితో పాటు విద్యార్థులు సోను సూదు కు పుష్పగుచ్ఛం అందించి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. స్కూల్ భవనం పై నుండి విద్యార్థులు గులాబీ వర్షం కురిపిస్తుంటే సోను సూద్ పులకించిపోయారు. విద్యార్థులు పూల వర్షం కురిపిస్తుంటే సోనుసూద్ ముకులిత హస్తాలతో విద్యార్థులకు అభివాదం చేస్తూ ముందుకు సాగారు.అంతేకాకుండా విద్యార్థులతో సెల్ఫీలు, గ్రూప్ ఫోటోలు దిగుతూ వారిలో ఉత్సాహాన్ని నింపారు. మరోవైపు సోను సూద్ తమ పాఠశాలలో అడుగుపెట్టగానే విద్యార్థులు చప్పట్లు, కేరింతలతో హోరెత్తించారు.సోనూసూద్, కందకట్ల సిద్దు రెడ్డిరియల్ హీరోస్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.దీంతో పాల్మాకుల్ కేజీబీవీ పాఠశాలలో సందడి వాతావరణం నెలకొంది.

- **కేజీబీవీ ఎస్ఓ అరుణ ను సన్మానించిన సోనూసూద్**

కేజీబీవీ పాఠశాలను సందర్శించిన సినీ నటుడు సోను సూద్ స్కూల్ స్పెషల్ ఆఫీసర్ అరుణ్ శాలువా కప్పి సన్మానించారు. తమ పాఠశాలకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన సోను సూద్ ను ఘనంగా సన్మానించడానికి అరుణ ప్రయత్నించారు. అయితే ఆమె చేతిలో ఉన్న కండువాను తీసుకున్న సోనూసూద్ అదే కండువాను ఆమె మెడలో కప్పి ఘనంగా సన్మానించడం విశేషం.

- **సోను సూద్ ను కలిసిన శంషాబాద్ సీఐ నరేందర్ రెడ్డి**

కేజీబీవీ పాఠశాల సందర్శనకు విచ్చేసిన సినీ నటుడు సోను సూద్ ను శంషాబాద్ రూరల్ ఇన్స్పెక్టర్ నరేందర్ రెడ్డి.మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. కేజీబీవీ పాఠశాల అభివృద్ధి విషయంలో సీఐ నరేందర్ రెడ్డి తో పాటు శంషాబాద్ ఎమ్మార్వో రవీందర్ దత్, విద్యాశాఖ అధికారులు సుసింధర్ రావు (డీఈవో) సహకారం మర్చిపోలేనిదని ఈ సందర్భంగా కందకట్ల సిద్దు రెడ్డి సోనుసూద్ వివరించారు. దీంతో సోనూ సూద్ సీఐ నరేందర్ రెడ్డి, డిఇఓ సుసింధర్ రావు తో పాటు ఇతర అధికారులను అభినందించారు.



# తల్లి ఆశీర్వాదమే నన్ను నడిపిస్తోంది - కందకట్ల సిద్దు రెడ్డి

**సర్కారు బడులను గుడిగా మార్చడమే నా లక్ష్యమన్న కందకట్ల**

**యువత సామాజిక సేవ వైపు అడుగులు వేయాలని సిద్దు రెడ్డి పిలుపు**







రాజేంద్రనగర్, నవంబర్ 29(నగరనిజం ప్రతినిధి):కాయ కష్టం చేసి సర్కారు బడిలో చదివించి ప్రయోజకుడిని చేసిన తన తల్లి కందకట్ల బుచ్చమ్మ ఆశీర్వాదమే తనను సామాజిక సేవ వైపు అడుగులు వేసేలా చేసిందని ప్రముఖ సామాజికవేత్త కందకట్ల సిద్దు రెడ్డి ప్రకటించారు. సర్కారు బడులను గుడిగా మార్చాలన్నదే తన తపన అని అందుకోసం కడదాకా కృషి చేస్తానని చెప్పారు. శుక్రవారం నాడు ప్రముఖ బాలీవుడ్ నటుడు సోనుసూద్ తో కలిసి రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం లోని పాల్మాకుల్ కేజీబీవీ పాఠశాలను సందర్శించిన కందకట్ల సిద్దు రెడ్డి... తన అనుభవాలను నెమరేసుకున్నారు. తన తల్లి కందకట్ల బుచ్చమ్మను వేదికపై ఆహ్వానించి ఆమె కాళ్ళకు నమస్కరించాక తన ప్రసంగాన్ని మొదలుపెట్టారు ఆయన. ఈ సందర్భంగా మాట్లాడిన సిద్దు రెడ్డి... తన తల్లి కూరగాయలు అమ్మి కాయ కష్టం చేయడం ద్వారా తనను సర్కారు బడిలో చదివించి జీవితంలో స్థిరపడేలా చేసిందని చెప్పుకున్నారు. సర్కారు బడిలో చదవడానికి తాను ఎన్నో కష్టాలు పడ్డానన్న కందకట్ల.... సర్కారు బడులను గుడిలా మార్చాలన్నదే తన తపన అని ప్రకటించారు. తన తల్లి ఆశీర్వాదంతో లక్ష్యాన్ని పూర్తి చేయడానికి అహర్నిశలు శ్రమిస్తున్నట్లు చెప్పారు. మనిషి జీవితంలో డబ్బులు ఎన్నైనా సంపాదించవచ్చు కానీ ఆయుష్షును కొనలేరని గుర్తు చేశారు. మానవజన్మ సార్థకం కావాలంటే సామాజిక సేవ ఒక్కటే మార్గమని సిద్దు రెడ్డి అభిప్రాయపడ్డారు. సంపాదన కోసం పరుగులు పెట్టకుండా సమాజ హితం కోసం ఎంతో కొంత సేవ చేయాలని, అప్పుడే మనిషి సంపూర్ణ ఆరోగ్యంతో జీవిస్తాడని అన్నారు. సంపాదించిన డబ్బులతో రోగాలను కొనుక్కోకుండా సంతోషాలను కొనుక్కోవాలని, అందులో ఉన్న సంతోషం అంతా ఇంతా కాదని సిద్దు రెడ్డి అభిప్రాయ పడ్డారు. సమాజంలో డబ్బులు సంపాదిస్తున్న ప్రతి ఒక్కరూ తమ ప్రాంతంలో సర్కారు బడులను తీర్చిదిద్దడానికి, మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేయాలని కందకట్ల సిద్దు రెడ్డి విజ్ఞప్తి చేశారు. జీవిత చరమాంకం లో పోయేటప్పుడు ఏది మనతో రాదన్న ఆయన.... మంచి, చెడు రెండు మాత్రమే మనతో వస్తాయని నొక్కి చెప్పారు.

**సోను సూద్ నాకు ఆదర్శం - కందకట్ల సిద్దు రెడ్డి**

కరోనా విపత్కర పరిస్థితుల్లో ప్రాణాలకు తెగించి దేశ ప్రజలకు సేవలందించిన సోనూసూద్ తనకు ఆదర్శమని కందకట్ల సిద్దు రెడ్డి ప్రకటించారు. కరోనా వేళ కదలని బస్సులను కదిలించాడు... ఎగరని విమానాలను ఎగిరించాడు, చివరకు రైళ్లను సైతం పరిగెత్తించిన ఘనత సోను సూద్ కు దక్కుతుందని ఆయన ప్రశంసలతో ముంచెత్తారు. తన ఆస్తులను సైతం అమ్ముకొని కరోనా విపత్కర పరిస్థితుల్లో ప్రజలకు సేవ చేసిన సోను సూద్ రియల్ హీరో అని సిద్దు రెడ్డి కొనియాడారు.

# ఇండోనేషియా పర్యటనకు ఏఐటియూసీ నేత పానుగంటి పర్వతాలు

**శంషాబాద్ విమానాశ్రయంలో పర్వతాలు కు వీడ్కోలు పలికిన సీపీఐ నేతలు**

రాజేంద్రనగర్, నవంబర్ 29(నగరనిజం ప్రతినిధి):ఏఐటీయూసీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పానుగంటి పర్వతాలు ఇండోనేషియా పర్యటనకు బయలుదేరారు. శుక్రవారం నాడు శంషాబాద్ విమానాశ్రయం నుండి ఇండోనేషియా, బ్యాంకాక్ పర్యటనకు బయలుదేరిన పర్వతాలుకు ఏఐటీయూసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సామిడి శేఖర్ రెడ్డి, శంషాబాద్ మండల కార్యదర్శి నర్రాగిరి, ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యుడు అన్యపు ప్రభు, సక్రు నాయక్ ఘనంగా వేడుకలు పలికారు. పాలుగంటి పర్వతాలు వారం రోజులపాటు బ్యాంకాక్ తో పాటు ఇండోనేషియాలో పర్యటించనున్నారు.



Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# చరిత్రను తిరగ రాసిన మహానేత కేసీఆర్ - సబితా ఇంద్రారెడ్డి







- **శంషాబాద్ బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో పార్టీ అధ్యక్షుడు మంచిరెడ్డి కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో దీక్షా దివస్ వేడుక**
- **దీక్షా దివస్ లో పాల్గొన్న మాజీ మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, మహమూద్ అలీ, మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్, కార్తీక్ రెడ్డి**
- **జిల్లా నుండి భారీగా తరలివచ్చిన గులాబీ శ్రేణులు**

రాజేంద్రనగర్, నవంబర్ 29(నగరనిజం ప్రతినిధి):
మడమ తిప్పని పోరాటంతో ప్రాణాలకు తెగించి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడం ద్వారా కేసీఆర్ చరిత్రను తిరగరాసారని మాజీ హెూంమంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అభిప్రాయపడ్డారు. తెలంగాణ చరిత్రలో కెసిఆర్ పేరు చిరస్థాయిగా నిలిచిపోతుందని ఆమె పేర్కొన్నారు. మరోవైపు కేసీఆర్ చేపట్టిన దీక్షా దివస్ వల్లనే తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందన్న విషయాన్ని పార్టీ నేతలు కార్యకర్తలు ప్రజలకు విడమర్చి చెప్పాలని ఆమె పిలుపునిచ్చారు. శుక్రవారం నాడు రంగారెడ్డి జిల్లా శంషాబాద్ లోని బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు మంచిరెడ్డి కిషన్ రెడ్డి అధ్యక్షతన దీక్షా దివస్ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ హెూం మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, మహమూద్ అలీ ముఖ్య అతిథులుగా హాజరు కాగా షాద్నగర్ మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్,బీఆర్ఎస్ యువ నేత పట్లోళ్ల కార్తీక్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎయిర్పోర్ట్ కాలనీ వద్ద తెలంగాణ తల్లి విగ్రహానికి నేతలు పాలాభిషేకం చేశారు. అనంతరం పార్టీ జిల్లా కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన సభలో పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడిన సబితా ఇంద్రారెడ్డి.... కేసీఆర్ ప్రాణాలకు తెగించి చేపట్టిన దీక్షా దివస్ చరిత్ర పుటల్లో నిలిచిపోతుందన్నారు.కేసీఆర్ దీక్షలో కూర్చున్న సమయంలో దీక్ష విరమించాలని తాను నచ్చజెప్పే ప్రయత్నం చేశానని అయితే తన ప్రాణాలు పోయినా పర్వాలేదు తెలంగాణ రాష్ట్రం వచ్చేదాకా దీక్ష విరమించేది లేదని కేసీఆర్ తనతో చెప్పారని ఆమె గుర్తు చేసుకున్నారు. ఈ నేపథ్యంలో కేసీఆర్ చెప్పిన మాటలను తాను అప్పటి ముఖ్యమంత్రి రోశయ్య దృష్టికి తీసుకెళ్లినట్లు సబితా ఇంద్రారెడ్డి వివరించారు. తెలంగాణ వచ్చుడో... కేసీఆర్ సచ్చుడో అనే నినాదంతో దీక్ష చేపట్టడం వల్లనే ఆనాటి కేంద్ర ప్రభుత్వం దిగివచ్చి తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసిందని ఆమె గుర్తు చేశారు. ఈ నేపథ్యం లో చరిత్రపుటల్లో కేసీఆర్ పేరు చిరస్థాయిగా నిలిచిపోతుందని సబితా ఇంద్రారెడ్డి చెప్పారు. తెలంగాణ రాష్ట్రంలో ఏ మూలకు వెళ్లిన కేసీఆర్ రూపం కనిపిస్తుందని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు నుండి మొదలుపెడితే మిషన్ భగీరథ వరకు.... మొక్కల నుండి వివిధ సంక్షేమ పథకాల వరకు ఎక్కడ చూసినా కేసీఆర్ ముద్ర ఉంటుందని సబితా ఇంద్రారెడ్డి తేల్చి చెప్పారు.

- **కేసీఆర్ కు ఎవరూ సాటిరారు - మహమూద్ అలీ**

తెలంగాణ రాష్ట్రంలో రాజకీయ పార్టీలు, నాయకులు ఎంత మంది ఉన్నాగానీ కేసీఆర్ కు ఎవరూ సాటిరారని మాజీ హెూం మంత్రి మహమూద్ అలీ అభిప్రాయపడ్డారు. కేసీఆర్ తెలంగాణ జాతిపిత అని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కేసీఆర్ చేసిన పోరాటం చారిత్రాత్మకమని షాద్నగర్ మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ పేర్కొన్నారు. కేసీఆర్ అంకుటిత దీక్ష వల్లనే తెలంగాణ ప్రజల చిరకాల స్వప్నం నెరవేరిందన్నారు.

- **తెలంగాణ ప్రజలకు జై తెలంగాణ నినాదం పెద్ద ఆస్తి- కార్తీక్ రెడ్డి**

తెలంగాణ రాష్ట్ర ప్రజలకు జై తెలంగాణ నినాదం అతిపెద్ద ఆస్తి అని బీఆర్ఎస్ యువనేత, పార్టీ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి పేర్కొన్నారు. తన తండ్రి దివంగత ఇంద్రారెడ్డి ద్వారా తమ నర నరాల్లో తెలంగాణ బీజాలు పడ్డాయని చెప్పారు. దేశంలో ఏర్పడ్డ ఇతర రాష్ట్రాల చరిత్రకు తెలంగాణ చరిత్రకు చాలా వ్యత్యాసం ఉందని కార్తీక్ రెడ్డి చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ కమీషన్ మాజీ సభ్యుడు చిలకమర్రి నరసింహ, బీఆర్ఎస్ రంగారెడ్డి జిల్లా నేతలు పట్లోళ్ల కౌశిక్ రెడ్డి, బీ.ఎన్ దీపా మల్లేష్ ముదిరాజ్,లక్ష్మమ్మ, ధర్మారెడ్డి, చిన్నగండు రాజేందర్,దిద్యాల జయమ్మ శ్రీనివాస్ (శంషాబాద్ మాజీ ఎంపీపీ), రాజేంద్రనగర్ జీహెచ్ఎంసీ కార్పొరేటర్ అర్చన జయప్రకాష్
శంషాబాద్ కౌన్సిలర్ కొనమొల్ల భారతమ్మ, కే శంకర్ రెడ్డి, కే.చక్రధర్ రెడ్డి, కొనమొల్ల శ్రీనివాస్, పాల్మాకుల్ అశోక్, మంచర్ల మోహన్ రావు, రమేష్, మంచర్ల చిరంజీవి అలియాస్ చిన్న, పోతుగంటి జగ్గయ్య, పెద్దగండు పవిత్ర సాగర్, చిన్నగండు భాస్కర్, చిలకమర్రి పరంధాములు తదితర పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.





NN
NEWS
నగరనిజం

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE